సూర్య www.suryaa.com
19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com
శనివారం | 8 నవంబర్ 2025 | విజయవాడ
సంపుటి 19 | సంచిక 18
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం, కార్తీక మాసం బహుల పక్షం తదియ మ.12.08 వరకు, మృగశిర తె.3.49, వర్జ్యం ఉ.10.36 నుంచి 12.06 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.6.01 నుంచి 7.33 వరకు

## వందేమాతరం అన్ని తరాలకు
# స్ఫూర్తిమంత్రం

● వందేమాతరం గేయం దేశమాత ఆరాధన, సాధన ఒక స్వప్నం, ఒక సంకల్పం, అదొక స్ఫూర్తి ● భవిష్యత్తుకు సరికొత్త భరోసా ● 150 ఏళ్ల స్మారకోత్సవాల్లో ప్రధాని మోదీ


6లో

వందేమాతర గీతం ఒక స్వప్నం, ఒక సంకల్పం, అదొక స్ఫూర్తి మంత్రమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. శుక్రవారం దిల్లీలోని ఇందిరాగాంధీ స్టేడియంలో వందేమాతర గేయం 150 ఏళ్ల స్మారకోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించగా ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. వందేమాతరం గీతం అనేది దేశమాత ఆరాధన, సాధన అని ప్రధాని మోదీ అన్నారు. వందేమాతర గీతం ఒక స్వప్నం, ఒక సంకల్పం, అదొక స్ఫూర్తి మంత్రమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. శుక్రవారం దిల్లీలోని ఇందిరాగాంధీ స్టేడియంలో వందేమాతర గేయం 150 ఏళ్ల స్మారకోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించగా ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. వందేమాతరం గీతం అనేది దేశమాత ఆరాధన, సాధన అని ప్రధాని మోదీ అన్నారు. ఈ జాతీయ గేయం అందరినీ పురాణ ఇతిహాసాల్లోకి తీసుకెళ్తుందని, ఆ శబ్దం అందరిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తుకు సరికొత్త భరోసా ఇస్తుందని, వందేమాతరం సామూహిక గీతాలాపన ఒక అద్భుత అనుభవమన్నారు.

## నష్టాల్లో స్టాక్
# మార్కెట్లు


5లో

● 94 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్ ● 17 పాయింట్లు తగ్గిన నిఫ్టీ ● ఐటీ, ఎఫ్ఎంసీజీ రంగాల్లో అమ్మకాల ఒత్తిడి ● బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగాల్లో కొనుగోళ్ల వెల్లువ

## అణు పరీక్షలు
# ఆరంభించండి



● సైన్యాధికారులకు రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆదేశాలు ● ట్రంప్ వ్యాఖ్యల ఫలితమే రష్యా అణు పరీక్షకు సిద్ధమైందన్న పరిశీలకులు

వివరాలు-6లో


2లో

## క్లస్టర్ విధానంలో
# పారిశ్రామికాభివృద్ధి

● మూడు మెగా సిటీలు, 15 ఇండస్ట్రియల్ జోన్ల అభివృద్ధి ● పెట్టుబడుల సదస్సు కంటే ముందే వివిధ పరిశ్రమలకు శంకుస్థాపనలు ● 12వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో సీఎం చంద్రబాబు ● రూ. 1,01,899 కోట్లు పెట్టుబడులకు, 85870 ఉద్యోగాలకు ఎస్ఐపీబీలో ఆమోదం ● 16 నెలలుగా ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ. 8,08,899 కోట్ల పెట్టుబడులు, 7,05870 ఉద్యోగాలకు గ్రీన్ సిగ్నల్

## ఎన్జీరంగానే
# మాకు స్ఫూర్తి

● ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని తిలకించిన సీఎం ● అన్నదాతకు అండగా ఉండటానికి ఆయనే కారణం ● రైతు బాంధవుడిగా ఎన్జీరంగా అందరికీ ఆదర్శం ● గత పాలకులు రైతుల్ని రోడ్డున పడేశారు - పంటల బీమా ఎగ్గొట్టారు ● ధాన్యం కొన్న 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం ● ఎన్జీరంగా 125వ జయంతి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు


3లో

రైతు సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గుంటూరులో ఆచార్య ఎన్జీ రంగా 125వ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..."వందేమాతర గేయానికి 150 ఏళ్లు పూర్తయిన రోజునే ఆచార్య ఎన్జీ రంగా 125వ జయంతి జరుపుకోవడం ఆనందంగా ఉంది. రంగా జీవితం మనందరికీ ఆదర్శం. స్వాతంత్ర్య పోరాటంలో వెనకబడిపోతామనే కారణంతో పిల్లలనే వద్దనుకున్నారు రంగా దంపతులు.

## డయాబెటీస్, ఒబెసిటీ ఉంటే
# అమెరికా వీసా కష్టమే



6లో

అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వలసదారులపై కఠిన నిబంధనలు అమలు చేస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కొత్త రూల్ తీసుకొచ్చారు. డయాబెటిస్, ఒబెసిటీ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి వీసాలను తిరస్కరించాలనే కొత్త నిబంధనలను రూపొందించారు.

## ప్రజా రాజధానికి
# కొత్త ఊపు!

● ఎన్ఏబీఎఫ్ఐడి రుణం రూ.7500 కోట్లు ● సీఎంకు రుణ పత్రాలు ఇచ్చిన బ్యాంకు ఉన్నతాధికారులు


3లో

రాజధాని నిర్మాణానికి రూ.7,500 కోట్ల రుణం అందించేందుకు నేషనల్ బ్యాంకు ఫర్ ఫైనాన్సింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్మెంట్ బ్యాంకు నిర్ణయం తీసుకుంది. మంజూరుకు సంబంధించిన పత్రాలను శుక్రవారం అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి డా.పొంగూరు నారాయణ సమక్షంలో సిఆర్డిఏ కమిషనర్ కె.కన్నబాబుకి బ్యాంకు డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ సామ్యూల్ జోసెఫ్, ప్రాజెక్టు ఫైనాన్స్ విభాగ వైస్ ప్రెసిడెంట్ కె.దినేష్‌లు వచ్చారు.

## మహాగఠ్ బంధన్‌కు
# ఓటమి తప్పదు


6లో

● బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని మోడీ జోస్యం ● రూ.లక్ష కోట్లకు ఎన్ని సున్నాలు ఉంటాయో కూడా ఆర్జేడీ నేతలకు తెలియదు

ఆర్జేడీ నేతలకు లక్ష కోట్లలో ఎన్ని సున్నాలు ఉంటాయో కూడా తెలియదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహాగఠ్బంధన్కు ఘోర ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. కూటమికి సారథ్యం వహిస్తున్న ఆర్‌జెడి మూడు దశాబ్దాలకుపైగా తాను గెలవని స్థానాలను కాంగ్రెస్కు కేటాయించిందన్నారు.

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!



మనం అధికారంలోకి వచ్చిన రాష్ట్రాల్లోనూ అదే జరిగి ఉంటుందేమో!

## మహిళా క్రికెటర్‌కి
# రూ.2.5 కోట్ల నజరానా

● ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రోత్సాహకం ● ఇంటి నిర్మాణం కోసం 1000 చ.గ. స్థలం ● గ్రూప్ 1 ఉద్యోగం ఇవ్వాలని సీఎం నిర్ణయం ● మర్యాదపూర్వకంగా క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబును కలిసిన శ్రీచరణి ● మహిళా క్రికెటర్‌కు పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికిన మంత్రి నారా లోకేశ్


2లో

మహిళా క్రికెట్ వరల్డ్ కప్ విజేత, టీమిండియా సభ్యురాలైన తెలుగమ్మాయి శ్రీ చరణికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారీ నజరానా ప్రకటించారు. శ్రీ చరణికి రూ.2.5 కోట్ల నగదు బహుమతి ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. దీంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు కడపలో 1000 చ.గ. స్థలం కేటాయిస్తున్నట్టు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం లో గ్రూప్ 1 అధికారిగా ఉద్యోగం కూడా కల్పిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## భవిష్యత్తు
# పర్యాటకానిదే



● లండన్‌లో ఇండియన్ హై కమిషన్ కార్యక్రమంలో మంత్రి కందుల ● ఏపీకి రండి.. పర్యాటక ప్రదేశాలు సందర్శించండి ● పెట్టుబడులు పెట్టండి● ఇన్వెస్టర్లకు మంత్రి దుర్గేష్ ఆహ్వానం ● భరోసా కల్పించే బాధ్యత తీసుకుంటాం : మంత్రి కందుల

వివరాలు-2లో

## వందేమాతరం
# ఓ అగ్నిగీతం

● స్వాతంత్ర్య సమరయోధులకు ప్రేరణ ● వందేమాతరం 150 ఏళ్ల సంస్మరణోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు ● వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

వందేమాతరం 150 ఏళ్ల సంస్మరణోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. వందేమాతరం జననీ గీతం పుట్టి 150 ఏళ్లైన ఈ చారిత్రాత్మక సందర్భం దేశ ప్రజలందరికీ గర్వకారణమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.


2లో



"కవిత్వం జీవితం యొక్క ప్రతిబింబం."
- విశ్వనాథ సత్యనారాయణ



"ప్రేమే సృష్టి మూలం."
- రవీంద్రనాథ్ ఠాగూర్



"జీవితం ఒక కవిత."
- శరత్ చంద్ర చట్టోపాధ్యాయ



# క్లస్టర్ విధానంలో పారిశ్రామికాభివృద్ధి

● మూడు మెగా సిటీలు, 15 ఇండస్ట్రియల్ జోన్ల అభివృద్ధి ● పెట్టుబడుల సదస్సు కంటే ముందే వివిధ పరిశ్రమలకు శంకుస్థాపనలు ● 12వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో సీఎం చంద్రబాబు

● రూ. 1,01,899 కోట్లు పెట్టుబడులకు, 85870 ఉద్యోగాలకు ఎస్ఐబీపీలో ఆమోదం ● 16 నెలలుగా ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ. 8,08,899 కోట్ల పెట్టుబడులు, 7,05870 ఉద్యోగాలకు గ్రీన్ సిగ్నల్



అమరావతి, నవంబర్ 7: పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన పరిశ్రమల నుంచి ప్రతిపాదనలు తీసుకోవడంతో పాటు...అవి కార్యరూపం దాల్చేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పరిశ్రమల కోసం అవసరమైన భూములు..విద్యుత్ లభ్యత కూడా ఉండేలా చూడాలని సీఎం సూచించారు. శుక్రవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 12వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 26 పరిశ్రమలకు సంబంధించిన ప్రతిపాదనల్ని ఎస్ఐపీబీ ఆమోదించింది. వీటి ద్వారా రూ. 1,01,899 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తంగా 85,570 ఉద్యోగాలు దక్కనున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గడచిన 16 నెలల్లో జరిగిన 12 ఎస్ఐపీబీ సమావేశాల ద్వారా మొత్తంగా రూ. 8,08,899 కోట్ల పెట్టుబడులు, 7,05,870 ఉద్యోగాలు రానున్నాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులు వచ్చేలా చూడటం అధికారుల బాధ్యత. పెట్టుబడిదారుల నుంచి ప్రతిపాదనలు తీసుకుని సమయం వృధా కాకుండా తక్షణం ఆమోదం తెలియచేయాలి. ప్రభుత్వం నుంచి ఆమోదం పొందిన పరిశ్రమలు, ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేలా చూసే బాధ్యతను అధికారులు తీసుకోవాలి. పెట్టుబడులు పెట్టే పరిశ్రమల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలి. క్షేత్ర స్థాయిలో ఆయా పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన అనుమతులను త్వరితగతిన వచ్చేలా శ్రద్ధ పెట్టాలి. గత పాలకులు భూమి కేటాయించినా ఇప్పటికీ ప్రారంభం కాని ప్రాజెక్టులు ఎన్ని ఉన్నాయో సమీక్షించాలి. ఏ ప్రాజెక్టులైనా నిర్మాణ పురోగతి లేకపోతే అనుమతులు రద్దు చేయాలి. ఎలక్ట్రానిక్ పార్క్ ఏర్పాటుపై అధికారులు దృష్టి సారించాలి. భవిష్యత్తులో ఎలక్ట్రానిక్ రంగంలో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయి. చిప్, సెమీ కండక్టర్లు, డ్రోన్ వంటి పరిశ్రమలను ప్రోత్సహించాలి. రాష్ట్రంలో సుమారు 15 పారిశ్రామిక జోన్లను ఏర్పాటు చేసుకుని... క్లస్టర్ వారీ విధానంతో పారిశ్రామికాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టే పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వం కూడా ప్రోత్సాహకాలు ఇస్తుంది. ఇలాంటి వాటిని గుర్తించి ప్రమోట్ చేయాలి. కేంద్రం ఇచ్చే ప్రోత్సాహకాలు కొంచెం ఆలస్యమైనా... రాష్ట్ర ప్రభుత్వం వైపు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా పెట్టుబడులు చేజారకుండా చూడాలి. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలపై సంప్రదింపులు జరుపుదాం. పారిశ్రామిక అవసరాల నిమిత్తం... పరిశ్రమలకు విద్యుత్ సరఫరా విషయంలో ఇబ్బందులు లేకుండా చూసేందుకు కేంద్రం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకోవాలి. కేంద్రంతో కలిసి పని చేసే అంశాన్ని పరిశీలించాలి. ఇక ప్రభుత్వం కూడా పారిశ్రామిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని ల్యాండ్ బ్యాంక్ సిద్ధం చేసుకోవాలి. అలాగే ఎవరైనా ప్రైవేట్ ల్యాండ్ ఓనర్లు తమ భూములను పరిశ్రమలకు, కంపెనీలకు ఇవ్వడానికి ముందుకు వస్తే.. అలాంటి వారిని ప్రోత్సహించాలి."అని ముఖ్యమంత్రి అన్నారు లిమెగా సిటీలు... మాస్టర్ ప్లాన్లులి "రాష్ట్రంలో మూడు మెగా సిటీలు అభివృద్ధి చేయాలి. అనకాపల్లి నుంచి విజయనగరం వరకు విశాఖను మెగా సిటీగా అభివృద్ధి చేయాలి. అలాగే తిరుపతి, అమరావతి నగరాలను కూడా మెగా సిటీలు చేయాలి. ఇప్పటికే అమరావతికి మాస్టర్ ప్లాన్ ఉంది. విశాఖ, తిరుపతి మెగా సిటీలకు కూడా మాస్టర్ ప్లాన్ రూపొందించాలి. ఈ మెగా సిటీలను టూరిజం, ఐటీ సహా వివిధ పరిశ్రమలకు అనుకూలంగా ఉండేలా చూడాలి. ఈ మేరకు టూరిజం, ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖలు సమన్వయం చేసుకుని ఈ మెగా సిటీలు అభివృద్ధి జరిగేలా చూడాలి. అలాగే వీటికి టౌన్ షిప్స్ ఇంటిగ్రేషన్ జరగాలి, నివాసయోగ్యమైన నగరాలుగా తీర్చిదిద్దాలి. గూగుల్ డేటా సెంటర్ వల్ల విశాఖకు మరిన్ని కంపెనీలు, పరిశ్రమలు రానున్నాయి. భవిష్యత్తులో విశాఖకు వచ్చే కంపెనీలకు భూ లభ్యత ఉండేలా చూసుకోవాలి. టూరిజం అభివృద్ధికి ఆతిధ్య రంగాన్ని ప్రోత్సహించాలి. ప్రముఖ బ్రాండ్ లకు చెందిన హోటళ్లు నిర్మించేలా చూడాలి. రాష్ట్రంలో మూడు ఎకనామిక్ కారిడార్లు ఏర్పాటు అవుతున్నాయి. దీనికి అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు చేసుకోవాల్సి ఉంది. ఈ మేరకు మూడు కారిడార్లకు ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమిస్తాం. బీచ్ టూరిజాన్ని మరింతగా అభివృద్ధి చేయాలి."అని సీఎం చెప్పారు. లిపెట్టుబడుల సదస్సును ఘనంగా నిర్వహించాలిలి ఈ నెల, 14,15వ తేదీల్లో విశాఖలో జరగనున్న పెట్టుబడుల సదస్సును ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఎస్ఐపీబీ ఆమోదించిన పరిశ్రమల్లో వేగంగా శంకుస్థాపనలు జరిగేలా చూడాలని సీఎం ఆదేశించారు. తనతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహా వివిధ శాఖల మంత్రులు ఆయా జిల్లాల్లో పరిశ్రమలకు శంకుస్థాపనలు చేస్తామని తెలిపారు. ఆ దిశగా అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇక ఇటీవల తాను జరిపిన విదేశీ పర్యటనల్లో వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులను భాగస్వామ్య సదస్సుకు ఆహ్వానించానని.. వారు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సుముఖంగా ఉన్నారని.. అలాగే భాగస్వామ్య సదస్సుకు వచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారని వివరించారు. విశాఖలో జరగబోయే పెట్టుబడుల సదస్సుకు భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని ఈ సందర్భంగా అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, టీజీ భరత్, నారాయణ, గొట్టిపాటి రవి కుమార్, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్ధన్ రెడ్డి, వాసం శెట్టి సుభాష్, సీఎస్ విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. లి12వ %ూఖ్రూదీ% సమావేశంలో ఆమోదించిన పెట్టుబడుల వివరాలులి 1. రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్స్ లిమిటెడ్ - రూ.202 కోట్లు - 436 మందికి ఉద్యోగాలు. 2. ఎపిటోమ్ కాంపోనెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.700 కోట్లు - 1,000 మందికి ఉద్యోగాలు. 3. %చీూఖూ% అడ్వాన్స్ మెటీరియల్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.2,081 కోట్లు - 600 మందికి ఉద్యోగాలు 4. క్రయాన్ టెక్నాలజీ లిమిటెడ్ - రూ.1,154 కోట్లు - 1500 మందికి ఉద్యోగాలు 5. %ూజ×జ% వెంచర్స్ ఎల్ఎల్పీ - రూ.550 కోట్లు - 1130 మందికి ఉద్యోగాలు. 6. ఇండిచిప్ సెమీ కండెక్టర్స్ లిమిటెడ్ - రూ.22,976 కోట్లు - 1241 మందికి ఉద్యోగాలు. 7. ఫ్లూయింట్‌గ్రిడ్ లిమిటెడ్ - రూ.150 కోట్లు - 2,000 మందికి ఉద్యోగాలు 8. మథర్సన్ టెక్నాలజీ సర్వీస్ లిమిటెడ్ - రూ.110 కోట్లు - 700 మందికి ఉద్యోగాలు 9. క్వార్క్ టెక్నోసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.115 కోట్లు - 2000 మందికి ఉద్యోగాలు 10. కె.రహేజా కార్ప్ రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.2,172 కోట్లు - 9,681 మందికి ఉద్యోగాలు 11. విశాఖ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.2,200 కోట్లు - 30 వేల మందికి ఉద్యోగాలు 12. ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.119 కోట్లు - 2,000 మందికి ఉద్యోగాలు 13. %వాూజుూ% సోలార్ పీ12 ప్రైవేట్ లిమిటెడ్ - రూ.1728 కోట్లు - 860 మందికి ఉద్యోగాలు 14. నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్ - రూ.7972 కోట్లు - 2,700 మందికి ఉద్యోగాలు 15. మైరా బే వ్యూ రిసార్ట్స్ - రూ.157 కోట్లు - 980 మందికి ఉద్యోగాలు. 16. విశ్వనాథ్ స్పోర్స్ అండ్ కన్వెన్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.51 కోట్లు - 750 మందికి ఉద్యోగాలు 17. సుగ్నా స్పాంజ్ అండ్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.1247 కోట్లు - 1,100 మందికి ఉద్యోగాలు 18. సూపర్ స్మెల్టర్స్ లిమిటెడ్ - రూ.8570 కోట్లు - 1000 మందికి ఉద్యోగాలు 19. వాల్మన్ ల్యాట్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1682 కోట్లు - 415 మందికి ఉద్యోగాలు 20. ఏఎమ్‌జీ మెటల్స్ అండ్ మెటీరియల్స్ లిమిటెడ్ - రూ.44,000 కోట్లు - 3000 మందికి ఉద్యోగాలు 21. వాసంగ్ ఎంటర్ ప్రైస్ - రూ.898 కోట్లు - 17,645 మందికి ఉద్యోగాలు 22. బిర్లాను లిమిటెడ్ - రూ.240 కోట్లు - 588 మందికి ఉద్యోగాలు 23. సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ - రూ.1,090 కోట్లు - 1250 మందికి ఉద్యోగాలు 24. భారత్ డైనమిక్స్ - రూ.489 కోట్లు - 500 మందికి ఉద్యోగాలు 25. డాజ్కో ప్రైవేట్ లిమిటెడ్ - రూ.1234 కోట్లు - 1454 మందికి ఉద్యోగాలు 26. శ్రీవేదా ఇన్నోవేషన్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.12 కోట్లు - 1500 మందికి ఉద్యోగాలు



## శ్రీచరణికి మంత్రులు, నేతలు ఘన స్వాగతం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భారత క్రికెట్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఉమెన్స్ వరల్డ్ కప్ విజయంలో కీలక పాత్ర పోషించిన తెలుగు తేజం శ్రీ చరణి కి టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. భారత జట్టులో లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌గా పదునైన బంతులతో ప్రత్యర్థులకు చుక్కలు చూపించిన శ్రీ చరణి, వరల్డ్ కప్‌లో 9 మ్యాచుల్లో 14 వికెట్లు తీసి టీమిండియా తరపున రెండో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచారు. వరల్డ్ కప్ విజయం అనంతరం రాష్ట్రానికి విచ్చేసిన శ్రీ చరణి ని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి , మంత్రి సవిత , ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్నీ) , రాజ్యసభ సభ్యులు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి సానా సతీష్, టీమిండియా మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ గన్నవరం విమానాశ్రయంలో ఘనంగా స్వాగతించారు. భావి భారత బాలికలకు కలలు కనే ధైర్యాన్నిచ్చిన శ్రీ చరణి గారు మరిన్ని విజయాలతో దేశ గర్వకారణంగా నిలవాలని టీడీపీ నాయకులు ఆకాంక్షించారు.

### చేసింది క్రెడిట్ చోరీనే...

## అంతా దోపిడీనే



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గత ఐదేళ్లు నువ్వు చేసింది అంతా క్రెడిట్ చోరీనే, అంతా దోపిడినే, విధ్వంసమే కదా జగన్ రెడ్డి అంటూ మంత్రి కొలుసు పార్థసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మొంథా తుఫాను సమయంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సత్వర స్పందన చూపిందని, నష్ట అంచనా నుంచి కేంద్ర కమిటీని రప్పించడం వరకు పార్టీ-అధికార యంత్రాంగాలను సమన్వయం చేసి క్షేత్రస్థాయిలో యంత్రాంగాన్ని నడిపించిన తీరును అందరూ ప్రశంసిస్తున్నారని చెప్పారు. కేంద్ర మాజీ కార్యదర్శి సుభాష్ చంద్ర ఘార్గ్ కూడా చంద్రబాబును "విజన్‌కు మారుపేరు" అంటూ అభినందించారని, రాష్ట్ర ప్రయోజనాల్లో రాజీపడని నాయకుడని కొనియాడారు. వైఎస్సార్‌సీపీ విధ్వంసాన్ని విజన్‌గా చూస్తే, కూటమి ప్రభుత్వం అభివృద్ధి, ఉద్యోగాలు, పెట్టుబడులతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఏపీ అభివృద్ధి, పెట్టుబడుల గురించి చర్చిస్తుంటే పులివెందుల ఎమ్మెల్యే మానసిక స్థితి దెబ్బతిని అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ పాలనలో అభివృద్ధి జరిగిందని, క్రెడిట్‌ను చంద్రబాబు దోచుకుంటున్నారని చెప్పడం అమాయకత్వమా లేక నవ్వాలా అని ప్రశ్నించారు. 151 సీట్ల నుంచి 11కి పడిపోవడానికి మోసాలు, విధ్వంసమే కారణమని, ప్రజలు శిక్షించారని గుర్తుచేశారు. నాడు-నేడు పథకంలో 38 వేల స్కూళ్లను 16-17 వేల కోట్లతో అభివృద్ధి చేశానంటూ జగన్ చెబుతున్నారని, కానీ టీచర్లు, వసతులు లేకుండా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పేరుతో కేవలం 6 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని ప్రశ్నించారు. అమ్మఒడి ద్వారా ప్రతి పిల్లవాడిని చదివిస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చాక ఇంటికి ఒకరికే ఇస్తానని మోసం చేశారని ఆరోపించారు. సూపర్ సిక్స్ మేనిఫెస్టోలో చెప్పినట్లు ప్రతి పిల్లవాడికి చదువు బాధ్యత తీసుకున్న చంద్రబాబు, ఇంట్లో ఎంతమంది పిల్లలైనా తల్లికి వందనం ఇస్తున్నారని, ఇప్పటివరకు 67 లక్షల మంది విద్యార్థులకు 10,090 కోట్లు ఖర్చు చేశారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను రమ్మని, చిక్కి-కోడిగుడ్లలో 200 కోట్ల అవినీతి జరిగిందని సిగ్గుపడాలని హెచ్చరించారు. గోబెల్స్‌కు సిగ్గుచేట్టేలా అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ఏమీ చేయలేదని, పనిముట్లు, ట్రాక్టర్ లోన్లు, డ్రిప్ ఇరిగేషన్ ఎగగొట్టారని, కౌలు రైతులను మోసం చేశారని ఆరోపించారు. కేవలం 1.43 లక్షల మందికే కార్డులు ఇస్తే, కూటమి 9.5 లక్షల మందికి సీసీఆర్సీ కార్డులు ఇచ్చిందని చెప్పారు. 14 వేలు ఇస్తానని 7,500 మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని, కూటమి అన్నదాత సుఖీభవ పథకంలో 20 వేలు రెండు విడతలుగా ఇస్తోందని పేర్కొన్నారు. 1,674 కోట్ల ధాన్యం బకాయిలు పెట్టి ఎగగొట్టారని, కూటమి చెల్లించిందని చెప్పారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చి విద్యార్థులను గందరగోళానికి గురిచేశారని, అదే క్రెడిట్ చోరీ అయితే జగన్‌కు సరిపోతుందని ఎద్దేవా చేశారు. మొంథా తుఫాను నష్టపరిహారం అందని వారు చెబితే వెంటనే స్పందిస్తామని చెప్పారు.

# వందేమాతరం ఓ అగ్నిగీతం



● స్వాతంత్ర్య సమరయోధులకు ప్రేరణ ● వందేమాతరం 150 ఏళ్ల సంస్మరణోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు ● మంత్రి అచ్చెన్నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వందేమాతరం 150 ఏళ్ల సంస్మరణోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. వందేమాతరం జననీ గీతం పుట్టి 150 ఏళ్లైన ఈ చారిత్రాత్మక సందర్భం దేశ ప్రజలందరికీ గర్వకారణమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయులు రాసిన వందేమాతరం, స్వాతంత్ర్య సమరయోధులకు ప్రేరణనిచ్చిన ఓ అగ్నిగీతమని, ఈ జాతీయ గీతం దేశ భక్తిని, ఏకత్వాన్ని, త్యాగ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని తెలిపారు. మనకు స్వాతంత్ర్యం తెచ్చిన వీర స్వహుతుల త్యాగాలను స్మరించుకునేందుకు, ఈ గీతం యొక్క పవిత్రతను మరింతగా పూజించేందుకు ఈ 150 ఏళ్ల సంస్మరణోత్సవం ఎంతో ముఖ్యమని మంత్రి అన్నారు. భారత మాతకు వందనం చేసే ఈ గీతం, దేశ నిర్మాణంలో ప్రతి భారతీయుడికి కొత్త స్ఫూర్తి నింపాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు."వందే మాతరం అనేది కేవలం ఒక నినాదం కాదు మన భారతీయుల అస్మిత, అభిమానం, ఔన్నత్యానికి ప్రతీక" అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.



# భవిష్యత్తు పర్యాటకానిదే

● లండన్‌లో ఇండియన్ హై కమిషన్ కార్యక్రమంలో మంత్రి కందుల ● ఏపీకి రండి.. పర్యాటక ప్రదేశాలు సందర్శించండి ● పెట్టుబడులు పెట్టండి ● ఇన్వెస్టర్లకు మంత్రి దుర్గేష్ ఆహ్వానం ● భరోసా కల్పించే బాధ్యత తీసుకుంటాం : మంత్రి కందుల

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి: భవిష్యత్తు అంతా పర్యాటకానిదే అని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. లండన్ లో వరల్డ్ ట్రావెల్ మార్కెట్ -2025 ప్రదర్శన ముగిసిన అనంతరం ఇండియన్ హై కమిషన్ ఏర్పాటు చేసిన హైటీ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ ప్రసంగించారు. డబ్ల్యూటీఎం ప్రదర్శనలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ఇది రాష్ట్ర పర్యాటకానికి విస్తృత ప్రచారం కల్పించేందుకు మంచి వేదికగా ఉపయోగపడిందని తెలిపారు. ఈ సందర్భంగా డబ్ల్యూటీఎం సదస్సుకు వచ్చిన అంతర్జాతీయ పర్యాటక ప్రతినిధులను మంత్రి కందుల దుర్గేష్ ఏపీకి ఆహ్వానించారు. ఏపీ పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఉందని, నూతన పర్యాటక పాలసీని విడుదల చేశామని తెలుపుతూ ఏపీకి రండి... స్థానిక పర్యాటక ప్రదేశాలను సందర్శించండి.. పర్యాటక, ఆతిధ్య రంగాల్లో పెట్టుబడులు పెట్టి ఏపీ పర్యాటక అభివృద్ధికి దోహదపడండి అని మంత్రి కందుల దుర్గేష్ ఇన్వెస్టర్లను కోరారు..రాష్ట్రాభివృద్ధిలో పర్యాటక రంగం గేమ్ చేంజర్ అని, ఈ క్రమంలో ఏపీ పర్యాటకాభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర సహకారం మెండుగా ఉందన్నారు. కమ్యూనిజం, సోషలిజం, క్యాపిటలిజం కంటే టూరిజానికే భవిష్యత్తు ఉందని సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. 15 నెలల కాలంలో తాము రూ.12 వేల కోట్ల పర్యాటక పెట్టుబడులు ఆకర్షించామని వెల్లడించారు. ఎకో, అడ్వెంచర్, బీచ్ టూరిజంలలో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయని, అంతేగాక వెల్ నెస్ సెంటర్స్, ఆయుర్వేద కేంద్రాలకు ఆంధ్రప్రదేశ్ అణువైన ప్రదేశం అని తెలిపారు. ఎకో టూరిజం పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని పేర్కొన్నారు. పర్యాటక ప్రాజెక్టులకు విద్యుత్ సబ్సిడీలు, ఇతర ప్రోత్సాహకాలు అందిస్తున్నామని, టూరిజంలో ఏపీ దేశానికి మోడల్‌గా మారడంతో పాటు నంబర్ వన్ గా నిలవాలన్నదే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు ఇన్వెస్టర్లను ఆహ్వానించారు.

విభిన్న జాతుల, మతాల, సంస్కృతుల సమ్మేళనం భారతదేశం అని మంత్రి దుర్గేష్ అన్నారు. ఐకమత్యమే తమ బలమని చెబుతూ భారత్ మాతాకీ జై అని నినదించారు. ఈ సందర్భంగా వికసిత్ భారత్ లక్ష్యం దిశగా తాము అడుగులు వేస్తున్నామని తెలిపారు. మంత్రి కందుల దుర్గేష్ మూడు రోజుల లండన్ పర్యటన ముగియడంతో ఏపీకి తిరుగు ప్రయాణం అవుతారు.

## బనకచర్ల ప్రాజెక్ట్ డీపీఆర్ టెండర్లు రద్దు



అమరావతి: బనకచర్ల ప్రాజెక్ట్ డీపీఆర్ కోసం పిలిచిన టెండర్లను రద్దు చేసింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. అయితే, అక్టోబర్ 11వ తేదీన బనకచర్ల ప్రాజెక్ట్ డీపీఆర్ కోసం టెండర్లను ఆహ్వానించింది ప్రభుత్వం.. ఇక టెండర్ల దాఖలుకు అక్టోబర్ 31వ తేదీ వరకు గడువుగా నిర్ణయించింది సర్కార్.. తాజాగా డీపీఆర్ కోసం ఆహ్వానించిన టెండర్లను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది ఏపీ ప్రభుత్వం.. అయితే, బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం నేపథ్యంలో.. డీపీఆర్ టెండర్ల రద్దు ఆసక్తికరంగా మారింది. కానీ, వివాదాల కారణంగా బనకచర్ల డీపీఆర్ టెండర్లను రద్దు చేశారా? లేదా టెండర్లు రాక పోవడంతో రద్దు చేశారా? అనే విషయం తెలియాల్సి ఉంది. కాగా, బనకచర్ల ప్రాజెక్టు ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నట్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేర్కొనగా.. దీనిపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరాలు లేవనెత్తింది.. దీనిపై కేంద్రం దృష్టికి తీసుకెళ్లింది. అయినా.. ఏపీ సర్కార్ టెండర్లకు వెళ్లినా.. ఇప్పుడు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోవడం ఆసక్తికరంగా మారింది.

### ఉనికి కోల్పోతాననే రైతుల మీద

## ప్రేమ పుట్టుకొచ్చింది



అమరావతి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, వైఎస్ జగన్‌పై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.. ప్రకాశం జిల్లా పర్యటనలో ఆయన మాట్లాడుతూ.. జగన్‌కు రైతులపై అకస్మాత్తుగా ప్రత్యేకమైన ప్రేమ పుట్టుకొచ్చిందని ఎద్దేవా చేశారు.. జగన్ అధికారంలో ఉన్న సమయంలో ఒక్క రైతుని కూడా పరామర్శించలేదన్న ఆయన.. మొంథా తుఫాను ఎదుర్కొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమించారని, తుఫాను సమయంలో ప్రభుత్వం చక్కగా పని చేసిందని ప్రజలంతా ప్రశంసిస్తున్నారని తెలిపారు. అయితే ఉనికి కోల్పోతానన్న భయంతో వైఎస్ జగన్ అసత్య ఆరోపణలు చేస్తున్నాడని అన్నారు. ప్రతిపక్ష నేత అర్హత కూడా జగన్ సంపాదించుకోలేకపోయారని విమర్శించారు. ప్రభుత్వం పనిచేయకపోతే అసెంబ్లీలోకి వచ్చి చర్చించాలన్నారు. జగన్ ప్రభుత్వంలో చేసిన పనులు, కూటమి ప్రభుత్వం చేస్తున్న పనులు అసెంబ్లీలో చర్చిస్తే ప్రజలకు స్పష్టత వస్తుందని తెలిపారు మంత్రి ఆనం.. వైఎస్ జగన్ పార్టీలో గెలిచిన పది మంది ఎమ్మెల్యేలను ప్రజలు కూడా మర్చిపోయారని వ్యాఖ్యానించారు.. కొత్త జిల్లాలు, కొత్త రెవెన్యూ డివిజన్‌ల ఏర్పాటు విషయంలో మంత్రి వర్గ ఉపసంఘం పని చేస్తోందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జిల్లాల ఏర్పాటుపై ముఖ్యమంత్రి చంద్రబాబు తుది నిర్ణయం తీసుకుంటారని చెప్పారు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి.. కాగా, మొంథా తుఫాన్ బాధిత ప్రాంతాల్లో పర్యటించిన వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడిన విషయం విదితమే.

# మహిళా క్రికెటర్ శ్రీచరణికి రూ.2.5 కోట్ల నగదు నజరానా

● ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రోత్సాహకం ● ఇంటి నిర్మాణం కోసం 1000 చ.గ. స్థలం ● గ్రూప్ 1 ఉద్యోగం ఇవ్వాలని సీఎం నిర్ణయం ● మర్యాదపూర్వకంగా క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబును కలిసిన శ్రీచరణి ● మహిళా క్రికెటర్‌కు పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికిన మంత్రి నారా లోకేశ్



అమరావతి, నవంబర్ 7 : మహిళా క్రికెట్ వరల్డ్ కప్ విజేత, టీమిండియా సభ్యురాలైన తెలుగమ్మాయి శ్రీ చరణికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారీ నజరానా ప్రకటించారు. శ్రీ చరణికి రూ.2.5 కోట్ల నగదు బహుమతి ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. దీంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు కడపలో 1000 చ.గ. స్థలం కేటాయిస్తున్నట్టు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం లో గ్రూప్ 1 అధికారిగా ఉద్యోగం కూడా కల్పిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. శుక్రవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును, మంత్రి నారా లోకేష్‌ను క్రికెటర్ శ్రీ చరణి మర్యాద పూర్వకంగా కలిశారు. ఉమెన్ వరల్డ్ కప్ గెలుచుకున్న ఆనందక్షణాలను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌తో శ్రీ చరణి పంచుకున్నారు. తనకు మద్దతుగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ శ్రీ చరణిని అభినందించారు. ఉమెన్ వరల్డ్ కప్ గెలుచుకోవడం ద్వారా భారత దేశ మహిళల సత్తా చాటారని, మహిళా క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచారని సీఎం అన్నారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు భారత జట్టుకు అందించాలని అభిలషించారు. ఈ సందర్భంగా శ్రీ చరణి మహిళా క్రికెటర్లు సంతకాలు చేసిన టీ షర్ట్ ను ముఖ్యమంత్రికి అందించారు. దానిని ఆప్యాయంగా స్వీకరించిన ముఖ్యమంత్రి శ్రీచరణి బృందం భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. శ్రీ చరణితో పాటు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ కూడా ఉన్నారు. అంతకుముందు గన్నవరం ఎయిర్ పోర్టులో శ్రీ చరణికి ఘన స్వాగతం పలికిన మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు... ఆమెతో పాటు సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. క్యాంపు కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ శ్రీ చరణికి స్వాగతం పలికారు.



"నవల మనసు ప్రతిబింబం."

చింతామణి వీరేశలింగం



"సాహిత్యం సమాజానికి అద్దం."

ఆచార్య నాగార్జున



"ప్రేమ అక్షరాల రూపం కవిత్వం."

కుసుమ ధర్మన్న



# ఎన్జీరంగానే మాకు స్ఫూర్తి

- ఫోటో గ్యాలరీని తిలకించిన సీఎం
- అన్నదాతకు అండగా ఉండటానికి ఆయనే కారణం
- రైతు బాంధవుడిగా ఎన్జీరంగా అందరికీ ఆదర్శం
- గత పాలకులు రైతుల్ని రోడ్డున పడేశారు- పంటల బీమా ఎగ్గొట్టారు
- ధాన్యం కొన్న 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం
- ఎన్జీ రంగా 125వ జయంతి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు



గుంటూరు,నవంబర్ 7: రైతు సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గుంటూరులో ఆచార్య ఎన్జీ రంగా 125వ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..."వందేమాతర గేయానికి 150 ఏళ్లు పూర్తయిన రోజునే ఆచార్య ఎన్జీ రంగా 125వ జయంతి జరుపుకోవడం ఆనందంగా ఉంది. రంగా జీవితం మనందరికీ ఆదర్శం. స్వాతంత్ర్య పోరాటంలో వెనకబడిపోతామనే కారణంతో పిల్లలనే వద్దనుకున్నారు రంగా దంపతులు. ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీలో చదువుకున్నప్పటికీ ఆయన జీవితమంతా స్వాతంత్ర్య సాధనకు, రైతు సంక్షేమానికి కృషి చేశారు'అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. లిఎన్జీ రంగాతో నాది ప్రత్యేక అనుబంధంలి 'ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్ వ్యవసాయ యూనివర్సిటీకి ఎన్జీ రంగా పేరు పెట్టాం. విభజన తర్వాత నవ్యాంధ్రలో వ్యవసాయ వర్సిటీకి ఆయన పేరు పెట్టాం. రూరల్ డెవలప్ మెంట్పై నేను పీహెచ్డీ చేయాలనుకున్నప్పుడు రంగా రచనలు, అధ్యయనాలే నాలో స్ఫూర్తిని నింపాయి. 33 ఏళ్ల వయసులోనే ఆయన ఆంధ్ర రైతాంగ ఉద్యమాన్ని ముందుండి నడిపించారు. వెంకటగిరి జమీందారీ అణచివేతకు వ్యతిరేకంగా రైతుల పక్షాన నిలిచారు. 1964లో 17వ రాజ్యాంగ సవరణకు వ్యతిరేకంగా పార్లమెంటులో ప్రసంగించి రైతు భూమిని కట్టడి చేసే చట్టాన్ని ఆయన ఆపారు. ఎన్జీ రంగా 50 ఏళ్ల పాటు పార్లమెంటేరియన్ గా చేసిన సేవలకు గాను గిన్నిస్ వరల్డ్ రికార్డులకు ఎక్కడం అరుదైన గౌరవం'అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. లిరైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నాంలి 'తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు అధికారంలో ఉన్నా రైతు సంక్షేమం కోసమే పనిచేస్తుంది. ఇప్పుడు ఎన్డీఏ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తోంది. రైతుకు ఆదాయం పెరగాలంటే ఖర్చు తగ్గి ఉత్పత్తి పెరగాలి. 2014-2019 మధ్య కాలంలో వ్యవసాయ రంగం జీఎస్ డీపీలో 16.6 శాతం వృద్ధి రేటు సాధించింది. గత ఐదేళ్ల పాలనలో 10 శాతానికి తగ్గిపోయింది. 2024-25లో 15.45 శాతానికి పెంచాం. గత ప్రభుత్వ అసమర్థ పాలనతో రైతులు రోడ్డున పడ్డారు. రబీలో 48 లక్షల ధాన్యం కొనుగోలుకు రూ. 6 వేల కోట్లు మాత్రమే చెల్లించి రూ. 1,674 కోట్లు బకాయిలు పెట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ బకాయిలు క్లియర్ చేశాం. 2024 -25లో 55 లక్షల 79 వేల టన్నుల ధాన్యాన్ని రూ. 12,857 కోట్లకు కొనుగోలు చేశాం. 8 లక్షల రైతులకు 24 గంటల్లోనే వారి అకౌంట్లకు నగదు జమ చేశాం. అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.7 వేలు జమ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. లి95 శాతం పంట బీమా చెల్లించాంలి ' ప్రభుత్వ యంత్రాంగం సహకారంతో టెక్నాలజీ వినియోగించి ఇటీవల తుఫాను నష్టాన్ని గణనీయంగా తగ్గించాం. విపత్తుల్లో నష్టపోయిన రైతులకు 2014-19లో హెక్టారుకు రూ. 20 వేలు అందిస్తే గత ప్రభుత్వం దాన్ని రూ. 17 వేలకు తగ్గించింది. ఎన్డీఏ ప్రభుత్వం రాగానే రూ. 25 వేలకు పెంచాం. మూడేళ్ల పంటల బీమా సొమ్ము ఎగ్గొట్టినవారు విమర్శలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే 95 శాతం పంట బీమా చెల్లించాం. మామిడికి రూ. 240 కోట్లు అదనంగా గిట్టుబాటు ధర ఇచ్చాం. పొగాకుకు రూ. 273 కోట్లు ఖర్చు చేశాం. కోకో రైతుకు రూ. 14 కోట్లు ఇచ్చాం. కాఫీకి 50 కేజీల చొప్పున ఎకరాకు రూ. 5 వేలు ఇచ్చాం. మిర్చికి రూ. 130 కోట్లు, టమాటాకు రూ. 12 కోట్లు, ఉల్లి దెబ్బ తిన్న చోట హెక్టారుకు రూ. 50 వేల చొప్పున రూ. 100 కోట్లు వ్యయం చేశామని ముఖ్యమంత్రి వివరించారు. లిసమర్థ నిర్వహణతోనే నీటి భద్రతలి సమర్థ నీటి నిర్వహణ, ముందస్తు చర్యల వల్ల రిజర్వాయర్లు 95 శాతం నిండాయి. గత ప్రభుత్వంలో రిజర్వాయర్ల గేట్లను కూడా నిర్వహించలేకపోయారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో జలాశయాలను పూర్తిచేశాం. రాయలసీమలో కరువును జయించాం. రైతులు



పండించిన పంటకు గిట్టుబాట ధర కల్పిస్తున్నాం. డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ ఇస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం సబ్సిడీ , మిగిలిన వారికి 50 నుంచి 90 శాతం సబ్సిడీ ఇస్తున్నాం. కౌలు రైతులు అధైర్యపడొద్దు. ఆత్మహత్యలు చేసుకోవద్దు. అన్ని విధాలా ఆదుకుంటాం. మారిన ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల మార్పిడి చేసుకోవాల్సిన అవసరం ఉంది. మనం పండించిన పంటలను కొన్ని దేశాలు దిగుమతి చేసుకోవడానికి ఇష్టపడటం లేదు. అందుకు కారణం రసాయన ఎరువుల వాడకమే. సేంద్రీయ వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు, పంటలకు సేంద్రీయ ఎరువులను మాత్రమే వినియోగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు సూచించారు. అనంతరం ఆధునిక రాజ్యాంగ వ్యవస్థలు అనే పుస్తకాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు.

# పట్టాలెక్కనున్న పల్లె పండుగ 2.0

- రూ.2,123 కోట్లతో 4007 కి.మీ రహదారులు
- సరికొత్త సాంకేతికతను ఆవిష్కరించబోతున్నట్టు ప్రకటించిన ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్




మంగళగిరిః :పల్లె ప్రజలకు నాణ్యతతో కూడిన స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, గుంతలు లేని రహదారులు అందుబాటులో ఉంచాలన్నదే తమ ప్రధాన లక్ష్యమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు. జల్ జీవన్ మిషన్, పల్లె పండగ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పక్కాగా పాటించాలని స్పష్టం చేశారు. పల్లె రోడ్ల సమాచారం ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో త్వరలో సరికొత్త సాంకేతికతను ఆవిష్కరించబోతున్నట్టు తెలిపారు. 'జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టం' ద్వారా గ్రామీణ రోడ్ల పూర్తి సమాచారాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకునే సాంకేతికతను అందుబాటులోకి తీసుకురానున్నట్టు తెలిపారు. సాస్కీ నిధుల సాయంతో పల్లె పండగ 2.0ని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పల్లె పండగ 2.0, అడవి తల్లి బాట పనుల పురోగతి, జల్ జీవన్ మిషన్, స్వమిత్ర పథకాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. నిధులు అందుబాటులో ఉన్నా పనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అడవి తల్లిబాట, జల్ జీవన్ మిషన్ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా తక్షణం ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ప్రతి పనిని నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేసేలా ఈ ప్రణాళికలు ఉండాలన్నారు. ఈ మేరకు యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. 'రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామీణ రహదారులన్నింటినీ జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టంకు అనుసంధానించే ప్రక్రియను వేగవంతం చేయాలి. మనం ప్రయాణం చేసే మార్గంలో రోడ్డు ఉందా? లేదా? ఉంటే ఎలా ఉంది? అనే వివరాలు ప్రజల చేతిలో అందుబాటులో ఉండే వ్యవస్థను తీసుకురావాలి. అసలు రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎన్ని రహదారులు ఉన్నాయి? అవి ఎలా ఉన్నాయి? అనే వివరాలు కూడా ప్రతి ఒక్కరికీ తెలియాలి. కొత్త రహదారి నిర్మిస్తే అందుకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటలోకి రావాలి.క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకొని, రహదారులను మెరుగుపరచుకునేలా ఈ సాంకేతికత ఉండాలి. ఈ విధంగా జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టంను త్వరితగతిన అభివృద్ధి చేయండి. 48 గంటల్లో అందుకు సంబంధించి ఒక స్పష్టమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం కావాలి. ఒక వర్కింగ్ గ్రూప్ రూపొందించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందులో పొందుపరచాలి' అని అన్నారు.

అడవి తల్లిబాట పట్ల అలసత్వం వద్దు : 'గిరిజన గ్రామాల్లో చేపట్టిన అడవి తల్లిబాట పనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి కనబడడం లేదు. ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుంది. పక్కా ప్రణాళికతో అన్నింటినీ అధిగమించాలి. కేంద్ర ప్రభుత్వం నుంచి పీఎం జన్మన్ పథకం కింద వచ్చే నిధులతోపాటు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం సాయం మొత్తం కలిపి రూ.1,158 కోట్లు అందుబాటులో ఉన్నాయి. మొత్తం 761 గిరిజన గ్రామాలను అనుసంధానిస్తూ 662 రహదారులు నిర్మించాలన్న సంకల్పంతో పనులు ప్రారంభించాం. అడవి తల్లిబాట పనులను వేగవంతం చేయండి. ఎక్కడైనా అటవీ శాఖతోగాని, ఇంకా ఏదైనా సమస్యలు ఉంటే వాటిని తక్షణం పరిష్కరించుకునేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోండి. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయికి వెళ్లి పనుల పురోగతిని పరిశీలించాలి. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లా, మన్యం జిల్లాల కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ఏదైనా సమస్య ఉంటే దాన్ని తక్షణం పరిష్కరించి పనులు ముందుకు తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలి' అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.

పల్లె పండగ 2.0 : పల్లె పండగ 2.0 కోసం సాస్కీ నిధులు వినియోగించుకోవడంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు ఆర్థిక శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన నిధులు విడుదలయ్యేలా కృషి చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు. తక్షణం పల్లె పండగ 2.0ని పట్టాలెక్కించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. రూ.2,123 కోట్ల సాస్కీ నిధులతో పల్లెల్లో 4007 కిలోమీటర్ల మేర రహదారులు, గోకులాలు, మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయన్నారు.

జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై దృష్టి : పల్లెల్లో ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలన్న ప్రధాని మోదీ ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో జల్ జీవన్ మిషన్ పనులు ముందుకు తీసుకువెళ్తున్నామన్నారు. ప్రస్తుతం చిత్తూరు, ప్రకాశం, పల్నాడు, ఉభయ గోదావరి జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల్లో నాణ్యతా ప్రమాణాలు పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. నీటి నాణ్యత పక్కగా ఉండాలన్నారు. నవంబర్ మూడో వారం నుంచి జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై దృష్టి సారించాలని నిర్ణయించామన్నారు. 17వ తేదీ తర్వాత క్షేత్ర స్థాయిలో పర్యటించి జల్ జీవన్ మిషన్ పనుల్లో పురోగతి, ఇప్పటికే ప్రజలకు అందుబాటులో ఉన్న నీటి సరఫరా వ్యవస్థల వద్ద నీటి నాణ్యతను స్వయంగా పరిశీలన చేస్తానన్నారు.

మార్చినాటికి స్వమిత్వ హక్కు పత్రాలు : 'గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆస్తులకు యాజమాన్య హక్కులు కల్పించే స్వమిత్వ పథకం ద్వారా వచ్చే మార్చి నాటికి రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికి ప్రాపర్టీ కార్డులు అందజేసే విధంగా ముందుకు వెళ్లాలి. స్వమిత్వ మొదటి విడత కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే 613 గ్రామాల్లో సర్వే పూర్తి చేసి 5.18 లక్షల మందికి యాజమాన్య పత్రాలు అందించేందుకు సిద్ధం చేసినట్టు అధికారులు తెలిపారు. రెండో విడత మరో 5,847 గ్రామాల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేసి ఈ నెలాఖరుకి మరో 45.66 లక్షల మందికి వారి యాజమాన్య హక్కు పత్రాలు సిద్ధం చేస్తాం. డిసెంబర్ నుంచి మూడో విడత ప్రారంభించి మిగిలిన గ్రామాల్లో సర్వే పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు నిర్ధేశించాం. అందుకోసం సర్వే విభాగం గ్రామ సర్వేయర్ల సేవలను పంచాయతీరాజ్ శాఖకు కేటాయించే ఏర్పాటు చేయాలి. పంచాయతీరాజ్ శాఖ, సర్వే శాఖతో సమన్వయం చేసుకుంటూ ఈ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి' అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.

రాజముద్రతో ప్రాపర్టీ కార్డులు : పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్లు స్వమిత్వ సర్వేను నిరంతరం పర్యవేక్షించాలని డిప్యూటీ సీఎం పవన్ ఆదేశించారు. క్షేత్ర స్థాయి పర్యటనల్లో భాగంగా స్వమిత్వ పథకం కింద నిర్వహిస్తున్న సర్వేలో ప్రత్యక్షంగా పాల్గొని ప్రజల అభిప్రాయం సేకరిస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన రీ సర్వే, గత ముఖ్యమంత్రి ఫోటోతో కూడిన పాసు పుస్తకాల కారణంగా ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారన్నారు. రీ సర్వే తర్వాత ఎవరి భూములు వారికి అప్పగిస్తూ రాజ ముద్రతో ప్రాపర్టీ కార్డులు ఇస్తామన్నారు. ఈ ప్రాపర్టీ కార్డులు వచ్చిన తర్వాత ఆయా స్థలాలు అమ్ముకునేందుకు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కోసం వినియోగించుకునేందుకు అవకాశం లభిస్తుందన్నారు.

# తక్కువ సమయంలోనే యోగాసనాలపై పట్టు

- ఇప్పటివరకు 4స్వర్ణాలు, రజతం 2, 3 కాంస్య పతకాలు
- సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అవార్డు ప్రదానం
- యోగాంధ్రలో ప్రధాని మోదీతో కలసి పాల్గొనే అవకాశం

అమరావతి : యోగాసనాలు వేయడం అంత సులువేం కాదు. సరైన శిక్షణ తప్పనిసరి. కానీ ఆమె అతి తక్కువ సమయంలోనే యోగాసనాలపై పట్టు సాధించింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సొంతం చేసుకుంది. అంతేకాదు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఉమెన్ అచీవర్స్ అవార్డు, ఏపీ ప్రభుత్వం ద్వారా 2 ప్రత్యేక ప్రోత్సాహక అవార్డులు అందుకుంది. ప్రస్తుతం ఎందరో విద్యార్థులకు యోగాసనాల్లో ఉచిత శిక్షణ ఇస్తున్న విజయవాడకు చెందిన శిరీషపై ప్రత్యేక కథనం.ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉన్నా యోగాపై ఉన్న ఇష్టంతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తోంది శిరీష. 2023లో థాయిలాండ్లో జరిగిన యోగా పోటీల్లో బంగారు పతకం, 2024లో శ్రీలంకలో జరిగిన యోగా పోటీల్లో 3 బంగారు పతకాలతో పాటుగా ఛాంపియన్ ఆఫ్ ద ఛాంపియన్ ట్రోఫీ గెలుచుకుంది. ఈ ఏడాది మలేషియాలో జరిగిన పోటీల్లో 3 స్వర్ణాలతో పాటు ఛాంపియన్ ఆఫ్ ది ఛాంపియన్గా నిలిచింది. దీంతో పాటు ఉత్తమ ప్రతిభకుగాను యోగారత్న అవార్డు లభించింది.యోగాసనాల్లో రాణిస్తున్న విజయవాడ యువతి - జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పసిడి పతకాలు అంచెలంచెలుగా ఎదుగుతూ: ఈమె పేరు శిరీష. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం స్వస్థలం. యోగాలో డిప్లొమా పూర్తి చేసింది. యోగాపై ఆసక్తితో బంగారు, వెండి పతకాలతో పాటు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఉమెన్ అచీవర్స్ అవార్డు, ఏపీ ప్రభుత్వం ద్వారా 2 ప్రత్యేక ప్రోత్సాహ అవార్డులు గెలుచుకుంది. పొట్టి శ్రీరాములు యూనివర్శిటీ యోగాసన పోటీల్లో అఖండ నంది అవార్డు సొంతం చేసుకుంది. హైదరాబాద్ రవీంద్రభారతిలో పూలే నేషనల్ అవార్డుతో పాటు కోవె వావ్ అవార్డు, ఉగాది పురస్కారం, ఛాంపియన్ ఉమెన్, విశ్వంభర జాతీయ మహిళా అవార్డు అందుకుంది.మొదట ఇంటర్నేషనల్ స్కూళ్లల్లో యోగా తరగతులు నిర్వహించేది శిరీష. అనంతరం అంచెలంచెలుగా ఎదుగుతూ, ప్రపంచ వేదికలపై భారత యోగాసన జట్టుకు ప్రాతినిధ్యం వహించే స్థాయికి చేరింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే యోగాసనాల్లో ప్రధాని మోదీతో కలిసి పాల్గొనే అవకాశం అందిపుచ్చుకుంది. తల్లిదండ్రులు, గురువు ప్రోత్సాహంతోనే తాను ఈ స్థాయికి చేరుకోగలిగానని చెబుతోంది శిరీష.'నేను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు తీసుకున్నాను. మా నాన్నగారి ప్రోత్సాహంతోనే యోగాలోకి వచ్చాను. నాకు 18 సంవత్సరాల వయస్సు వరకు యోగా అంటే ఏంటో తెలియదు. నా జీవితంలోకి యోగా వచ్చాక ఎన్నో అద్భుతాలు చూడగలిగాను.' – శిరీష, అంతర్జాతీయ యోగా క్రీడాకారిణి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పసిడి పతకాలు: ఓ వైపు కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూనే, మరోవైపు యోగా తరగతులు నిర్వహిస్తూ ఆదాయం పొందుతోంది. గురువు ప్రోత్సాహంతో



జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనగలిగానని చెబుతోంది. ఇప్పటివరకు 4 బంగారు, 2 రజతం, 3 కాంస్య పతకాలు సాధించి పలు అవార్డులు సొంతం చేసుకుంది. అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా వెనకడుగు వేయలేదు శిరీష.ఛత్తీస్గఢ్ బిలాయ్లో నిర్వహించిన యోగా పోటీల్లో రాష్ట్రం తరఫున పాల్గొని బంగారు పతకం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తోంది. తనలాగా ఎవరూ ఈ రంగంలో ఆర్థిక కష్టాలు పడకూడదని పేద విద్యార్థులను ఎంపిక చేసుకుని ఉచితంగా శిక్షణ ఇస్తోంది. భవిష్యత్తులో మరిన్ని పతకాలు తీసుకొస్తానని ధీమా వ్యక్తం చేస్తోంది. కుటుంబ పరిస్థితులు అర్థం చేసుకుని శిరీష తమకు ఉచితంగానే శిక్షణ ఇస్తున్నట్లు చెబుతు న్నారు ఈ విద్యార్థులంతా. ఇప్పటికే వందలాది మందికి శిక్షణ ఇస్తున్న శిరీష. భవిష్యత్తులో కూడా అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని పతకాలు తెచ్చేలా వారిని తీర్చిదిద్దుతానని చెబుతోంది.

## వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు యజమాని అరెస్ట్



కర్నూలు జిల్లాలో జరిగిన వి. కావేరీ ట్రావెల్స్ బస్సు అగ్ని ప్రమాదం కేసులో.. కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఘటనలో రెండవ నిందితుడిగా ఉన్న బస్సు యజమాని వేమూరి వినోద్ కుమార్ను కర్నూలు పోలీసులు అరెస్ట్ చేశారు. గత నెల 24వ తేదీన జరిగిన ఈ ప్రమాదంలో 19 మంది సజీవదహనమై మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు.అక్టోబర్ 24వ తేదీ తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో.. చెట్లమల్లాపురం గ్రామ పరిధిలోని జాతీయ రహదారి-44 పై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళ్తున్న వి కావేరీ ట్రావెల్స్ స్లీపర్ బస్సు ఆ సమయంలో ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా బస్సులో మంటలు చెలరేగి.. క్షణాల్లోనే మొత్తం మంటల్లో చిక్కుకుంది.

## డిసెంబర్ 30 నుంచి తిరుమల శ్రీవారి వైకుంఠద్వార దర్శనం



తిరుమల : తిరుమల శ్రీవారి ఆలయంలో అంగ ప్రదక్షిణ చేసే భక్తులకు టోకెన్ల కేటాయింపు విధానంలో తిరుమల తిరుపతి దేవస్థానం మార్పులు చేసింది. ప్రస్తుతం రోజుకు 750 చొప్పున ఆన్లైన్ డిప్ విధానంలో జారీ చేస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల అమల్లోకి వచ్చిన ఈ విధానాన్ని రద్దు చేసి ముందువచ్చిన వారికి ముందు పద్ధతిలో టోకెన్లు కేటాయించాలని నిర్ణయించింది. ఇకపై 3 నెలల ముందుగానే ఆన్లైన్లో విడుదలవుతాయని, మార్పును గమనించి బుక్ చేసుకోవాల్సిందిగా భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం సూచించింది.వైభవంగా కార్తిక బ్రహ్మోత్సవాలు : తిరుమల శ్రీవారి భక్తుల విజ్ఞప్తి మేరకు అంగ ప్రదక్షిణ టోకెన్ల జారీని డిప్ విధానం నుంచి మార్చినట్లు ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. ముందు వచ్చిన వారికి ముందు ప్రాతిపదికన వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి ఆన్లైన్ కోటా విడుదల చేయనున్నట్లు చెప్పారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో ఈ రోజు (శుక్రవారం) నిర్వహించిన డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో నవంబరు 17 నుంచి 25వ తేదీ వరకు కార్తిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తామన్నారు. భక్తుల సూచనల మేరకు శ్రీవారి దర్శనాలకు సంబంధించి శ్రీవాణి, ఇతర దర్శన టోకెన్లు జారీ చేసే విధానంపై పరిశీలించి నివేదిక సమర్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు ఒక కమిటీని ఏర్పాటు చేసిందని చెప్పారు. కమిటీ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని వివరించారు శ్రీవాణి ట్రస్టు నిధులతో 5 వేల భజన మందిరాలు : తిరుమలలో డిసెంబర్ 30 నుంచి 2026 జనవరి 8వ తేదీ వరకు శ్రీవారి భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకోసం ఆఫ్లైన్, ఆన్ లైన్ టోకెన్ల జారీ విధి విధానాలు త్వరలో తెలియజేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని వెనకబడిన ప్రాంతాల్లో రూ.750 కోట్ల శ్రీవాణి ట్రస్టు నిధులతో 5 వేల భజన .

# ప్రజా రాజధానికి కొత్త ఊపు!

- ఎన్ ఏబీఎఫ్ఐడి రుణం రూ.7500 కోట్లు
- సీఎంకు రుణ పత్రాలు ఇచ్చిన బ్యాంకు ఉన్నతాధికారులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రాజధాని నిర్మాణానికి రూ.7,500 కోట్ల రుణం అందించేందుకు నేషనల్ బ్యాంకు ఫర్ ఫైనాన్సింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్మెంట్ బ్యాంకు నిర్ణయం తీసుకుంది. మంజూరుకు సంబంధించిన పత్రాలను శుక్రవారం అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి డా.పొంగూరు నారాయణ సమక్షంలో సిఆర్డిఏ కమిషనర్ కె.కన్నబాబుకి బ్యాంకు డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ సామ్యూల్ జోసెఫ్, ప్రాజెక్టు ఫైనాన్స్ విభాగ వైస్ ప్రెసిడెంట్ కె. దినేష్ లు వచ్చారు. ఈ మేరకు రుణాలకు సంబంధించిన పత్రాలు ఇచ్చారు.

## మహిళా క్రికెటర్లకు స్ఫూర్తినిచ్చిన లోకేష్ సెల్ఫీ

- సీఎం నజరానాకి మించిన ప్రోత్సాహం
- సోషల్ మీడియాలో నయా ట్రెండ్



ఎం.గణేశ్, సూర్య ప్రధాన ప్రతినిధి : మహిళా క్రికెట్ వరల్డ్ కప్ విజేత, టీమిండియా సభ్యురాలైన తెలుగమ్మాయి శ్రీ చరణికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారీ నజరానా ప్రకటించారు. ఆమెకు రూ.2.5 కోట్ల నగదు బహుమతి, ఇల్లు నిర్మించుకునేందుకు కడపలో 1000 చ.గ. స్థలం, రాష్ట్ర ప్రభుత్వం లో గ్రూప్ 1 అధికారిగా ఉద్యోగం కల్పిస్తామని స్పష్టం చేశారు. క్రికెట్ అభిమానులు అంతా సీఎం నిర్ణయం వెలువడిన వెంటనే హర్షం వ్యక్తం చేశారు. ఇంత వరకు భాగానే ఉంది. అయితే అరగంట తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు తనయుడు, మంత్రి లోకేష్ సోషల్ మీడియాలో విడుదల చేసిన సెల్ఫీ అంతకు మించి ట్రెండ్ అయింది. సీఎం ఇచ్చిన నజారానా కంటే ఆయన తనయుడు ఇచ్చిన ప్రోత్సాహం విలువైందనే అభిప్రాయం వ్యక్తం అయింది. శ్రీ చరణితో ముఖ్యమంత్రితోపాటు ఆయన కుమారుడు లోకేష్ కూడా ముచ్చటించారు. సీఎం నజారానా ప్రకటించిన తరువాత ఆయన కుమారుడు లోకేష్ స్వయంగా ముందుకు వచ్చి శ్రీచరణి, మాజీ క్రికెటర్ మిథాలీ రాజ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి సెల్ఫీతీసీ సోషల్ మీడియాలో షేర్ చేశారు. దీనితో ఈ సెల్ఫీ రాష్ట్రంలో మహిళా క్రికెట్ అభిమానులను మరింత ఆకట్టుకుంది. అనేక మంది హర్షం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం నయా ట్రెండ్ నడుస్తోంది. ప్రధాని నరేంద్ర మోది లాంటి అతిరథ మహారథులు పర్యటనలకు వెళ్లిన సమయంలో వారే స్వయంగా సెల్ఫీలు తీసి షేర్ చేయడం జరుగుతోంది. ఇటువంటి వాటికి అంతే రీతిలో ప్రాధాన్యత లభిస్తోంది. మంత్రి లోకేష్ ఇదే తరహాలో వ్యవహరించి సెల్ఫీని షేర్ చేయడం చర్చనీయాంశం అయింది.

# శభాష్ కైవల్య

- వ్యోమగామి శిక్షణకు నిడదవోలు యువతి కైవల్య రెడ్డి ఎంపిక
- కైవల్య రెడ్డికి మంత్రి దుర్గేష్ అభినందనలు



ఏపీస్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి అమెరికాలో ప్రతిష్టాత్మక వ్యోమగామి శిక్షణకు తూర్పుగోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన కుంచల కైవల్య రెడ్డి ఎంపికపై మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. అంతరిక్షంలోకి అడుగుపెట్టే తన కలను సాకారం చేసుకునే దిశగా కీలక మైలురాయిని దాటిందని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాల అధిరోహించాలని మంత్రి దుర్గేష్ ఆకాంక్షించారు.ఏపీకి చెందిన నిడదవోలు యువతి అరుదైన ఘనతను సొంతం చేసుకోవడం రాష్ట్రానికి గర్వకారణం అన్నారు. ఫ్లోరిడాలోని 'టైటాన్స్ స్పేస్ ఇండస్ట్రీస్' ఆధ్వర్యంలో జరిగే ఈ శిక్షణ కోసం ప్రపంచవ్యాప్తంగా 36 దేశాల నుంచి వేలాది మంది పోటీ పడగా, కేవలం 150 మంది మాత్రమే అర్హత సాధించారని వారిలో కైవల్య రెడ్డి ఒకరిగా నిలవడం విశేషమని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఈ సందర్భంగా కైవల్య రెడ్డికి మంత్రి కందుల దుర్గేష్ అభినందనలు తెలిపారు.కైవల్య సాధించిన విజయాలను, వచ్చిన అవార్డులను మంత్రి దుర్గేష్ గతంలోనే ఒక పర్యాయం నిడదవోలు క్యాంప్ ఆఫీసులో పరిశీలించారు.చిన్న వయస్సులోనే ప్రతిభ చాటుకొని పదుల సంఖ్యలో రికార్డులు సాధించడం ఆనందంగా ఉందన్నారు. అంతరిక్ష పరిశోధన రంగంలో ఏపీ తరపున చిన్నప్రాయంలోనే గుర్తింపు తెచ్చుకున్న చిన్నారిని అభినందిస్తూనే వ్యోమగామి కావాలన్న చిన్నారి కల నెరవేరాలని మంత్రి దుర్గేష్ ఆకాంక్షించారు.

# విచారణలకు రాలేను

- సీబీఐ కోర్టులో జగన్ పిటిషన్
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణ చేయాలని వినతి
- వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపుకు మెమో దాఖలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి అక్రమాస్తుల కేసులో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సీబీఐ కోర్టులో మెమో దాఖలు చేశారు. యూరప్ పర్యటన తర్వాత ఈనెల 14 లోపు వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని గతంలో జగన్ ను సీబీఐ కోర్టు ఆదేశించింది. న్యాయస్థానం ఇచ్చిన గడువు సమీపిస్తుండడంతో సీబీఐ కోర్టులో ఆయన మెమో దాఖలు చేశారు. వ్యక్తిగత హాజరు మినహాయించాలని పిటిషన్ లో పేర్కొన్నారు. సీబీఐ కోర్టు ముందు తాను హాజరు సమయంలో రాష్ట్ర యంత్రాంగం ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని.

సూర్య
విజయవాడ
శనివారం
8 నవంబర్ 2025



సంపాదకీయం



## విదేశీవ్యామోహం వదిలించుకోవాలి!

కెనడా, అమెరికా వంటి అగ్రదేశాలకు వెళ్లి ఉన్నత విద్యను అభ్యసించాలని, మెరుగైన భవిష్యత్తును పొందాలని కలలు కంటున్న భారతీయ విద్యార్థులకు, నిపుణులకు ఇటీవల కాలంలో తీవ్ర నిరాశ ఎదురవుతోంది. ముఖ్యంగా కెనడాలో స్టడీ వీసాల తిరస్కరణల రేటు అనూహ్యంగా పెరగడం, అలాగే అమెరికాలో కూడా వీసా నిబంధనలు కఠినతరం కావడం ఆందోళన కలిగిస్తోంది. ఒకప్పుడు సులభంగా వీసాలు మంజూరు చేసే ఈ దేశాలు, ఇప్పుడు కఠిన నిబంధనలతో చాలా మంది విద్యార్థుల విదేశీ కలలను దూరం చేస్తున్నాయి. భారతీయుల వీసా దరఖాస్తులను పెద్ద సంఖ్యలో తిరస్కరించడానికి ఆయా దేశాలు కొన్ని కీలక కారణాలను చూపుతున్నాయి. కెనడాలో ఈ తిరస్కరణలు ఎక్కువగా ఉండడానికి ప్రధాన కారణం వీసా మోసాలుగా చెబుతున్నారు. గతంలో నకిలీ అడ్మిషన్ లెటర్లతో కొందరు విద్యార్థులు స్టడీ పర్మిట్లు పొందడం వంటి మోసాలు వెలుగులోకి రావడంతో, కెనడా ప్రభుత్వం ఇప్పుడు మరింత కఠినంగా వ్యవహరిస్తోంది. అంతేకాకుండా, కెనడాలో నివాస సౌకర్యాల కొరత, మౌలిక సదుపాయాలపై పెరుగుతున్న ఒత్తిడి కారణంగా తాత్కాలిక వలసదారుల సంఖ్యను తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నియంత్రణ చర్యలు భారతీయ విద్యార్థులపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. ఇక అమెరికాలో కూడా నిబంధనలు కఠినతరం కావడం, ఆర్థిక పత్రాల పరిశీలనలో పారదర్శకత లేకపోవడం, ఇంటర్వ్యూలలో కచ్చితమైన సమాధానాలు ఇవ్వలేకపోవడం వంటి కారణాల వల్ల వీసా తిరస్కరణలు పెరుగుతున్నాయి. భారత్–కెనడా మధ్య ఏర్పడిన దౌత్యపరమైన ఉద్రిక్తతలు కూడా ఈ తిరస్కరణల పెరుగుదలకు పరోక్ష కారణంగా మారాయని విశ్లేషకులు భావిస్తున్నారు. భారతదేశ యువతలో విదేశాలకు వెళ్లాలనే మోజు పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా, కెనడా, అమెరికా వంటి దేశాలు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగ అవకాశాలు, మెరుగైన జీవన ప్రమాణాలు మరియు శాశ్వత నివాసం (పీఆర్) పొందేందుకు అవకాశం కల్పిస్తాయి. దేశీయంగా తీవ్రమైన పోటీ, అగ్రశ్రేణి విద్యాసంస్థల్లో పరిమిత సీట్లు, చదువుకు తగ్గ వేతనం దొరకకపోవడం వంటి అంశాలు భారతీయ యువతను విదేశాల వైపు ఆకర్షిస్తున్నాయి. ఇక్కడ కోర్సులు పూర్తి చేసినప్పటికీ, ఆయా దేశాలలో స్థిరపడవచ్చు అనే ఆశతో విద్యార్థులు లక్షల రూపాయలు ఖర్చు చేసి విదేశాలకు పయనమవుతున్నారు. ఈ దేశాల సంస్కృతి, స్వేచ్ఛాయుత వాతావరణం, పరిశోధనలకు లభించే ప్రోత్సాహం వంటివి కూడా యువతను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. వీసా తిరస్కరణల పెరుగుదల కారణంగా వేలాది మంది భారతీయ విద్యార్థుల విదేశీ కలలు చెదిరిపోతున్నాయి. అప్పులు చేసి, ఎన్నో ఆశలతో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో, భారతీయ విద్యార్థులు ఇప్పుడు కెనడా, అమెరికాలకు ప్రత్యామ్నాయంగా జర్మనీ, ఆస్ట్రేలియా, యూకే వంటి ఇతర దేశాల వైపు దృష్టి సారిస్తున్నారు. సరైన పత్రాలు, స్పష్టమైన ప్రణాళిక మరియు ఆర్థిక స్థోమత నిరూపించుకోగలిగితేనే వీసా పొందగలిగే పరిస్థితి నెలకొందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కెనడా, అమెరికా వంటి అగ్రదేశాలలో విద్య, ఉద్యోగాల కోసం వెళ్లాలనుకునే భారతీయ యువతకు వీసా తిరస్కరణలు పెరగడం, తాత్కాలికంగా నిరాశ కలిగించినా, ఇది దేశీయంగా గొప్ప అవకాశాలను సృష్టించేందుకు ఒక వరంగా మారవచ్చు. విదేశాలకు వెళ్లాలనే మోజును దేశం లోపలే సరికొత్త అవకాశాల వైపు మళ్లించడానికి యువత మరియు ప్రభుత్వం కలిసి పనిచేయాల్సిన సమయం ఇది. విదేశాల్లో నాణ్యమైన విద్య, మెరుగైన జీతం, మెరుగైన జీవితం కోసం లక్షల రూపాయలు అప్పు చేసి వెళ్లే యువశక్తి, ఇకపై భారతదేశ నిర్మాణానికి వినియోగపడాలి. ఈ క్లిష్ట పరిస్థితిని యువత ఆత్మపరిశీలన చేసుకునేందుకు ఉపయోగించుకోవాలి. విదేశీ వీసా తిరస్కరణలు ఎదురైనప్పుడు, తమ లక్ష్యాన్ని మార్చుకోవడానికి బదులు, తమ సామర్థ్యాలను మెరుగుపరుచుకోవడానికి కృషి చేయాలి. విదేశాలకు వెళ్లడానికి సిద్ధమైన ఆర్థిక వనరులను మరియు ఉన్నత నైపుణ్యాలను దేశీయంగానే స్టార్టప్లు ప్రారంభించడానికి లేదా వినూత్న పరిశోధనలు చేపట్టడానికి పెట్టుబడిగా ఉపయోగించాలి. 'అమెరికా కల' కంటే, 'ఆత్మనిర్భర్ భారత్' కలను సాకారం చేసే దిశగా అడుగులు వేయాలి. భారతీయ విద్యా సంస్థలు, దేశీయ పరిశ్రమలకు అవసరమైన సరికొత్త నైపుణ్యాలను నేర్చుకోవడానికి ఆసక్తి చూపాలి. అప్పు చేసి విదేశాలకు వెళ్లే ప్రమాదాన్ని తగ్గించి, భారత్ లోనే స్థిరపడి, ప్రపంచానికి సేవ చేసే దిశగా యువత తమ దృష్టిని కేంద్రీకరించాలి. ఇక భారత ప్రభుత్వం ఈ పరిస్థితిని ఒక బలమైన విద్యా, ఉద్యోగ విప్లవానికి నాందిగా మార్చాలి. ముఖ్యంగా, విదేశీ వీసా తిరస్కరణల ద్వారా ఆగిపోయిన ప్రతిభావంతులైన యువతను దేశంలోనే నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం కొన్ని కీలక చర్యలు తీసుకోవాలి. మొదటిది, ఉన్నత విద్యారంగంలో నాణ్యతను అంతర్జాతీయ ప్రమాణాలకు పెంచాలి. విదేశీ విశ్వవిద్యాలయాలు భారతదేశంలో తమ క్యాంపస్లను ఏర్పాటు చేయడానికి ప్రోత్సహించాలి, తద్వారా మన విద్యార్థులు తక్కువ ఖర్చుతో అంతర్జాతీయ స్థాయి విద్యను దేశంలోనే పొందగలుగుతారు. రెండవది, ఉద్యోగాల సృష్టి మరియు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలి. తయారీ (మానుఫ్యాక్చరింగ్), సాంకేతికత (టెక్నాలజీ), పరిశోధన మరియు అభివృద్ధి (%=డణ%) రంగాలలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టి, లక్షలాది ఉద్యోగావకాశాలను సృష్టించాలి. దేశీయ పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చే నైపుణ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలి. అంతేకాకుండా, యువత వ్యక్తిగతంగా పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి వీలుగా, సులభమైన రుణాలు, ప్రోత్సాహకాలు, మార్కెటింగ్ సహాయం అందించాలి. ఈ విధంగా, విదేశీ మోజు తగ్గిన యువత శక్తిని పూర్తిగా దేశాభివృద్ధికి వినియోగించుకోవడానికి ప్రభుత్వం ఒక బలమైన వేదికను నిర్మించాలి.

కెనడా, అమెరికా వంటి దేశాలలో వీసా తిరస్కరణలు పెరుగుతున్న నేపథ్యంలో, భారతీయ యువత మరియు తల్లిదండ్రులు తమ ఆలోచనా విధానాన్ని మార్చుకోవాల్సిన తరుణం ఆసన్నమైంది. విదేశీ మోజును తగ్గించుకుని, దేశీయ అవకాశాల వైపు దృష్టి సారించడానికి ఇది సరైన సమయం. యువత విదేశీ చదువుల వైపు మొగ్గు చూపడానికి ప్రధాన కారణం, మెరుగైన ఉద్యోగం మరియు ఉన్నత జీవనశైలి. కానీ, విదేశాలకు వెళ్లేందుకు సిద్ధమైనంత కష్టపడి, పట్టుదలతో ఇక్కడే కృషి చేస్తే, భారతదేశంలో కూడా గొప్ప విజయాలు సాధించడం సాధ్యమేనని యువత గుర్తించాలి. విదేశాల్లో పీఆర్ (శాశ్వత నివాసం) పొందడం అనే లక్ష్యాన్ని పక్కన పెట్టి, దేశంలోనే పారిశ్రామికవేత్తగా ఎదగడం లేదా ఒక విలువైన పరిశోధన చేయడం వంటి వాటిని తమ ధ్యేయంగా పెట్టుకోవాలి. విదేశీ డిగ్రీల కోసం లక్షల రూపాయలు ఖర్చు చేయకుండా, ఆ మొత్తాన్ని దేశీయంగా తమ నైపుణ్యాలను పెంచుకోవడానికి లేదా ఒక చిన్న వ్యాపారాన్ని ప్రారంభించడానికి పెట్టుబడిగా ఉపయోగించాలి. విదేశీ విశ్వవిద్యాలయం మాత్రమే నాణ్యతను ఇవ్వదని, దేశంలోని మంచి సంస్థల్లో చేరి, అదనంగా అంతర్జాతీయ స్థాయి ఆన్లైన్ కోర్సులు చేయడం ద్వారా కూడా నైపుణ్యాలను పెంచుకోవచ్చని గ్రహించాలి. వీసా తిరస్కరణను ఒక అడ్డంకిగా కాకుండా, దేశీయంగా మెరుగైన అవకాశాల వైపు మళ్లడానికి దొరికిన ఒక అవకాశంగా భావించాలి. భారతీయ తల్లిదండ్రులలో చాలామంది తమ పిల్లలు విదేశాల్లో చదివితేనే తమ సామాజిక హోదా పెరుగుతుందని భావిస్తారు. 'మా అబ్బాయి అమెరికాలో ఉన్నాడు', 'మా అమ్మాయి కెనడాలో ఉంది' అని చెప్పుకోవడానికి ఉబలాటపడతారు. ఈ సామాజిక ఒత్తిడి మరియు పోలిక ధోరణిని తల్లిదండ్రులు విడిచిపెట్టాలి. పిల్లల భవిష్యత్తు కోసం అప్పులు చేసి, వారిని విదేశాలకు పంపే బదులు, భారతదేశంలో లభించే అత్యుత్తమ విద్యా సంస్థల గురించి పరిశోధన చేయాలి. తమ పిల్లలు విదేశాల్లో పడే కష్టాల గురించి, అక్కడ ఎదురయ్యే ఆర్థిక, మానసిక ఒత్తిళ్ల గురించి వాస్తవంగా ఆలోచించాలి. పిల్లల ఇష్టాలు, సామర్థ్యాలకు తగినట్లుగా దేశీయంగానే ఉన్నత ప్రమాణాలతో కూడిన శిక్షణ ఇప్పించడానికి కృషి చేయాలి. చదువుల పేరుతో పిల్లలను పంపించడం కంటే, వారికి నిజమైన నైపుణ్యాలు, ధైర్యం మరియు దేశీయంగా సాధించగలమనే ఆత్మవిశ్వాసాన్ని అందించడం తల్లిదండ్రులుగా వారి ప్రధాన బాధ్యతగా గుర్తించాలి. విదేశీ మోజును విడిచిపెట్టి, భారతదేశంలోనే మెరుగైన భవిష్యత్తు ఉంది అనే విషయాన్ని తమ పిల్లలకు నమ్మకం కలిగించాలి. కెనడా, అమెరికా వంటి దేశాలలో వీసా తిరస్కరణలు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితి భారతీయ యువతకు, వారి తల్లిదండ్రులకు ఒక కనువిప్పుగా మారాలి. విదేశాలకు వెళ్లాలనే మోజును తగ్గించుకుని, దేశీయ అవకాశాలపై దృష్టి సారించాల్సిన సమయం ఇది. యువత తమ అపారమైన శక్తిని, నైపుణ్యాలను, ఆర్థిక వనరులను విదేశీ వీసాల కోసం కాకుండా, ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణానికి, దేశంలోనే నూతన ఆవిష్కరణలకు వినియోగించాలి. అదే సమయంలో, భారత ప్రభుత్వం దేశీయ విద్యా ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయికి పెంచడం, పరిశోధనలకు ప్రోత్సాహం ఇవ్వడం మరియు యువతకు సరికొత్త ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా ఈ ప్రతిభావంతులైన యువశక్తిని దేశంలోనే నిలబెట్టుకోవాలి. విదేశీ మోజును విడిచిపెట్టి, దేశీయ అభ్యున్నతి కోసం యువతరం, తల్లిదండ్రులు, ప్రభుత్వం కలిసికట్టుగా కృషి చేసినప్పుడే ఈ ప్రతికూల పరిస్థితి ఒక గొప్ప అవకాశంగా రూపాంతరం చెందుతుంది.

# మేక్ ఇన్ ఇండియా నుండి డిజైన్ ఇన్ ఇండియా వరకూ!




- ఆర్థిక భవిష్యత్తును మార్చగలిగే కీలక పరిణామం సాంకేతికతే
- దేశంలో సరికొత్త ఆవిష్కరణలను ప్రైవేట్ రంగంలోనూప్రోత్సహించాలి
- మేధో సంపత్తి హక్కులను దేశీయ సంస్థలకే దక్కేలా చూడాలి
- దేశీయ అవసరాలకు అనుగుణంగా మెరుగుపరచేలా సాంకేతికత రూపకల్పన
- 'పరిశోధన ల అభివృద్ధి'కి మరిన్ని నిధులు, ప్రోత్సాహం అవసరం

తేజస్విని
హైదరాబాద్

మేక్ ఇ న్

భారతదేశ సాంకేతిక మరియు ఆర్థిక భవిష్యత్తును మార్చగలిగే కీలక పరిణామం ఇటీవలే జరిగింది. ముఖ్యంగా, కేంద్ర ప్రభుత్వం ఒక లక్ష కోట్ల రూపాయల భారీ ఆర్ డి ఐ (పరిశోధన, అభివృద్ధి మరియు ఆవిష్కరణ) పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం యొక్క ప్రధాన ఉద్దేశం %–% ప్రైవేట్ రంగం నేతృత్వంలో దేశంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడం. ఈ నిధిని దీర్ఘకాలికంగా, తక్కువ వడ్డీకే పరిశోధనలకు కేటాయించడం ద్వారా, ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రైవేట్ కంపెనీలు, అంకుర పరిశ్రమలు (స్టార్టప్లు) మరియు విశ్వవిద్యాలయాలు కూడా అత్యాధునిక సాంకేతిక పరిశోధనలను చేపట్టేందుకు వీలవుతుంది. ఈ చారిత్రక చర్య, భారతదేశం కేవలం సాంకేతికతను వినియోగించే దేశంగా కాకుండా, సృష్టించే దేశంగా మారడానికి పునాది వేస్తుంది. లక్ష కోట్ల నిధి లభించడం వల్ల, ఖర్చుతో కూడుకున్న సెమీకండక్టర్లు, ఏఐ , క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి కీలక రంగాలలో పరిశోధనలు వేగం పుంజుకుంటాయి. అయితే, కేవలం నిధిని ప్రకటించడం మాత్రమే కాకుండా, దానిని లక్ష్యంగా చేసుకున్న రంగాలకు సమర్థవంతంగా చేర్చడం ముఖ్యం. పరిశ్రమ మరియు విద్యాసంస్థల మధ్య సహకారాన్ని పెంచేలా, మేధో సంపత్తి హక్కులను దేశీయ సంస్థలకే దక్కేలా ఈ పథకాన్ని అమలు చేయాలి. అప్పుడే ఈ పెట్టుబడి పూర్తిస్థాయిలో ఫలితాలను ఇవ్వగలుగుతుంది.

భారతదేశం ఒక ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న ఈ తరుణంలో, కేవలం ఉత్పత్తిదారుగా మిగిలిపోకుండా, సాంకేతికంగా స్వయం సమృద్ధి సాధించడం అత్యవసరం. ఒకవైపు ప్రభుత్వం ఈ చారిత్రక నిధిని ప్రకటించగా, మరోవైపు ప్రముఖ టెక్ నిపుణుడు అజయ్ చౌదరి తన విశ్లేషణలో, కేవలం "మేక్ ఇన్ ఇండియా"తో సంతృప్తి చెందకుండా, 'పరిశోధన మరియు అభివృద్ధి'కి మరిన్ని నిధులు, ప్రోత్సాహం అవసరమని బలంగా వాదించారు. చౌదరి గారి దృష్టిలో, టెక్ సార్వభౌమాధికారం సాధించాలంటే, మనం విదేశీ సాంకేతికతపై ఆధారపడటాన్ని పూర్తిగా తగ్గించుకోవాలి. దీనికి మూల కారణం ఆర్అండ్డి లేకపోవడమే. ప్రస్తుతం భారతదేశంలో తయారీ జరుగుతున్నప్పటికీ, ఆ తయారీకి అవసరమైన ముడిసరుకులు, కీలకమైన భాగాలు, డిజైన్లు మరియు సాంకేతికతలు ఇప్పటికీ చైనా సహా ఇతర విదేశీ దేశాల నుంచే దిగుమతి అవుతున్నాయి. ఉదాహరణకు, మొబైల్ ఫోన్లను ఇక్కడ అసెంబుల్ చేసినా, అందులోని అత్యంత కీలకమైన చిప్స్, డిస్ప్లే ప్యానెల్లు, బ్యాటరీ టెక్నాలజీలు విదేశాలవే. ఈ ఆధారపడటం మన ఆర్థిక భద్రతకు, జాతీయ భద్రతకు కూడా ప్రమాదకరం. అందుకే, కేవలం తయారీ కేంద్రంగా కాకుండా, సాంకేతికతను సృష్టించే కేంద్రంగా మారాల్సిన అవసరం ఉందని ఆయన ఉద్ఘాటించారు. పరిశోధన మరియు అభివృద్ధి అనేది ఏ దేశానికైనా ఆర్థికాభివృద్ధికి, జాతీయ భద్రతకు, మరియు సాంకేతిక సార్వభౌమాధికారానికి కీలకం. ఈ రంగంలో చైనా, అమెరికా మరియు రష్యా దేశాలు ప్రపంచంలోనే అత్యధిక పెట్టుబడులు పెడుతూ, పటిష్టమైన వ్యూహాలతో ముందుకు సాగుతున్నాయి.

**అమెరికా: ప్రపంచ ఆవిష్కరణల కేంద్రం**

అమెరికా ప్రపంచంలోనే అత్యధిక ఆర్ అండ్ డి ఖర్చు చేసే దేశాలలో అగ్రస్థానంలో ఉంది. అమెరికన్ల ఆర్ అండ్ డి విధానం ప్రధానంగా ప్రైవేట్ రంగం మరియు అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాల సహకారంపై ఆధారపడి ఉంటుంది. పెద్ద టెక్ దిగ్గజాలైన గూగుల్, యాపిల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు తమ ఆదాయంలో భారీ వాటాను ఆర్ అండ్ డి కి కేటాయిస్తాయి. రక్షణ, ఏరోస్పేస్, బయోటెక్నాలజీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వంటి రంగాలలో అమెరికా ఆర్ అండ్ డి ఫలితాలు ప్రపంచాన్ని నడిపిస్తున్నాయి. అమెరికా ప్రభుత్వం నేషనల్ సైన్స్ ఫౌండేషన్ , నేషనల్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ , మరియు డిఫెన్స్ అడ్వాన్స్ రీసెర్చ్ ప్రాజెక్ట్స్ ఏజెన్సీ వంటి సంస్థల ద్వారా ప్రాథమిక మరియు వ్యూహాత్మక పరిశోధనలకు భారీగా నిధులు సమకూరుస్తుంది. ముఖ్యంగా, దర్పా లాంటి సంస్థలు భవిష్యత్తు సాంకేతికతలపై (ఉదాహరణకు, ఇంటర్నెట్, జీపీఎస్ వంటివి) దృష్టి సారించి, అసాధ్యంగా కనిపించే ప్రాజెక్టులకు కూడా పెట్టుబడి పెడతాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులను ఆకర్షించడం మరియు వారికి పరిశోధనకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం అమెరికా యొక్క అతిపెద్ద బలం.

**చైనా ఆర్ అండ్ డిలో వేగవంతమైన వృద్ధి :** చైనా గత రెండు దశాబ్దాలుగా ఆర్ అండ్ డి లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా నిలిచింది. ఒకప్పుడు కేవలం తయారీ కేంద్రంగా ఉన్న చైనా, ఇప్పుడు సాంకేతిక ఆవిష్కర్తగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుంది. జిడిపిలో ఆర్ అండ్ డి వాటాను స్థిరంగా పెంచడం, కీలక సాంకేతిక రంగాలలో (ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ మరియు సెమీకండక్టర్స్) ప్రపంచ నాయకత్వాన్ని సాధించడమే చైనా యొక్క ప్రధాన వ్యూహం.

చైనా ప్రభుత్వం దీర్ఘకాలిక జాతీయ ప్రణాళికలు (ఉదాహరణకు, మేడ్ ఇన్ చైనా 2025) ద్వారా ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థలకు భారీగా రాయితీలు, నిధులు అందిస్తుంది. చైనా యొక్క వ్యూహం ప్రకారం, ప్రభుత్వం పరిశోధన లక్ష్యాలను నిర్దేశిస్తుంది, మరియు రాష్ట్ర ఆధీనంలోని కంపెనీలు వాటిని చేరుకోవడానికి పెట్టుబడి పెడతాయి. అంతేకాకుండా, విదేశీ సాంకేతికతను వేగంగా గ్రహించి, దాన్ని దేశీయ అవసరాలకు అనుగుణంగా మెరుగుపరచడం లేదా దానికి ప్రత్యామ్నాయాలను సృష్టించడం చైనా యొక్క విజయ రహస్యం. మానవ వనరుల శిక్షణపై కూడా చైనా భారీగా పెట్టుబడి పెడుతోంది.

**రష్యా: రక్షణ మరియు వ్యూహాత్మక ఆర్ అండ్ డి** రష్యా యొక్క ఆర్ అండ్ డి ప్రాధాన్యతలు ప్రధానంగా జాతీయ భద్రత, రక్షణ మరియు అంతరిక్ష సాంకేతికత చుట్టూ కేంద్రీకృతమై ఉన్నాయి. సోవియట్ యూనియన్ వారసత్వం కారణంగా, రష్యా ప్రాథమిక విజ్ఞాన శాస్త్రాలు, ముఖ్యంగా ఫిజిక్స్, మ్యాథమెటిక్స్ మరియు మెటలర్జీలలో ఇప్పటికీ బలమైన పునాదులు కలిగి ఉంది. రష్యా ప్రభుత్వం మిలిటరీ ఆర్ అండ్ డి కి అధిక నిధులు కేటాయిస్తుంది, దీని ఫలితంగా హైపర్సోనిక్ ఆయుధాలు, అత్యాధునిక క్షిపణి వ్యవస్థలు మరియు సైబర్ వార్ఫేర్ సామర్థ్యాలలో గణనీయమైన పురోగతిని సాధించింది.

అంతేకాకుండా, రష్యా అంతరిక్ష సాంకేతికత ఆర్ అండ్ డి పై దృష్టి సారిస్తుంది. అయితే, చైనా లేదా అమెరికాతో పోలిస్తే, రష్యాలో ప్రైవేట్ రంగ ఆర్ అండ్ డి పెట్టుబడులు మరియు వినియోగదారుల సాంకేతికత ఆవిష్కరణలు తక్కువగా ఉన్నాయి. అయినప్పటికీ, ప్రభుత్వం అధునాతన పరిశోధనా సంస్థల నెట్వర్క్ను నిర్వహిస్తూ, కీలకమైన వ్యూహాత్మక ప్రాంతాలలో సాంకేతిక స్వయం సమృద్ధిని కాపాడుకోవడానికి కృషి చేస్తోంది. ముఖ్యంగా రష్యా న్యూక్లియర్ టెక్నాలజీ ఆర్ అండ్ డి లో ఇప్పటికీ అగ్రగామిగా ఉంది. ఈ మూడు దేశాల వ్యూహాలను పరిశీలిస్తే, ఆర్ అండ్ డి విజయానికి భారీ పెట్టుబడులు, ప్రతిభావంతుల ఆకర్షణ, మరియు స్పష్టమైన దీర్ఘకాలిక లక్ష్యాలు ఎంత ముఖ్యమో స్పష్టమవుతుంది.

**భారత్ నేర్చుకోవాల్సిన పాఠాలు** పరిశోధన మరియు అభివృద్ధి రంగంలో అమెరికా, చైనా, రష్యా దేశాలు అనుసరిస్తున్న వ్యూహాలు, భారతదేశానికి ఒక స్పష్టమైన మార్గాన్ని చూపిస్తున్నాయి. లక్ష కోట్ల రూపాయల ఆర్ డి ఐ పథకం వంటి గొప్ప ప్రారంభాలను విజయవంతం చేయాలంటే, మనం ఈ అగ్రదేశాల నుంచి ముఖ్యమైన పాఠాలను నేర్చుకోవాలి. కేవలం నిధులను ప్రకటించడం మాత్రమే కాదు, వాటిని ఎలా వినియోగించాలి, ప్రతిభను ఎలా పెంచి పోషించాలో తెలుసుకోవడం అత్యవసరం.

**ప్రభుత్వ పెట్టుబడితో స్థిరత్వం, దీర్ఘకాలిక దృష్టి బీ** అమెరికా మరియు చైనా ఆర్ అండ్ డి కి స్థిరంగా, భారీగా నిధులు కేటాయిస్తాయి. చైనా తన జిడిపి లో ఆర్ అండ్ డి వాటాను పెంచాలని స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించుకుంది. దీనికి విరుద్ధంగా, భారతదేశం ఆర్ అండ్ డి పై చేస్తున్న ఖర్చు చాలా తక్కువగా ఉంది. అగ్రరాజ్యాల మాదిరిగా, భారతదేశం కూడా ఆర్ అండ్ డి పెట్టుబడులను తక్షణమే పెంచాలి. ఒక లక్ష కోట్ల ఆర్ డి ఐ నిధి ఒక అద్భుతమైన ప్రారంభం అయినప్పటికీ, ఇది కేవలం ఒక్కసారి చేసే పెట్టుబడిలా కాకుండా, దీర్ఘకాలిక జాతీయ వ్యూహంలో భాగం కావాలి. సెమీకండక్టర్లు, ఏఐ వంటి కీలక రంగాలలో వచ్చే పదేళ్లకు స్థిరమైన నిధుల హామీ ఇవ్వడం ద్వారానే పరిశోధకులు పెద్ద లక్ష్యాలపై దృష్టి పెట్టగలుగుతారు.

**ప్రాథమిక పరిశోధనకు ప్రోత్సాహం :** అమెరికాలో దర్పా మరియు రష్యాలో ప్రాథమిక విజ్ఞాన శాస్త్రాలపై పెట్టుబడులు, తక్షణ వాణిజ్య ప్రయోజనం లేకపోయినా, భవిష్యత్తు సాంకేతికతకు మూలమవుతాయి. ఉదాహరణకు, అమెరికా ఇంటర్నెట్ లేదా జీపీఎస్ టెక్నాలజీలపై పరిశోధన ప్రారంభించినప్పుడు, అది వాణిజ్యపరంగా ఎంత పెద్ద విజయం సాధిస్తుందో ఎవరూ ఊహించలేదు. భారతదేశం కూడా అటువంటి రిస్క్ ఉన్న, దీర్ఘకాలిక ప్రాథమిక పరిశోధనలకు నిధులు కేటాయించేందుకు ఒక ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేయాలి. అప్పుడే మన శాస్త్రవేత్తలు ప్రపంచాన్ని మార్చే ఆవిష్కరణలను సృష్టించగలుగుతారు.

(మిగతాఆరేపటి సంచికలో)

# సామాజిక సేవ నుంచి సచివుడిగా వాసంశెట్టి



- చంద్రన్నదళంలో సుశిక్షితుడైన సైనికుడు
- లోకేష్ యువగళంలో శ్రామికుడు
- సామాన్య కార్యకర్త నుంచి అమాత్యునిగా ఎదిగిన సుభాష్
- వరుసలు కలుపుకొని కుటుంబ సభ్యుడిగా మెలిగి అన్యోన్యత ఆయన సొంతం
- రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలకు అభిమాన ధనుడు

అనంతాత్మకులకొండబాబు
9494408878

యువనేత నారా లోకేష్ యువగళంలో ఆయనొక శ్రామికుడు.. చంద్రన్నదళంలో ఆయన సుశిక్షితుడైన సైనికుడు..తెలుగు రాష్ట్రాల్లోని శెట్టిబలిజ సామాజిక వర్గానికి ఆయనే పెద్దన్న ..సామాజిక కార్యకర్త నుంచి సచివుడి స్థాయికి ఎదిగిన వ్యక్తి. ఇంతకీ ఆయనెవరంటే రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ . సామాన్య కార్యకర్త నుంచి అమాత్యునిగా ఎదిగిన సుభాష్ జీవన ప్రస్థానం చూస్తే ఔ రా అనిపిస్తుంది.. ఒక్కడిగా ప్రారంభమైన ఆయన జీవితం.. లక్షలాది మంది అభిమానులను తన వెంట నడిచే స్థాయికి చేరింది. అంతేకాదు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనాలకు కేంద్ర బిందువుగా మారారు.రంతరం ప్రజాసేవలో ప్రజలకు అందు బాటులో ఉంటూ ఎక్కడ నిస్వార్థంగా సేవలు అందించడంలో ఆయనకు ఆయనే సాటి...ఆయనకు లేరెవ్వరు పోటీ.. తనవద్దకు వచ్చిన ప్రజలను "అన్న,తమ్ముడు, అక్క, చెల్లెమ్మ" అని వరుసలు కలుపుకొని కుటుంబ సభ్యుడిగా మెలిగి అన్యోన్యంగా కష్ట సుఖాలు తెలుసుకొని మంత్రిగా కాకుండా ఒక సాధారణ వ్యక్తిగా ప్రజలతో మమేకమయ్యే గొప్ప మనసు న్న వ్యక్తి వాసంశెట్టి సుభాష్ .తెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తలకే కాదు, శెట్టి బలిజ సామాజిక వర్గంలోని ప్రతి ఒక్కరికి వాసంశెట్టి సుభాష్ పేరు వింటే ధైర్యం.. కొండంత అండ.రామచంద్రపురం నియోజకవర్గం ప్రజలకే పరిమితం కాలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలకు అభిమానులకు, ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన శెట్టి బలిజలకు 24 గంటలు అందు బాటులో ఉండటమనేది ఆయన నైజం. ఏ సమయంలో ఫోను చేసినా.. తన వద్దకు నేరుగా వచ్చినప్పటికీ ఎంత ముఖ్యమైన పనిలో ఉన్నా కానీ వారి సమస్యలను విని వెంటనే వారి సమస్యను పరిష్కరించి వారి కళ్ళల్లో సంతోషం చూసిన తర్వాతే వారిని పంపిస్తారే తప్ప ఎట్టి పరిస్థితుల్లో ప్రజల సమస్యలు పరిష్కరించకుండా ఉన్న రోజే ఆయన డిక్షనరీలో లేదు.వందమందిలో ఉన్నా, నాయకులను కార్యకర్తలను అభిమానులను గుర్తించి పేరు పెట్టి పిలిచి భుజంపై చేయి వేసి పలకరించే మనసున్న నాయకుడు వాసంశెట్టి సుభాష్ .విద్యార్థి దశ నుంచే రాజకీయాల పట్ల ఆసక్తి కనపర్చే సుభాష్ ప్రజల పక్షాన నిలుస్తూ ప్రత్యర్థుల గుండెల్లో రైళ్ళు పరిగెత్తించగల సత్తా ఉన్న విజనరీ మంత్రిగా వాసంశెట్టి సుభాష్ కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఉన్నతపాఠశాల, కళాశాల విద్యనభ్యసించే సమయంలోనే విద్యార్థుల సమస్యలపై నాటి నుంచే ఆయన గళం విప్పడం ప్రారంభించారు. సమస్యలపై పోరాటం చేయడం నాటి నుండి నేటి వరకు ఆయన కున్న అలవాటు. ఏలూరు సిఆర్ ఆర్ న్యాయ కళాశాలలో న్యాయశాస్త్ర విద్యనభ్య సించే సమయంలో ఆయనకు తోటి విద్యార్థుల్లో క్రేజ్ చాలా ఎక్కువగా ఉండేది.

అదే ఉత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చిన ఆయన చంద్రబాబు నాయుడు, లోకేష్ ,పవన్ కళ్యాణ్ ల ఆశీస్సులతో తొలి సారిగా ఎమ్మెల్యేగా గెలుపొందారు. అంతే కాదు చిన్న వయస్సులోనే చంద్రబాబు మంత్రి వర్గంలో కార్మికశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.ఎందరో హేమాహేమీలు ఉన్నప్పటికీ వారిని కాదని యువకుడైన సుభాష్ కు మంత్రిగా అవకాశం కల్పించడం అప్పట్లో రాజకీయ సంచలనానికి నాంది అయింది. వయస్సులో చిన్న అయినప్పటికీ రాజకీయపరిస్థితుల పట్ల పూర్తి అవగాహన ఉండడం సుభాష్ కు ప్లస్ పాయింట్ అయింది. తన రాజకీయ అనుభవంతో కార్మిక శాఖ మంత్రిగా తన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ ఆ శాఖ పనితీరును మెరుగుపర్చి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసలను సైతం అందుకున్నారు. ప్రస్తుతం కార్మికశాఖలో వాసంశెట్టి సుభాష్ మార్కు స్పష్టంగా కనిపిస్తున్నది.

జన్మతః వాసంశెట్టి కుటుంబానికి సేవా గుణంలో ఒక విశిష్ట స్థానం ఉంది. సేవా గుణాన్ని తన తాత, తండ్రి నుంచి మంత్రి సుభాష్ వారసత్వంగా స్వీకరించారు.వారి బాటలోనే నడుస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తనదైన శైలిలో సేవా కార్యక్రమాలు భారీ ఎత్తున నిర్వహించారు. సామాజికసేవే నేడు ఆయనను సచివుడి (రాష్ట్ర మంత్రి)స్థాయికి చేర్చింది. కష్టాల్లో ఉన్నాను అన్న అని ఎవరైనా వస్తే నీకు నేనున్నానని భరోసా ఇవ్వడమే కాక ఆర్థికంగా చేయూత అందించడం వాసంశెట్టి సుభాష్ కు ఉన్న ప్రజలకు చేసిన నిస్వార్థ సేవలు.. ఆశీర్వచనాలై... అమాత్యునిగా చంద్రబాబు క్యాబినెట్లో స్థానం లభించిందనడంలో అతిశయోక్తి లేదనే చెప్పాలి. అటుసమాజానికి,ఇటు ప్రజలకు సేవ చేసే నాయకులకు తగిన గుర్తింపు లభిస్తుంది అనడానికి మంత్రి సుభాష్ నే ఒక చక్కని ఉదాహరణ. శెట్టి బలిజ జాతి పితామహుడు స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాల మేరకు ఇతర జాతులను గౌరవిస్తూనే.. తన సామాజిక వర్గానికి వాసంశెట్టి సుభాష్ పెద్ద దిక్కుగా ఉన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని శెట్టిబలిజలకు ఏ సమస్య వచ్చిన వారిని ఆదుకోవడం లో సుభాష్ ముందు ఉంటారు. ఆయా రాజకీయపార్టీల్లో ఉండే శెట్టి బలిజలంతా ఒకటి గా ఉండడం అనేది చాలా కష్టం. కానిఅందరిని ఒక త్రాటిపైకి తీసుకురావడమనేది వాసంశెట్టి సుభాష్ కే సాధ్యమైంది. ఎవరి రాజకీయ అభిప్రాయాలు వారివి కాని సామాజిక పరంగా మనమంతా ఒకే కుటుంబం అని సుభాష్ ఇచ్చిన నినాదం ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకర్షించింది. అందుకే ఆయన సారధ్యంలో ప్రతి ఏటా జరిగే శెట్టి బలిజ కార్తీక వన సమారాధనకు పార్టీలకు అతీతంగా లక్షలాది మంది శెట్టిబలిజలు తరలిరావడం విశేషంగా చెప్పాలి. శెట్టిబలిజ జాతి ఐక్యత కోసం కార్తీక వన సమారాధన పేరిట ఆత్మీయ కలయిక సమావేశం నిర్వహించడం మంత్రి వాసంశెట్టి సుభాష్ కే సాధ్యమైంది. 2024 లో అమలాపురంలో నిర్వహించిన శెట్టిబలిజల ఆత్మీయ కలయికకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని శెట్టి బలిజలందరూ తరలి రావాలని మంత్రి సుభాష్ ఇచ్చిన ఒక్క పిలుపుతో.. సుమారు లక్షా 50 వేల మందికి పైగా శెట్టిబలిజ కులస్తులు పార్టీలకు అతీతంగా హాజరవడం చరిత్రలో ఇదొక మైలురాయి. అదే స్ఫూర్తితో ఈ ఏడాది నవంబర్ 16న మళ్లీ అమలాపురంలో కార్తీక వన సమారాధన నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ వన సమారాధనకు రెండు లక్షలకు పైగా శెట్టిబలిజలు హాజరవుతారని అంచనా.మంత్రి సుభాష్ స్వయంగా దగ్గర ఉండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. మరో సారి శెట్టిబలిజల ఐక్యతను చాటేందుకు సిద్దమవుతున్నారు.

వాసంశెట్టి సుభాష్ శెట్టిబలిజల ఆణి ముత్యం అని ప్రశంసించేది ఎవరో కాదు. ప్రత్యర్ధి పార్టీలో ఉన్న శెట్టిబలిజలు. రాజకీయాలు వేరు సామాజికవర్గ సమీకరణాలు వేరు అన్న భావన కలిగించడంలో సుభాష్ సఫలీకృతమయ్యారు. అందుకే ఆయనంటే అన్ని పార్టీల్లో ఉండే ఈ సామాజిక వర్గం వారికి సుభాష్ అంటే అత్యంత గౌరవం. తన మనస్సుల్లోని మాటను సుభాష్ నిర్మోహమాటంగా చెబుతారు. రాజకీయంగా మీరు నన్ను విమర్శించండి నేను మీ పార్టీ అధినాయ కులను విమర్శిస్తాను కానీ మన సామాజికవర్గం విషయానికి వచ్చే సరికి మనందరిది వసుధైక కుటుంబం. అనిచెప్పి అందరి మనసులను సుభాష్ దోచుకున్నారు. వైసీపీ పార్టీలోని శెట్టిబలిజ నాయకులే మంత్రి సుభాష్ ను ప్రశంసించడం విశేషంగా పేర్కొన వచ్చు.శెట్టిబలిజ జాతి ఆణిముత్యం మా సుభాష్ అంటూ కీర్తించడం.. మంత్రి సుభాష్ సంపాదించుకున్న మంచి పేరు ప్రఖ్యాతలకు తార్కాణం. అయితే రాజకీయాలకు అతీతంగా జరిగే ఈ వన సమారాధన జాతి ఐక్యత కోసమేనని సుభాష్ చెబుతున్నారు

అన్ని వర్గాల ప్రజల అభివృద్ధిని కోరుకునే మంత్రి సుభాష్.. తన సామాజిక వర్గంలో పేదరికంతో అల్లాడుతున్న వారికి చేయూత నిచ్చేందుకు శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్ ( ఎస్ ఏ ఎఫ్) స్థాపించారు. నిరుపేదలు, చదువుకు దూరమైన వారిని, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి చేయూతనందించేందుకు ఎస్ ఏ ఎఫ్ ఏర్పాటు చేశారు. తమకులస్తులు రాజకీయంగా, సామాజికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందాలనేది ఆయన ఏకైకలక్ష్యం. ఎస్ ఎ ఎఫ్ కార్యకలాపాల కోసం.. తన వ్యక్తిగత నిధుల నుంచి కోటి రూపాయల విరాళాన్ని అందించి తన సామాజిక వర్గం పట్ల తనకున్న అభిమానాన్ని సుభాష్ చాటారు. ఎస్ ఏ ఎఫ్ సేవలను నిర్వహించేందుకు ఒక కమిటీని నియమించారు. ఆ కమిటీ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

స్వార్థ రాజకీయాలతో.. రక్తసంబంధీకులను కూడా పట్టించుకోని ప్రస్తుత సమాజంలో కులాలకు, పార్టీలకు అతీతంగా మంత్రి సుభాష్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శంగా నిలు న్నాయి. ఈ లోకంలో సంపాదించి మనవెంట తీసుకుపోయేదేమీ లేదు.. బ్రతికి ఉన్న్ కాలమైనా.. పదిమందికి సేవ చేస్తూ వారి మదిలో చిరకాలం గుర్తుండి పోవాలి అనే మంచి మనస్తత్వం ఆయన సొంతం. ప్రభుత్వ పరంగానే కాకుండా తన తండ్రి వాసంశెట్టి సత్యం పేరున ఫౌండేషన్ స్థాపించి నిస్వార్థ సేవలు అందిస్తున్నారు. నిరుద్యోగులకు జాబ్ మేళాలు, మహిళలకు వృత్తి విద్య, కుట్టు మిషన్, బ్యూటీషియన్, ఎంబ్రా యిడరీ, జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణలు ఇస్తూ స్వయం ఉపాధి కల్పిస్తున్నారు. నిరు పేదల కోసం రోడ్ల వెంబడి చిరు వ్యాపారాలు చేసుకునేందుకు బడ్డీ కొట్టులు తయారు చేయించి ఉచితంగా ఇస్తున్నారు తన రాజకీయ జీవితానికి దోహద పడిన శెట్టిబలిజ కులం పట్ల, జాతి సంగీ యులు పట్ల సానుకూల దృక్పథంతో ముందు కెళుతున్న మంత్రి సుభాష్ ఇటీ వల చేసిన వ్యాఖ్యలు వివాదస్పదమయ్యాయి. ఆయన చేసిన వ్యాఖ్యాలను చిలవలు పలవలు చేస్తూ కొందరువక్ర భాష్యం చేశారు. అయినగాని వాటిని పట్టించు కోకుండా తనదైన శైలిలో ముందుకువెళ్తునారు సుభాష్ . అన్ని రాజకీయ పార్టీల్లోని అనేక సామాజిక వర్గాలు కార్తీక వన సమారాధన పేరిట కలు స్తూనే ఉన్నాయి. కాని శెట్టి బలిజ కులస్తులు సామారాధన కార్యక్రమం పేరుతో రాజకీయాలకు అతీతంగా ఒకటి కావడం కొందరికి రుచించలేదు. బలీయమైన సామాజిక వర్గంగా ముద్ర పడిన శెట్టి బలిజలంతా ఒకటైతే తమ రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారుతుందనే భయంతోనే రాద్ధాంతానికి తెరతీశారని అర్థమవుతోంది. ఇప్పటికే యువ మంత్రి రాజకీయంగా దూసుకెళ్ళడం కూడ వారికి మింగుడుపడడంలేదు. అందుకే వారు రాజకీయ దుష్ప్రచారానికి తెరతీశారనేది శెట్టి బలిజల వాదన.మంత్రి సుభాష్ కు ఆయన కుటుంబ సభ్యులు తండ్రి వాసంశెట్టి సత్యం, సహోదరి శ్రీ సత్య లు అనునిత్యం చేదోడు వాదోడుగా ఉండి సహకరిస్తున్నారు. యువ మంత్రి సుభాష్ ఆశయాలు.. సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతం కావాలని ఆశిద్దాం.

# జుబ్లీ హిల్స్ ఖేల్ మే ముస్లిం ఓటు కిదర్?

జుబ్లీహిల్స్ఉపఎన్నిక ఇప్పుడుఅధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్కు మధ్య జరుగుతున్న ప్రతిష్ఠాత్మక ప్రజాభిప్రాయ సేకరణ. పోరాటంలో అసలైన 'బాస్' ముస్లిం మైనారిటీలే.. నియోజకవర్గంలో సుమారు లక్ష మందికి పైగా మైనారిటీ ఓటర్లు ఉన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న నమ్మకానికి, రేవంత్ రెడ్డి నాయకత్వానికి ఈ ఉపఎన్నిక ఒక తీవ్రమైన 'పరీక్ష'గా మారింది. ఒకవేళ కాంగ్రెస్ ఇక్కడ ఓడిపోతే, అదిప్రభుత్వ వైఫల్యానికి 'ధ్రువీకరణ' అవుతుందని, పార్టీలోని అంతర్గత శక్తులు తిరుగుబాటు చేసేందుకు దారి తీస్తుందని ముఖ్యమంత్రి వర్గం ఆందోళన చెందుతోంది. 'నాయక్' కాంగ్రెస్ పట్టు నిలుపుకుంటదా, పాత 'బాద్షా బీఆర్ఎస్కు మద్దతిస్తరా, అనేది అత్యంత కీలకం.

**ముస్లిం ఓటుపై రెండు పార్టీల ఆశలు! :** జుబ్లీ హిల్స్ శాసనసభ నియోజకవర్గంలో గెలుపోటములను నిర్ణయించే కీలక శక్తి ముస్లిం మైనారిటీ ఓటర్లే. బోరబండ, రహమత్నగర్, యూసుఫ్గూడ, షేక్పేట, ఎర్రగడ్డ వంటి ప్రాంతాలలో ముస్లిం ఓటర్ల సంఖ్యా బలం గణనీయంగా ఉండడం వల్లనే, నియోజకవర్గం పాతబస్తీ వెలుపల మైనారిటీ ఓటు నిర్ణయాత్మకంగా ఉండే ఏకైక స్థానంగా పరిగణించబడుతుంది. నియోజకవర్గంలోని సుమారు 3.99 లక్షల మంది ఓటర్లలో లక్ష మందికి పైగా మైనారిటీ వర్గానికి చెందిన వారున్నారు. ఈ ఓటర్లు మొత్తం ఓట్లలో దాదాపు 30 శాతం కలిగి ఉండటం విశేషం. మైనారిటీ ఓటర్ల ఏకాభిప్రాయమే అభ్యర్థి గెలుపోటములను ప్రభావితం చేస్తుందని స్పష్టమవుతోంది. అందుకే రెండు పార్టీలు తమ ప్రచారంలో మైనారిటీలను మెప్పించడానికి నానా తంటాలు పడుతున్నాయి.

**సానుభూతి వర్సెస్ యువ ఉత్సాహం..** ఈ పోరాటంలో పోటీపడుతున్న ప్రధాన అభ్యర్థుల బలాబలాల్లో స్పష్టమైన తేడా కనిపిస్తోంది. బీఆర్ఎస్ తరఫున దివంగత ఎమ్మెల్యే సతీమణి మాగంటి సునీత పోటీ చేస్తున్నారు. ఆమెకు ప్రధాన బలం 'సానుభూతి'. ఆమెకు ప్రత్యక్ష రాజకీయ అనుభవం తక్కువ ఉన్నప్పటికీ, బీఆర్ఎస్ 'పాత పునాది' దివంగత నేత చేసిన పనుల 'ఉపకారం' పై ఆధారపడ్డారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ స్థానికంగా బలమైన నాయకుడు. ఆయనకు 'యువ ఉత్సాహం' ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుండి నేరుగా మద్దతు లభించింది. స్థానికంగా బీఆర్ఎస్కు ఉన్న బలమైన 'కార్యకర్తల బలం' ను, సానుభూతిని అధిగమించడం నవీన్ యాదవ్కు చాలా కష్టం.

**మజ్లిస్ మౌనం వెనుక అసలు కథ!** మజ్లిస్ అధ్యక్షుడు ఒవైసీ ఉపఎన్నికను 'స్నేహపూర్వక పోరాటం'గా చూస్తున్నట్లు కనిపిస్తోంది. బీఆర్ఎస్కు గతంలో మజ్లిస్ 'సూచన' ఉండేది. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మజ్లిస్ భవిష్యత్ రాజకీయాల కోసం జాగ్రత్తగా అడుగులు వేస్తోంది. ఆ ఓటర్ల 'హక్కు' ఎటువైపు పోతుందోనని రెండు పార్టీలూ ఆందోళన చెందుతున్నారు. ముఖ్యమంత్రి పడుతున్న ఆందోళన వెనుక ఉన్న రహస్యం ఏమిటి, మంత్రుల అసంతృప్తి వెనుక అసలు కథ ఏమిటి, అంటే, ముఖ్యమంత్రి ఈ ఎన్నికపై ఇంతగా 'ఆందోళన' పడటానికి ప్రధాన కారణం, పార్టీలో ఉన్న అంతర్గత 'సంఘర్షణ'. కాంగ్రెస్ మంత్రుల్లో కొంతమంది, రేవంత్ రెడ్డి 'తగ్గాలంటే' కాంగ్రెస్ ఓడిపోవాలని కోరుకుంటున్నారనే ప్రచారం జోరుగా వినబడుతుంది.

**ప్రచారాస్త్రాలు.** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల 'ఇళ్లు' కూల్చివేస్తోందంటూ 'బుల్డోజర్' రాజకీయాలను ప్రధాన అస్త్రంగా వాడుతున్నారు. ఇది పేదలకు 'మోసం' అని ప్రచారం చేస్తున్నారు. ఉపఎన్నికలో ఓటమి ఎదురైతే, ఇప్పటిదాకా మౌనంగా ఉన్న మంత్రులు, శాసనసభ్యులు రేవంత్ రెడ్డి పరిపాలనపై బహిరంగంగా మాట్లాడే అవకాశం ఉంది. అందుకే ఎన్నికల నియమావళిని కూడా పట్టించుకోకుండా, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో రోడ్షోలు, ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించడం ద్వారా 'గెలుపు లక్ష్యం' పట్ల నిబద్ధతను చాటుకున్నారు.

**ప్రజల 'తీర్పు' దేనిపై?:** జుబ్లీ హిల్స్ ఫలితం ఏ పార్టీకి అనుకూలంగా వచ్చినా, అది తెలంగాణ రాజకీయాలకు ఒక 'ముఖ్యమైన వార్త' అవుతుంది. నిరుపేదలైన మైనారిటీలకు ప్రభుత్వం ఇచ్చిన 'ఆరు హామీల'కు మొగ్గు చూపొచ్చు. మరోవైపు, 'బుల్డోజర్' భయం, మజ్లిస్తో ఉన్నపాత పరిచయాలు బీఆర్ఎస్కు బలం చేకూర్చవచ్చు. నవంబర్ 11న ఓటరు 'తీర్పు' ఏంటో తేలిపోతుంది. జుబ్లీ హిల్స్ పోరాటంలోఅసలు 'నిర్ణేత' ఎవరో తెలుస్తుంది. ఓటమిఎదురైతే రేవంత్ రెడ్డికి తన పాలనను సరిదిద్దుకునే అవకాశం ఉంటుందని కొందరు భావిస్తున్నా, అంతర్గత కలహాలు తీవ్రమవుతాయని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

# క్వాలిజీల్ హైదరాబాదు లో వింటర్ సిఎస్ఆర్ కార్యక్రమం

హైదరాబాదులో ఆదర్శ ఆర్ఫనేజ్ హోమ్‌లో క్వాలిజీల్, నిర్మాణ్ సంస్థతో కలిసి వింటర్ %జూ=% కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో అనాథ పిల్లలకు చల్లని కాలంలో ఉపయోగపడే రుమాల్లు మరియు స్వెటర్లను అందజేశారు, సమాజంపై సంస్థ యొక్క సహకారం మరియు చిన్న జీవితాల పట్ల ఆరాధనను మరోసారి ప్రదర్శిస్తూ. ఈ కార్యక్రమంలో నెప్ట్యూన్ టెక్నాలజీస్ డైరెక్టర్ షినాన్ కాస్సం ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. క్వాలిజీల్ మరియు నిర్మాణ్ సంస్థ టీమ్, స్వచ్ఛందులు కలిసి పిల్లలకు ఉష్ణత మరియు సంతోషాన్ని విస్తరించారు.

కార్యక్రమం ద్వారా పిల్లలతో సమయం గడపడం ఎంతో ఆనందానందంగా ఉందని షినాన్ కాస్సం చెప్పారు. చిన్న ఇచ్చిన సహాయం కూడా ప్రేమ, ఉష్ణత మరియు నవ్వులను ప్రసారం చేయగలదని, స్ఫూర్తిదాయకమైన సామాజిక కృషిలో భాగస్వామ్యం అవడం గర్వంగా ఉందని అన్నారు. క్వాలిజీల్ మరియు నిర్మాణ్ సంస్థలను ప్రోత్సహిస్తూ, సమాజానికి తిరిగి ఇవ్వడం ముఖ్యతను గుర్తుచేశారు. ఈ సిఎస్ఆర్ కార్యక్రమం క్వాలిజీల్ వృద్ధి ప్రస్థానంలో కీలక సందర్భంలో జరిగింది. అమెరికాలో కేంద్రంగా, హైదరాబాదులో మూడు గ్లోబల్ కెపబిలిటీ సెంటర్స్ కలిగిన సంస్థ, ఫార్చ్యూన్ 500 కంపెనీల సహకారంతో సామాజిక, డిజిటల్ మరియు విద్యా మార్పులను కొనసాగిస్తూ ఉన్నది. కార్యక్రమంలో ఇంటరాక్టివ్ సెషన్లు, ప్రతిభ ప్రదర్శనలు, ఆటలు మరియు హృదయపూర్వక సంభాషణలు జరిగాయి, స్వచ్ఛందుల అనుభవాలను పంచుకునే సమయం కూడా ఏర్పడింది. క్వాలిజీల్ వ్యవస్థాపకుడు మధు మూర్తి రోనాంకి తెలిపినట్లుగా, సమాజంతో కలిసి సంస్థ ఎదుగుదల సాధిస్తుందని, పిల్లల ఆశయ మరియు ధైర్యం స్ఫూర్తిదాయకమని చెప్పారు. సమూహ కృషి ద్వారా ఒకపాదం చొప్పున పాజిటివ్ మార్పును



సృష్టించాలనే లక్ష్యంతో సిఎస్ఆర్ కార్యక్రమం కొనసాగనుంది. మహిళా కేంద్రిత పని విధానం, విద్యా మరియు సామాజిక అభివృద్ధి ఫోకస్‌తో, క్వాలిజీల్ 2028లో యుఎస్$130M సంస్థగా ఎదగడానికి సామాజిక బాధ్యతపై దృష్టి పెట్టి ప్రగతి సాధిస్తోంది.

## మహీంద్రా అండ్ మహీంద్రా బలమైన రెండవ త్రైమాసిక ఫలితాలు



మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ 2025-26 ఆర్థిక సంవత్సర ద్వితీయ త్రైమాసికంలో బలమైన ఫలితాలు సాధించింది. సమిష్టి ఆదాయం ₹46,106 కోట్లు సాధించి 22% వృద్ధి సాధించగా, సమిష్టి లాభం ₹3,673 కోట్లు నమోదు అయింది, ఇది గత సంవత్సరం కంటే 28% పెరిగింది. ఆటో విభాగం 13% వృద్ధితో 2.62 లక్షల వాహనాలు విక్రయించగా, యుటిలిటీ వాహనాల్లో 25.7% మార్కెట్ వాటా సాధించింది. వ్యవసాయ విభాగం 43% మార్కెట్ వాటాతో చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరి, లాభదాయకతలో 48% పెరుగుదల చూపింది. సేవా విభాగంలో మహీంద్రా ఫైనాన్స్ 45% లాభ వృద్ధి సాధించగా, టెక్ మహీంద్రా 12.1% ఈబిట్ మార్జిన్ సాధించింది. లైఫ్‌స్పేసెస్, లాజిస్టిక్స్, క్లబ్ మహీంద్రా వంటి ఇతర వ్యాపారాలు కూడా స్థిరమైన పురోగతి సాధించాయి. సంస్థ మొత్తం రాబడి మరియు లాభాలు పెరగడంతో పెట్టుబడిదారుల విలువను పెంపొందించడానికి దృఢమైన ఆర్థిక స్థితి కొనసాగుతోంది.

## భారత జెన్‌జె వృత్తి ప్రాధాన్యతల్లో కొత్త మార్పుల వెల్లడి



రాండ్స్టాడ్ ఇండియా విడుదల చేసిన "ది జెన్‌జె వర్క్‌ప్లేస్ బ్లూప్రింట్" నివేదిక ప్రకారం, భారతదేశంలో జెన్‌జె తరం సంప్రదాయ స్థిర ఉద్యోగాల కంటే జీతం, స్వేచ్ఛ, ఉద్దేశ్యాన్ని కలిపిన వృత్తి మార్గాలను ఎక్కువగా కోరుకుంటోంది. కేవలం 16% మాత్రమే పూర్తి స్థాయి ఉద్యోగాన్ని మాత్రమే కోరుకుంటే, 43% మంది సైడ్ హస్టిల్‌తో కూడిన ఫుల్‌టైమ్ పనిని ఇష్టపడుతున్నారు. సుమారు 38% మంది ఒక సంవత్సరం లోపే ఉద్యోగం మార్పులని భావిస్తున్నారు. జీతం (29%), స్థల స్వేచ్ఛ (23%), మరియు పని సమయ స్వేచ్ఛ (15%) ప్రధాన ప్రాధాన్యాలుగా నిలిచాయి. మంచి జీతం, పని-వ్యక్తిగత సమతుల్యత, మరియు సౌకర్యవంతమైన విధానాలు ఉద్యోగ నిలుపుదలలో కీలకం. 82% మంది కృత్రిమ మేధస్సు తమ పనిని ఆధారపడుతుందని చూపుతుండగా, 44% దీని భవిష్యత్ ప్రభావంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 52% మంది ఏఐ సాధనాల ద్వారా నేర్చుకుంటున్నారు. సంస్థల నుండి జెన్‌జెకు కావలసింది వృద్ధి, నేర్చుకునే అవకాశాలు, మరియు సమతుల్య జీవనశైలి. రాండ్స్టాడ్ నాయకులు చెబుతున్నదేమిటంటే, ఈ కొత్త తరానికి సరిపోయే విధంగా సంస్థలు సౌలభ్యమైన, నేర్చుకునే, మరియు సాంకేతిక దృష్టితో కూడిన విధానాలు అవలంబిస్తే మాత్రమే భవిష్యత్తు ప్రతిభను ఆకర్షించగలవు.

## పేటీఎం-గ్రాక్ భాగస్వామ్యం రియల్‌టైమ్ ఏఐ శక్తివంతం చేస్తుంది

groq | Paytm

పేటీఎం (వన్97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్) అమెరికా ఆధారిత గ్రాక్ సంస్థతో భాగస్వామ్యం చేసుకుని, రియల్‌టైమ్ కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతికతను తన చెల్లింపులు మరియు ఆర్థిక సేవల ప్లాట్‌ఫారమ్‌లో ప్రవేశపెట్టింది. గ్రాక్ యొక్క ప్రత్యేకంగా రూపొందించబడిన ఎల్‌పియు (లాంగ్వేజ్ ప్రాసెసింగ్ యూనిట్) టెక్నాలజీ ద్వారా సంప్రదాయ జీపియు ఆధారిత వ్యవస్థల కంటే వేగవంతమైన, తక్కువ ఖర్చుతో కూడిన ఏఐ విశ్లేషణ సాధ్యమవుతుంది. దీని ద్వారా పేటీఎం డేటా ఆధారిత నిర్ణయాలు, మోసపూరిత లావాదేవీల గుర్తింపు, రిస్క్ మోడలింగ్, మరియు వినియోగదారుల అనుభవాలను మరింత తెలివైనవిగా మార్చుకోనుంది. పేటీఎం ఛీఫ్ బిజినెస్ ఆఫీసర్ నరేంద్ర సింగ్ యాదవ్ ఈ భాగస్వామ్యం పేటీఎం యొక్క సాంకేతిక బలాన్ని మరింత పెంచుతుందని పేర్కొన్నారు. గ్రాక్ ఆసియా-%పసిఫిక్ జనరల్ మేనేజర్ స్కాట్ ఆల్బిన్ మాట్లాడుతూ, పేటీఎం వంటి సంస్థతో భాగస్వామ్యం ద్వారా ఏఐను విస్తృత ప్రజల ఉపయోగానికి అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ భాగస్వామ్యం భారత డిజిటల్ చెల్లింపు రంగంలో నూతన సాంకేతిక పరిణామాలకు దారి తీసే ముఖ్యమైన అడుగుగా పరిగణించబడుతోంది.

## ఏబీడీ రెండవ త్రైమాసికంలో బలమైన లాభ వృద్ధి నమోదు



అలైడ్ బ్లెండర్స్ అండ్ డిస్టిలర్స్ లిమిటెడ్ (ఎబిడి) 2025-26 ఆర్థిక సంవత్సర రెండవ త్రైమాసికంలో బలమైన ప్రదర్శన చూపించింది. ఈ త్రైమాసికంలో కంపెనీ లాభం ₹63 కోట్లు నమోదు కాగా, ఇది వార్షికంగా 32.3% వృద్ధి సూచిస్తుంది. ఆపరేటింగ్ ఆదాయం ₹995 కోట్లు (14.4% పెరుగుదల) మరియు ఇబిటిడిఏ ₹130 కోట్లు (23.6% పెరుగుదల) సాధించింది. ఇది వరుసగా ఐదవ లాభదాయక త్రైమాసికం కావడం గమనార్హం. కంపెనీ ప్రీమియమ్ విభాగంలో 9 మిలియన్ కేసుల విక్రయంతో, "ప్రీమియమైజేషన్" దిశలో మెరుగైన పురోగతిసాధించింది. తెలంగాణలోని రంగాపూర్‌లో ₹115 కోట్ల వ్యయంతో పీఇటి బాటిల్ తయారీ యూనిట్ ప్రారంభించి, సరఫరా శ్రేణి సామర్థ్యాన్ని పెంచింది. ఎబిడి మాల్ట్ లగ్జరీ బ్రాండ్లు బెంగళూరు, ఢిల్లీ విమానాశ్రయ డ్యూటీ-ఫ్రీ స్టోర్లలో ప్రవేశించాయి. కంపెనీ తన ఉత్పత్తులను 30 దేశాలకు విస్తరించింది. ఫుల్‌బర్న్స్, ఫుమెరో, మరియు అర్థన్ వంటి బ్రాండ్లు అంతర్జాతీయ స్థాయిలో బహుమతులు గెలుచుకున్నాయి. స్పిరిట్జ్ కాన్సెప్ట్ 2025లో "డొమెస్టిక్ కంపెనీ ఆఫ్ ది ఇయర్" అవార్డు పొందిన ఎబిడి, భారతీయ మద్యం రంగంలో ప్రీమియమ్ పోర్ట్‌ఫోలియో మరియు స్థిరమైన వృద్ధి పట్ల తన నాయకత్వాన్ని మరోసారి నిరూపించింది.

## టాటా మోటార్స్ సియెరా బహుమతిగా మహిళా క్రికెట్ జట్టుకు




భారత మహిళల క్రికెట్ జట్టు ప్రపంచకప్ విజయం సందర్భంగా టాటా మోటార్స్ ప్యాసింజర్ వాహన విభాగం ప్రతి ఆటగాడికి త్వరలో విడుదల కాబోయే టాటా సియెరా కారు యొక్క టాప్ ఎండ్ మోడల్‌ను బహుమతిగా అందజేయనున్నది. ఈ కార్యక్రమం జట్టు ధైర్యం, కృషి, మరియు దేశ గౌరవాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేక గౌరవ సూచికగా చేపట్టబడింది. టాటా మోటార్స్ ఎండీ మరియు సీఈఓ శైలేష్ చంద్ర మాట్లాడుతూ, మహిళా జట్టు చూపిన సంకల్పం మరియు విశ్వాసం ప్రతి భారతీయుడికి ప్రేరణ అని, రెండు లెజెండ్లు ు భారత జట్టు మరియు టాటా సియెరా ు ఒకే ఆత్మను ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. నవంబర్ 25న అధికారికంగా ఆవిష్కరించబోయే సియెరా కారు శక్తివంతమైన, ఆధునిక, మరియు చారిత్రాత్మక ప్రతీకగా తిరిగి ప్రవేశించబోతోంది.

## ఐటీసీ హెూటల్స్ ప్రపంచంలో అగ్రస్థాయి స్థిరమైన సంస్థ



ఐటీసీ హెూటల్స్ లిమిటెడ్‌ను వరల్డ్ సస్టైనబుల్ ట్రావెల్ & హాస్పిటాలిటీ అవార్డ్స్ 2025లో ప్రపంచంలో అగ్రస్థాయి స్థిరమైన సంస్థగా గుర్తించారు. అంతేకాక, ప్రపంచంలో అగ్రస్థాయి స్థిరమైన ఆహార మరియు పోషణ, స్థిరమైన మార్కెటింగ్ ప్రచారం, స్థిరమైన ఉపాధి పథకం వంటి నాలుగు అవార్డులు కూడా సమకూర్చారు. ఈ అవార్డులు ఐటీసీ హెూటల్స్ 'రెస్పాన్సిబుల్ లగ్జరీ' సిద్ధాంతంలో స్థిరత్వం, ఆరోగ్యం, సమాజ సేవను ప్రతి ఆపరేషన్‌లో సమన్వయపరచిన కృషిని గుర్తిస్తూ, నెట్-పాజిటివ్ హాస్పిటాలిటీ కోసం గ్లోబల్ స్థాయిలో ప్రతిష్ఠను అందించాయి. మేనేజింగ్ డైరెక్టర్, టెక్నికల్ విభాగం మరియు డబ్ల్యుఎస్‌హెచ్‌ఏ ప్రతినిధులు ఐటీసీ విజయాన్ని ప్రశంసిస్తూ, స్థిరమైన ఆచరణ మరియు వ్యాపార విజయాలను సారూప్యతతో సాధించగలమని పేర్కొన్నారు. సి.ఓ.పి.28లో ప్రారంభమైన వి.ఎస్.టి.హెచ్.ఎ అవార్డులు వాతావరణ మార్పు, జీవవైవిధ్యం, సమాజపరిరక్షణలో గణనీయమైన కృషిని గుర్తిస్తాయి.

# మూడోరోజూ నష్టాల్లో సూచీలు..



ముంబయి: అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వం-ుసగా మూడోరోజూ నష్టాల్లో ముగిశాయి. ఉదయం భారీ నష్టాల్లో ట్రేడయిన సూచీలు.. పీఎస్‌యూ బ్యాంకుల్లో కొనుగోళ్ల మద్దతుతో ఓ దశలో లాభాల్లోకి వచ్చి మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. దీంతో వారాంతంలో సూచీలకు భారీ నష్టాలు తప్పాయి. నిఫ్టీ 25,500 దిగువన ముగిసింది.

సెన్సెక్స్ ఉదయం 83,150.15 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,311.01) నష్టాల్లో ప్రారంభమైన సూచీ.. ఇంట్రాడేలో 82,670.95 వద్ద కనిష్ఠాన్ని తాకింది. మధ్యాహ్నం తర్వాత లాభాల్లోకి వచ్చిన సూచీ 83,390.11 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 94.73 పాయింట్ల నష్టంతో 83,216.28 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 17.40 పాయింట్ల నష్టంతో 25,492.30 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.65గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో బ్లాక్‌డీల్ కారణంగా ఎయిర్‌టెల్ దాదాపు 4 శాతానికి పైగా నష్టపోయింది.

ఎయిర్‌టెల్‌లోని తన 0.8 శాతం వాటాను సింగ్‌టెల్ విక్రయించడంతో భారతీ ఎయిర్‌టెల్ షేర్లు ఒత్తిడి ఎదుర్కొన్నాయి. టెక్ మహీంద్రా, ట్రెంట్, రిలయన్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4004 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# క్వాలిజీల్ హైదరాబాదు లో వింటర్ సిఎస్ఆర్ కార్యక్రమం



హైదరాబాదులో ఆదర్శ ఆర్ఫనేజ్ హోమ్‌లో క్వాలిజీల్, నిర్మాణ్ సంస్థతో కలిసి వింటర్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో అనాథ పిల్లలకు చల్లని కాలంలో ఉపయోగపడే రుమాల్లు మరియు స్వెటర్లను అందజేశారు, సమాజంపై సంస్థ యొక్క సహకారం మరియు చిన్న జీవితాల పట్ల ఆరాధనను మరోసారి ప్రదర్శిస్తూ. ఈ కార్యక్రమంలో నెప్ట్యూన్ టెక్నాలజీస్ డైరెక్టర్ షినాన్ కాస్సం ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. క్వాలిజీల్ మరియు నిర్మాణ్ సంస్థ టీమ్, స్వచ్ఛందులు కలిసి పిల్లలకు ఉష్ణత మరియు సంతోషాన్ని విస్తరించారు.

కార్యక్రమం ద్వారా పిల్లలతో సమయం గడపడం ఎంతో ఆనందానందంగా ఉందని షినాన్ కాస్సం చెప్పారు. చిన్న ఇచ్చిన సహాయం కూడా ప్రేమ, ఉష్ణత మరియు నవ్వులను ప్రసారం చేయగలదని, స్ఫూర్తిదాయకమైన సామాజిక కృషిలో భాగస్వామ్యం అవడం గర్వంగా ఉందని అన్నారు. క్వాలిజీల్ మరియు నిర్మాణ్ సంస్థలను ప్రోత్సహిస్తూ, సమాజానికి తిరిగి ఇవ్వడం ముఖ్యతను గుర్తుచేశారు.

ఈ సిఎస్ఆర్ కార్యక్రమం క్వాలిజీల్ వృద్ధి ప్రస్థానంలో కీలక సందర్భంలో జరిగింది. అమెరికాలో కేంద్రంగా, హైదరాబాదులో మూడు గ్లోబల్ కెపబిలిటీ సెంటర్స్ కలిగిన సంస్థ, ఫార్చ్యూన్ 500 కంపెనీల సహకారంతో సామాజిక, డిజిటల్ మరియు విద్యా మార్పులను కొనసాగిస్తూ ఉన్నది. కార్యక్రమంలో ఇంటరాక్టివ్ సెషన్లు, ప్రతిభ ప్రదర్శనలు, ఆటలు మరియు హృదయపూర్వక సంభాషణలు జరిగాయి, స్వచ్ఛందుల అనుభవాలను పంచుకునే సమయం కూడా ఏర్పడింది.

క్వాలిజీల్ వ్యవస్థాపకుడు మధు మూర్తి రోనాంకి తెలిపినట్లుగా, సమాజంతో కలిసి సంస్థ ఎదుగుదల సాధిస్తుందని, పిల్లల ఆశయ మరియు ధైర్యం స్ఫూర్తిదాయకమని చెప్పారు. సమూహ కృషి ద్వారా ఒకపాదం చొప్పున పాజిటివ్ మార్పును సృష్టించాలనే లక్ష్యంతో సిఎస్ఆర్ కార్యక్రమం కొనసాగనుంది. మహిళా కేంద్రిత పని విధానం, విద్యా మరియు సామాజిక అభివృద్ధి ఫోకస్‌తో, క్వాలిజీల్ 2028లో యుఎస్%వి130వీ% సంస్థగా ఎదగడానికి సామాజిక బాధ్యతపై దృష్టి పెట్టి ప్రగతి సాధిస్తోంది.

# టీసీఎస్ ఇన్వేర్ ఎఐ పరిశోధన కేంద్రం ప్రారంభం

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) సావ్ పావ్లోలో ఎఐ-పవర్డ్ రీసెర్చ్ & ఇన్నోవేషన్ సెంటర్, టీసీఎస్ పేస్ పోర్ట్‌ాప్రారంభించింది. ఈ కేంద్రం ఇన్స్పెర్ విలా ఒలింపియా క్యాంపస్‌లో 1,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంది. కస్టమర్లు, భాగస్వాములు, స్టార్టప్‌లు, అకాడెమియా, ఇతర సంస్థలు కలిసివచ్చి ఎఐ మరియు ఇతర సాంకేతికతల ద్వారా వ్యాపార మార్పులను సృష్టించడానికి ఇది వేదికగా ఉంటుంది, ముఖ్యంగా బ్రెజిల్ మరియు లాటిన్ అమెరికా కోసం.

ఈ కేంద్రం ఇన్స్పెర్ అకాడెమిక్ నిపుణతను, టీసీఎస్ గ్లోబల్ రీసెర్చ్ మరియు ఇన్నోవేషన్ అనుభవంతో కలపడం ద్వారా లాటిన్ అమెరికాలోని క్లిష్టమైన సామాజిక మరియు మార్కెట్ సమస్యలను పరిష్కరించడానికి సహాయపడుతుంది. ఇక్కడ ఫ్యూచరిస్ట్‌లు, ఎఐ నిపుణులు, డిజైన్ థింకర్లు, డెవలపర్లు పనిచేస్తారు.

టీసీఎస్ పేస్? ఎఐ, సైబర్‌సెక్యూరిటీ, రోబోటిక్స్ మరియు ప్రోటోటైపింగ్ లాబ్స్ ద్వారా కంపెనీలకు కస్టమ్ కో-ఇన్నోవేషన్ అనుభవాలు అందించబడతాయి.




టీసీఎస్ బ్రెజిల్‌లో 2002 నుండి కార్యకలాపాలు ప్రారంభించింది మరియు 16 నగరాల్లో, 9 దేశాలలో విస్తరించి, 500 పైగా కస్టమర్లకు సేవలు అందిస్తుంది. ఈ కేంద్రం భవిష్యత్తు వ్యాపార మరియు సాంకేతిక పరిస్థితులను అంచనా వేసి, వ్యూహాత్మక ప్రణాళికను వేగవంతం చేస్తుంది. ఇన్స్పెర్ తో భాగస్వామ్యం, విద్యార్థులు మరియు పరిశోధకులకు సాంకేతికతను ప్రాక్టికల్‌గా అన్వయించుకునే అవకాశాలను విస్తరిస్తుంది, బ్రెజిల్ లో ఇన్నోవేషన్ మరియు ఆర్థిక వృద్ధిని ముందుకు తీసుకువస్తుంది.

# ధరణ్ ఇన్‌ఫ్రా 75 మెగావాట్ల సోలార్ ఒప్పందం

Dharan EPC-INFRA LIMITED

ధరణ్ ఇన్‌ఫ్రా-ఇపిసి లిమిటెడ్, దాని పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ ధరణ్ ఇన్‌ఫ్రా సోలార్ ప్రైవేట్ లిమిటెడ్, స్కైమాక్స్ ఇన్‌ఫ్రాపవర్ లిమిటెడ్‌తో 215 కోట్ల రూపాయల సరఫరా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రధానంగా మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాలోని తొమ్మిది ప్రదేశాలలో 75 మెగావాట్ల అల్లే సోలార్ ప్రాజెక్ట్ యొక్క డిజైన్, ఇంజనీరింగ్, సేకరణ, సరఫరా, సంస్థాపన, పరీక్ష మరియు కమీషనింగ్‌ను కవర్ చేస్తుంది. ప్రాజెక్ట్ 2025-26 ఆర్థిక సంవత్సరం నుండి 2026-27 ఆర్థిక సంవత్సరం వరకు పూర్తవుతుందని భావిస్తున్నారు.

ధరణ్ ఇన్‌ఫ్రా సోలార్ ప్రాజెక్ట్ ద్వారా 75 మెగావాట్ల (ఎసి) / 95.10 మెగావాట్ల(డిసి) గ్రిడ్-ఇంటరాక్టివ్, గ్రౌండ్-మౌంటెడ్ సోలార్ ఫోటోవోల్టాయిక్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తుంది. ఇది స్కైమాక్స్ ఇన్‌ఫ్రాపవర్ నుండి రెండవ ప్రధాన ఒప్పందం, గతంలో ఆగస్టు 2025లో ఆంధ్రప్రదేశ్‌లో ₹1171.21 కోట్ల ఈపీసీ కాంట్రాక్టు పొందింది. ఈ ప్రాజెక్టులు ధరణ్ ఇన్‌ఫ్రా-ఈపీసీ యొక్క అమలు ట్రాక్ రికార్డ్‌ను బలోపేతం చేస్తాయి మరియు ఆర్డర్ బుక్ దృశ్యమానతను పెంచుతాయి. ఇన్వెస్ట్‌మెంట్ మరియు వ్యాపార విస్తరణలో భాగంగా, కంపెనీ 2025 ఆగస్టులో మహారాష్ట్రలో ధరణ్ ఇన్‌ఫ్రా సోలార్ ప్రైవేట్ లిమిటెడ్‌ను స్థాపించింది. ఈ వెంచర్ సౌర విద్యుత్, హైబ్రిడ్ సిస్టమ్స్ మరియు సంబంధిత సాంకేతికతలను అభివృద్ధి చేస్తుంది. గతంలో, కంపెనీ ₹262.10 కోట్ల సోలార్ ఈపీసీ కాంట్రాక్టులు కూడా పొందింది, మరియు ఆర్థిక పునర్నిర్మాణానికి జూన్ 2025లో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో వన్-టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్) కుదుర్చుకుంది.

# కాంటినెంటల్ సిపిడి స్టోర్ తిరుపతిలో ప్రారంభం

ప్రీమియం టైర్ల తయారీదారు కాంటినెంటల్ టైర్స్ ఆంధ్రప్రదేశ్‌లో తిరుపతిలో కొత్త కాంటినెంటల్ ప్రీమియం డ్రైవ్ (సిపిడి) డీలర్‌షిప్‌ను ప్రారంభించింది. కొత్త అవుట్‌లెట్ కృష్ణా రెడ్డి నగర్, ఆటోనగర్ ప్రాంతంలో ఉంది మరియు టైర్ల అమ్మకాలు, మార్పిడి, వీల్ అలైన్‌మెంట్, బ్యాలెన్సింగ్, నైట్రోజన్ ఫిల్లింగ్ వంటి సేవలను అందిస్తుంది. ఈ ఆధునిక సదుపాయాలు వాహన యజమానులకు భద్రత, సౌకర్యం మరియు ఉత్తమ డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తాయి.

తిరుపతి, వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణ కేంద్రంగా మారడంతో, స్థానికులు మరియు సందర్శకుల వాహనాల సంఖ్య పెరుగుతోంది. ఇది ప్రీమియం ఆటోమోటివ్ సేవల అవసరాన్ని పెంచుతోంది. కొత్త సిపిడి స్టోర్ ద్వారా కాంటినెంటల్ స్థానిక కస్టమర్ అవసరాలను తీర్చడానికి, నాణ్యత, విశ్వసనీయత మరియు భద్రతపై తమ నిబద్ధతను మరింత బలపరుస్తుంది.

కాంటినెంటల్ టైర్స్ భారత్‌లో ఇప్పటికే 200కి పైగా సిపిడి స్టోర్‌లను నిర్వహిస్తోంది. తిరుపతిలో కొత్త స్టోర్ ప్రారంభంతో, కాంటినెంటల్ తన విస్తరణా వ్యూహాన్ని కొనసాగిస్తూ, ప్రీమియం టైర్



పరిష్కారాలను వినియోగదారులకెళ్తూ బ్రాండ్ కనెక్షన్‌లను మరింత బలపరుస్తోంది. ఈ విస్తరణలో సుమారు 100 కోట్ల రూపాయల వ్యూహాత్మక పెట్టుబడి పెట్టబడి ఉంది.

# మ్యాన్మార్ నుండి 270 మంది భారతీయులు సురక్షితంగా చేరుకున్నారు




270 మంది భారతీయులు, అందులో 26 మంది మహిళలు, థాయ్‌లాండ్‌లోని మే సాట్ సరిహద్దు పట్టణం నుండి ప్రత్యేక భారతీయ వాయుసేనా విమానాల ద్వారా భారతదేశానికి రప్పించబడ్డారు.

ఈ కార్యాచరణ భారతీయ ఎంబసీలు, మియన్మార్ మరియు థాయ్ ప్రభుత్వ సంస్థలతో సమన్వయం చేసి నిర్వహించబడింది.

ఈ భారతీయులందరూ ఇటీవల మియావాడీ, మ్యాన్మార్ నుండి థాయ్‌లాండ్‌కు చేరుకొని, ఆరోపించబడిన సైబర్ మోస కేంద్రాలలో పనిచేస్తున్నట్లు తెలిపారు. తూర్పు-పాలన సంస్థలు వారు వీసా మరియు ఇమిగ్రేషన్ నిబంధనలు ఉల్లంఘించడం కారణంగా అరెస్ట్ చేశారు. తర్వాత భారతీయ మిషన్లు రెండు ప్రభుత్వాలతో కలిసి వారి సురక్షితమైన ఫిర్యాదును ఏర్పాటు చేశారు.

గత సంవత్సరం పాటు, భారతీయ మిషన్లు మియన్మార్ మరియు థాయ్‌లాండ్‌లో సైబర్ మోస నెట్‌వర్క్ బాధితులైన 1,000 కంటే ఎక్కువ భారతీయులను రప్పించారు. భారతీయుల కోసం విదేశీ ఉద్యోగాలను అంగీకరించే ముందు నమ్మకమైన సంస్థలను, రిక్రూట్‌మెంట్ ఏజెంట్లను పరిశీలించమని ఎంబసీలు ఎప్పటికప్పుడు హెచ్చరిస్తున్నాయి. థాయ్‌లో వీసా-ఫ్రీ ప్రవేశం కేవలం టూరిజం మరియు తాత్కాలిక వ్యాపారకార్యాల కోసం మాత్రమే అనుమతించబడిందని కూడా గుర్తు చేశారు.

# అరో మెన్స్‌ఫ్యాషన్ కొత్త కాంపైన్ ప్రారంభం

అరో, 170 సంవత్సరాల చారిత్రక బ్రాండ్, "తేలరేడ్ ఫర్ ద గుడ్ లైఫ్" అనే కొత్త కాంపైన్‌ను విడుదల చేసింది. ఈ ప్రచారంలో వేదాంగ్ రైనా మరియు ఖుషీ కపూర్ ముఖ్య పాత్రల్లో ఉన్నారు. అరో బ్రాండ్ కొత్త తరానికి మోడర్న్ స్టైల్, విశ్వాసం, స్వభావాన్ని ప్రతిబింబిస్తుంది.

క్యాంపైన్ నేపథ్యం న్యూయార్క్ నగరంలో ఉంటుంది. అలోచనాత్మక అపార్ట్మెంట్ లాబీలు, అప్పర్ ఈస్ట్ సైడ్ ప్రాంతం వంటి సౌకర్యవంతమైన ప్రాంతాల్లో షూటింగ్ జరిగింది. ఇది అరో యొక్క అమెరికన్ వారసత్వాన్ని, నూతన తరానికి అనుగుణంగా మోడర్న్ ఎలిగెన్స్‌ను చూపిస్తుంది. వేదాంగ్ రైనా అరో మాన్ పాత్రలో కనిపిస్తారు %-% చారిస్మాటిక్, తెలివైన, విశ్వాసవంతుడు. ఖుషీ కపూర్ అరోలో తన



సొగసైన, సులభమైన స్టైల్ను ప్రదర్శించారు. ఇద్దరి కెమిస్ట్రీ కాంపైన్ యొక్క ప్రధాన భావాన్ని ప్రతిబింబిస్తుంది %-% విజయం మాత్రమే కాక, సొంత శైలిలో జీవించడం. ప్రచారం ద్వారా అరో బ్రాండ్ ఎప్పటికీ తన వారసత్వాన్ని కాపాడుతూ, వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా మారుతుందని చూపిస్తుంది. ఈ ప్రచారం ఫ్యాషన్‌ను సాధారణ దినచర్యలో ఉపయోగించే విధంగా చూపిస్తుంది.

వేదంగ్ రైనా అరో మ్యాన్ - ఆకర్షణీయమైన, పదునైన మరియు ఆత్మవిశ్వాసంతో - ఫ్రేమ్‌లోకి అడుగుపెడుతుండగా, ఖుషీ కపూర్ కథకు తనదైన అప్రయత్నమైన చక్కదనాన్ని తెస్తుంది, ఈ ప్రచారంలో అరోతో ఆమె అరంగేట్రం చేస్తుంది. కలిసి, వారు ప్రచారం యొక్క నైతికతను ప్రతిబింబిస్తారు: కేవలం విజయవంతం కాని జీవితం, కానీ నిజంగా బాగా జీవించిన జీవితం. వారి ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ - ఉల్లాసభరితమైన, ఆకాంక్షాత్మకమైన మరియు స్టైలిష్ - అరో యొక్క ఫ్యాషన్ దృష్టిని ప్రతిబింబిస్తుంది, ఇది దుస్తులకు మించి జీవన విధానంగా మారుతుంది.

## జైడస్‌కి డెసిడస్టాట్‌కు యూఎస్‌ఎఫ్‌డిఏ అరుదు ఔషధ హెూదా

zydus Dedicated To Life

జైడస్ లైఫ్‌సైన్సెస్ లిమిటెడ్ సంస్థ అభివృద్ధి చేస్తున్న నూతన ఔషధం డెసిడస్టాట్‌కు అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (యుఎస్‌ఎఫ్‌డిఎ) "ఒర్ఫన్ డ్రగ్ డిజిగ్నేషన్" (ఓడిడి) హెూదా లభించింది. ఇది బీటా థాలసేమియా అనే అరుదైన రక్తవ్యాధి చికిత్స కోసం రూపొందించబడిన హైపోక్సియా ఇండ్యూసిబుల్ ఫ్యాక్టర్-ప్రోలైల్ హైడ్రాక్సిలేస్ ఇన్హిబిటర్ (హిఫ్-ఫి), ఇది శరీరంలో హీమోగ్లోబిన్ మరియు ఎర్ర రక్తకణాల స్థాయిలను పెంచే సామర్థ్యం కలిగిఉంది. యుఎస్‌ఎఫ్‌డిఎ ఇచ్చిన ఈ హెూదా వల్ల డెసిడస్టాట్‌కి పన్ను రాయితీలు, క్లినికల్ పరీక్షల ప్రోత్సాహకాలు, మరియు ఆమోదం పొందిన తర్వాత ఏడేళ్ల మార్కెటింగ్ ప్రత్యేక హక్కులు లభించే అవకాశం ఉంది. జైడస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శార్విల్ పటేల్ మాట్లాడుతూ, ఈ గుర్తింపు బీటా థాలసేమియాకు కొత్త చికిత్స అవసరాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఈ అభివృద్ధి జైడస్ యొక్క సృజనాత్మక ఔషధ పరిశోధనలో మరో కీలక ముందడుగుగా నిలిచింది.

## గోద్రేజ్ ప్రాపర్టీస్‌కి రెండవ త్రైమాసికంలో రికార్డు లాభం

Godrej | PROPERTIES

గోద్రేజ్ ప్రాపర్టీస్ లిమిటెడ్ (జిపిఎల్) 2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో అత్యధిక బుకింగ్ విలువ మరియు లాభాలను నమోదు చేసింది. క్యూ2ఎఫ్.వై26లో కంపెనీ బుకింగ్ విలువ ₹8,505 కోట్లు నమోదు కాగా, ఇది సంవత్సరానికి 64% మరియు త్రైమాసికానికి 20% వృద్ధిని చూపించింది. కంపెనీ నికర లాభం ₹405 కోట్లు కాగా, అర్ధవార్షిక లాభం ₹1,005 కోట్లు, ఇవి సంస్థ చరిత్రలో అత్యధిక స్థాయిలు. మొత్తం ఆదాయం ₹1,867 కోట్లు (39% పెరుగుదల) మరియు ఇబిఐటిడిఎ ₹614 కోట్లు (118% వృద్ధి) సాధించబడింది. బెంగళూరు, ముంబై, ఎన్‌సిఆర్, హైదరాబాదు వంటి మార్కెట్లలో బలమైన అమ్మకాలు నమోదయ్యాయి. కంపెనీ 12 కొత్త ప్రాజెక్టులను ప్రారంభించి ₹10,100 కోట్ల విలువైన అమ్మకాల సామర్థ్యాన్ని సృష్టించింది. అదనంగా, జిపిఎల్ 2025లో గ్రేస్బ్ మరియు డౌ జోన్స్ సూచీలలో గ్లోబల్ స్థాయిలో ౨1 ర్యాంక్ పొందింది. ఎగ్జిక్యూటివ్ ఛైర్‌పర్సన్ పిరోజ్షా గోద్రేజ్ పేర్కొన్నట్లు, బలమైన క్యాష్‌ఫ్లో, స్థిరమైన డిమాండ్, మరియు శక్తివంతమైన లాంచ్‌లతో కంపెనీ ఎఫ్.వై26 బుకింగ్ లక్ష్యాన్ని మించి సాధించే దిశగా పయనిస్తోంది.

## గోద్రేజ్ అగ్రోవెట్ రెండవ త్రైమాసికంలో బలమైన వృద్ధి

Godrej agrovet brighter farming

గోద్రేజ్ అగ్రోవెట్ లిమిటెడ్ (గావ్ల్) 2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికం మరియు అర్ధవార్షిక ఫలితాలను ప్రకటించింది. మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ కటారియా ప్రకారం, సంస్థ చాలా విభాగాల్లో వాల్యూమ్ ఆధారిత ఆదాయ వృద్ధిని సాధించింది. ప్రాణి ఆహార విభాగంలో పశు ఆహారం అమ్మకాలు 18% పెరిగి రికార్డు స్థాయికి చేరగా, మార్జిన్లు కూడా మెరుగయ్యాయి. వెజిటబుల్ ఆయిల్ విభాగం అత్యధిక ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేషియో (ఓఈఆర్) సాధించి, లాభదాయకతలో విశేష వృద్ధి నమోదు చేసింది. క్రాప్ ప్రొటెక్షన్ విభాగం వర్షాల ప్రభావంతో 30% ఆదాయ తగ్గుదల చూశింది. ఆస్టెక్ లైఫ్ సైన్సెస్ విభాగం ఎంటర్‌ప్రైజ్ వర్గంలో 15% వృద్ధితో నష్టాలను గణనీయంగా తగ్గించింది. డెయిరీ వ్యాపారం స్థిర లాభాలతో కొనసాగగా, విలువ ఆధారిత ఉత్పత్తుల వాటా 36%కి పెరిగింది. గోద్రేజ్ ఫుడ్స్ లిమిటెడ్‌లో యమ్మీస్ బ్రాండ్ 19% వృద్ధి సాధించి, మొత్తం బ్రాండెడ్ సేల్స్ 86%కి చేరాయి. బంగ్లాదేశ్‌లోని ఎసిఐ గోద్రేజ్‌లో స్థానిక కరెన్సీ ఆధారంగా ఆదాయం 11% తగ్గినప్పటికీ వాల్యూమ్‌లు క్రమంగా పెరిగాయి. సంస్థ ప్రాణి ఆహారం, ఆయిల్ పామ్, పంట సంరక్షణ, పాలు మరియు ప్రాసెస్డ్ ఫుడ్స్ వంటి విభాగాల్లో స్థిరమైన ప్రదర్శనతో భారత వ్యవసాయ రంగంలో ముందంజలో ఉంది.

## దోమల అగరుబత్తీలు పిల్లలకు హానికరమా? నిజాలు తెలుసుకోండి



దోమల నివారణ అగరుబత్తీలు తక్కువ ధర కారణంగా భారత ఇళ్లలో విస్తృతంగా వాడుతున్నప్పటికీ, వీటిలో చాలావి చట్టవిరుద్ధమైనవి మరియు పిల్లల ఆరోగ్యానికి హానికరం అని హెూమ్ ఇన్సెక్టిసైడ్ కంట్రోల్ అసోసియేషన్ (హికా) కార్యదర్శి జయంత్ దేశ్‌పాండే హెచ్చరించారు. సెంట్రల్ ఇన్సెక్టిసైడ్ బోర్డు (సిఐబి) ఆమోదం లేని ఈ ఉత్పత్తుల్లో హానికర రసాయనాలు ఉండి, కాల్చినప్పుడు పిల్లల ఊపిరితిత్తులపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని తెలిపారు. సిట్రోనెల్లా లేదా అలోవెరా పేర్లతో 'హెర్బల్'గా మార్కెట్ చేస్తున్నా, అవి సురక్షితం కావని స్పష్టం చేశారు. సీఐబీ ఆమోదం పొందిన రిపెల్లెంట్లు ు ప్యాక్‌పై సీఐఆర్ రిజిస్ట్రేషన్ నంబర్‌తో ఉన్నవే ు ఉపయోగించాలని సూచించారు. గుడ్‌నైట్ వంటి విశ్వసనీయ బ్రాండ్లు ఈ నంబర్‌ను స్పష్టంగా చూపుతాయి. ప్రభుత్వ ఆమోదం పొందిన ఉత్పత్తులపై హెచ్చరిక లేబుల్‌లు సురక్షిత వినియోగం కోసం అవసరమని పేర్కొన్నారు. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నుండి రక్షణ కోసం దోమల నివారణ తప్పనిసరి అయినా, అది సురక్షిత మార్గంలో చేయాలని హెచ్చరించారు. పిల్లల ఆరోగ్యం కోసం రాత్రంతా రక్షణనిచ్చే లిక్విడ్ వేపరైజర్లు ఉత్తమ ఎంపికగా సూచించారు.

## బజాజ్ ఫిన్‌సర్వ్ బాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఫండ్ ప్రారంభం

BAJAJ FINSERV

బజాజ్ ఫిన్‌సర్వ్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ భారతదేశం ఆర్థిక వృద్ధి కథను వినియోగించుకొని బాంకింగ్ మరియు ఫైనాన్షియల్ సర్వీసెస్ ఫండ్ ప్రారంభించింది, ఇది ఓపెన్-ఎండెడ్ ఈక్విటీ స్కీం. ఈ ఫండ్ 45-60 స్టాక్స్‌లో పెట్టుబడి పెడుతుంది, ఇవి 180-200 మెగాట్రెండ్స్ యూనివర్స్ నుండి ఎంచుకున్నాయి, ఇందులో బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు, ఇన్సూరెన్స్, అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు, క్యాపిటల్ మార్కెట్ ఇంటర్మీడియరీలు ఉన్నాయి. ఫండ్ నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ టిఆర్ఐ ని బెంచ్‌మార్క్‌గా ఉపయోగిస్తుంది. యుపిఐ, డిజిటల్ లెండింగ్, జన్ ధన్ ప్రారంభాలు వంటి మెగాట్రెండ్స్ ఆధారంగా దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు సరైన అవకాశం కల్పిస్తుంది. నిమేష్ చంద్రన్ (సిఐఓ) మరియు సర్ఫ్ గుప్త (హెడ్-ఈక్విటీ) ఈక్విటీ పెట్టుబడులను నిర్వహిస్తారు, సిద్ధార్థ్ చౌధరి (హెడ్-ఫిక్స్డ్ ఇన్కమ్) డెబ్ట్ సెక్టార్‌ను చూసుకుంటారు. కనీసం ₹500తో ప్రారంభించి, ₹100 ఇంక్రిమెంట్లు లో అదనపు పెట్టుబడులు చేయవచ్చు. ఈ ఫండ్ భారత బీసీఎఫ్‌ఎస్‌ఐ రంగంలో పెట్టుబడిదారులకు దీర్ఘకాలిక, రిస్క్-అడ్జస్టెడ్ రిటర్న్స్ సాధించడానికి అవకాశాన్ని అందిస్తుంది.

## ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ వరల్డ్ ఫస్ట్ టెలీ సర్జన్ కన్సోల్ ప్రారంభం



ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ (నాస్డాక్: ఎస్.ఎస్.ఐ.ఐ) ప్రపంచంలో మొదటి టెలీ సర్జన్ కన్సోల్, ఎస్.ఎస్.ఐ.ఐ మంత్రాసన, ను విడుదల చేసింది.

ఈ పోర్టబుల్, ఎర్గోనామిక్ కన్సోల్ ద్వారా సర్జన్లు భౌగోళిక పరిమితులను దాటి రిమోట్ ఖచ్చితత్వం సర్జరీలను నిర్వహించగలుగుతారు. మంత్రాసన, టి.ఎస్.సి, ఆపరేటింగ్ థియేటర్ అవసరం లేకుండా, సర్జన్ల ఆఫీసు నుంచి రోగుల వద్ద సర్జరీ చేయడానికి అనుమతిస్తుంది. సర్జన్‌లు తేలికపాటి గ్లాసెస్ ద్వారా 3డి హెచ్డి మాగ్నిఫైడ్ వీక్షణను పొందుతూ, అయస్కాంత సెన్సార్ ఆధారిత నియంత్రణలు ఉపయోగించి రోబోటిక్ సిస్టమ్‌ను నిశ్చితంగా నియంత్రిస్తారు. ఈ అభివృద్ధి భారతీయ ఇన్నోవేషన్‌ను ప్రదర్శిస్తూ, సర్జరీలో నిపుణుల నైపుణ్యాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరించడానికి, శిక్షణ, మార్గదర్శకత్వం, మరియు సర్జికల్ టిమ్‌లను అప్‌స్కిల్ చేయడానికి అవకాశాన్ని కల్పిస్తుంది. ఈ టెలీ సర్జరీ కన్సోల్ 2025 డిసెంబరులో భారతదేశంలో, తరువాత ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యరూపంలో లభ్యమవుతుంది. శ్రేష్ఠతను వికేంద్రీకరించే ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ లక్ష్యంలో భాగంగా అభివృద్ధి చేయబడిన మంత్ర ఆసన టిఎస్‌సి, నిపుణులైన సర్జన్లు తమ రోబోటిక్ నైపుణ్యాలను భౌతిక సరిహద్దులకు మించి విస్తరించడానికి మరియు ప్రపంచంలో ఎక్కడైనా రోగులకు ప్రాణాలను రక్షించే విధానాలను అందించడానికి అనుమతిస్తుంది.



పదాల శక్తి ప్రపంచాన్ని కదిలిస్తుంది."
విలియం షేక్స్పియర్



"సాహిత్యం మన ఆత్మను శాంతిపరుస్తుంది."
జార్జ్ ఆర్వెల్



"స్వేచ్ఛ కోసం ఏదైనా త్యాగం చేయాలి."
సుభాష్ చంద్ర బోస్

# వందేమాతరం అన్నితరాలకు స్ఫూర్తిమంత్రం

- వందేమాతరం గేయం దేశమాత ఆరాధన, సాధన ఒక స్వప్నం, ఒక సంకల్పం, అదొక స్ఫూర్తి
- భవిష్యత్తుకు సరికొత్త భరోసా ఇచ్చే స్ఫూర్తి
- 150 ఏళ్ల స్మారకోత్సవాల్లో ప్రధాని మోడీ




న్యూఢిల్లీ : వందేమాతర గీతం ఒక స్వప్నం, ఒక సంకల్పం, అదొక స్ఫూర్తి మంత్రమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. శుక్రవారం దిల్లీలోని ఇందిరాగాంధీ స్టేడియంలో వందేమాతర గేయం 150 ఏళ్ల స్మారకోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించగా ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు.

వందేమాతరం గీతం అనేది దేశమాత ఆరాధన, సాధన అని ప్రధాని మోదీ అన్నారు. ఈ జాతీయ గేయం అందరినీ పురాణ ఇతిహాసాల్లోకి తీసుకెళ్తుందని, ఆ శబ్దం అందరిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తుకు సరికొత్త భరోసా ఇస్తుందని, వందేమాతరం సామూహిక గీతాలాపన ఒక అద్భుత అనుభవమన్నారు. ఒకే లయ, స్వరం, భావంతో గీతాలాపన హృదయాన్ని స్పందింపజేస్తుందని, వందేమాతరం స్మారకోత్సవాలు దేశ ప్రజలకు ప్రేరణ ఇస్తాయన్నారు. ప్రతి గీతానికి ఒక మూల భావం, సందేశం ఉంటాయని, వందేమాతరం మూల భావం భారత్ అని మోదీ చెప్పారు. భారత స్వాతంత్ర్య ఉద్యమానికి వందేమాతరం స్ఫూర్తిని అందించిందని తెలిపారు. దేశంలో జాతీయ ఐక్యతను, జాతీయతా భావనలను పెంపొందించడంలో అది కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ ఏడాది నవంబరు 7 నుంచి 2026 సంవత్సరం నవంబరు 7 వరకు దేశవ్యాప్తంగా 'వందేమాతరం' స్మారకోత్సవాలు ఘనంగా జరుగుతాయని ప్రధాని వెల్లడించారు. 'వందేమాతరం' 150 వసంతాలను పూర్తి చేసుకున్న సందర్భంగా స్మారక స్టాంపు, నాణెంను ఆయన విడుదల చేశారు.

**సంకల్పిస్తే సాధించలేని లక్ష్యమంటూ ఏదీ ఉండదు :** "వందేమాతర గేయంలోని పదాలు మనల్ని చరిత్ర పుటల్లోకి తీసుకెళ్తాయి. అవి మన వర్తమానాన్ని కొత్త విశ్వాసంతో నింపుతాయి. మన భవిష్యత్తుకు భరోసాను ఇస్తాయి. సంకల్పిస్తే సాధించలేని లక్ష్యమంటూ ఏదీ ఉండదనే ధైర్యాన్ని భారతీయులకు వందేమాతరం ప్రసాదిస్తుంది. నవంబరు 7 ఒక చారిత్రక దినోత్సవం. ఎందుకంటే మనం వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాలను ఈరోజే ప్రారంభిస్తున్నాం. దీనికి సంబంధించి నిర్వహించబోయే కార్యక్రమాలు కోట్లాది మంది భారతీయుల్లో కొత్త శక్తిని నింపుతాయి. ఈ గొప్ప సందర్భాన్ని పురస్కరించుకొని నా తరపున ప్రతీ భారతీయుడికి శుభాకాంక్షలు. వందేమాతర గేయంలోని ఆశయాల సాధన కోసం ప్రాణాలను త్యాగం చేసిన లక్షలాది మంది స్వాతంత్ర్య పోరాట యోధులకు నా శ్రద్ధాంజలి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

'వందేమాతరం' ఆలపించిన ప్రధాని : ఇందిరాగాంధీ స్టేడియం వేదికగా సభికులతో కలిసి ప్రధాని మోదీ 'వందేమాతరం' పూర్తి గేయాన్ని ఆలపించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెఖావత్, దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ సక్సేనా, దిల్లీ సీఎం రేఖా గుప్తా తదితరులు పాల్గొన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ సర్కారు వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాలను ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ ఉత్సవాల సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించనున్న కార్యక్రమాల్లోనూ 'వందేమాతరం' పూర్తి గేయాన్ని ఆలపించనున్నారు. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నిర్వహించనున్న ఈ వేడుకల్లో యువతను పెద్దసంఖ్యలో భాగం చేయనున్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంపై వందేమాతర గేయం ప్రభావాన్ని



ప్రజలకు తెలియజేయనున్నారు.

'ఆనంద్ మఠ్'లో 'వందేమాతరం'

ఇది భారతదేశ శతాబ్దం : 'వందేమాతరం ప్రతి యుగంలో, ప్రతి కాలంలో సందర్భాన్ని బట్టి ఉపయోగకరంగా మారింది. ఈ గేయం అమరత్వాన్ని పొందింది. చాలా మంది విప్లవకారులు, ఉరికొయ్యలపై నిలబడి వందేమాతరం అన్నారు. ఈ శతాబ్దాన్ని భారతదేశ శతాబ్దంగా మార్చుకోవాలి. అందుకు తగిన సామర్థ్యం 1.4 బిలియన్ల భారతీయులలో ఉంది' – ప్రధాని మోడీ వందేమాతరం గేయం ఒక స్వప్నం, ఒక సంకల్పం, ఒక మంత్రం అని ప్రధాని మోదీ అన్నారు. ఈ గేయం దేశమాత ఆరాధన, సాధన అని పేర్కొన్నారు. వందేమాతరం మనందరినీ పురాణ ఇతిహాసాల్లోకి తీసుకెళ్తుందన్నారు. వందేమాతరం శబ్దం ఆత్మవిశ్వాసాన్ని నింపుతోందని, భవిష్యత్తుకు సరికొత్త భరోసా ఇస్తుందన్నారు.'వందేమాతరం' గేయాన్ని 1876 సంవత్సరంలో బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్ సంస్కృత భాషలో రాశారు. 1882లో 'ఆనంద్ మఠ్' పేరుతో ప్రచురితమైన ఆయన నవలలో ఈ గేయాన్ని పొందుపరిచారు. అప్పట్లో భారత జాతీయతా వాదాన్ని వ్యక్తం చేసే ప్రతీకగా ఈ గేయం నిలిచింది. భారత స్వాతంత్ర్య పోరాటానికి ఈ గేయం ఊపిరులు ఊదింది. భారత మాతను ఒక దేవతలా అభివర్ణిస్తూ, కీర్తిస్తూ ఈ గేయాన్ని బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్ రాశారు. దీనివల్ల ఆనాడు భారతీయుల్లో దేశభక్తి భావం పెరిగింది. స్వాతంత్ర్య పోరాట ఉద్యమంలో పాల్గొనే వారి సంఖ్య పెరిగింది.

## అధ్యక్ష రేసులో దూసుకుపోతున్న అదితి



న్యూఢిల్లీ : జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల్లో అధ్యక్ష బరిలో దూసుకుపోతున్న వామపక్ష అభ్యర్థి అదితి మిశ్రా.. జేఎన్యూ సెంటర్ ఫర్ కంపారేటివ్ పాలిటిక్స్ అండ్ పొలిటికల్ థియరీలో పీహెచ్డీ స్కాలర్. దీర్ఘకాలంగా ఆమె విద్యార్థి రాజకీయాల్లో ఉన్నారు. బీహెచ్యూలో కర్ఫ్యూలకు వ్యతిరేకంగా మొదలుకుని.. ఫీజు పెంపుదల వ్యతిరేక పోరాటం, సీఏఏ వ్యతిరేక ఆందోళనల్లో పాల్గొన్నారు. యూపీలోని బనారస్కు చెందిన అదితి మిశ్రా.. ఆలిండియా స్టూడెంట్స్ అసోసియేషన్లో చురుకైన కార్యకర్త. లెఫ్ట్ యూనిటీ ప్యానెల్ తరఫున అధ్యక్ష బరిలో నిలిచారు. అనేక సంవత్సరాలుగా జేఎన్యూలో ప్రగతిశీల రాజకీయాల, సామాజిక న్యాయం, సమానత్వం ఉద్యమాల కొనసాగింపుగా చూస్తున్నారు.ఆదితి మిశ్రా విద్యార్థి రాజకీయాలు బీహెచ్యూలో ఆమె అండర్ గ్రాడ్యుయేట్ కోర్సు చేరిన నాటి నుంచి మొదలయ్యాయి. మహిళా హాస్టళ్లలో పాక్షిక కర్ఫ్యూ విధింపునకు వ్యతిరేకంగా 2017 సెప్టెంబర్లో నిర్వహించిన ఆందోళనలో ఆమె పాల్గొన్నారు. ఈ ఆందోళనతో యూనిర్సిటీ అడ్మినిస్ట్రేషన్ దిగి వచ్చింది. అనంతరం పాండిచ్చేరి యూనివర్సిటీలో చదివిన కాలంలో క్యాంపస్ను కాషాయీకరించే ప్రయత్నాలను వ్యతిరేకించారు. ఆర్బిటరీ ట్యూషన్ ఫీజుల పెంపునకు వ్యతిరేకంగా పోరాడారు. దేశవ్యాప్తంగా సీఏఏకు వ్యతరేకంగా సాగిన ఉద్యమాల్లోనూ ఆమె పాలుపంచుకున్నారు.ప్రస్తుతం సెంటర్ ఫర్ కంపారేటివ్ పాలిటిక్స్ అండ్ పొలిటికల్ థియరీలో పీహెచ్డీ చేస్తున్నారు. ఆమె పరిశోధన ఉత్తరప్రదేశ్లో 2012 తర్వాతి నుంచి మహిళలపై లింగ వివక్ష ఆధారంగా సాగుతున్న హింస, మహిళల ప్రతిఘటనపై కేంద్రీకరించింది. సామాజిక న్యాయం, లింగ సమానత్వంపై ఆమె చిత్తశుద్ధిని ఆమె పరిశోధన చాటుతున్నది.

# మహాగఠ్ బంధన్‌కు ఘోర ఓటమి తప్పదు



- బిహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ జోస్యం
- రూ.లక్ష కోట్లకు ఎన్ని సున్నాలు ఉంటాయో కూడా ఆర్జేడీ నేతలకు తెలియదు

పట్నా : ఆర్జేడీ నేతలకు లక్ష కోట్లలో ఎన్ని సున్నాలు ఉంటాయో కూడా తెలియదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహాగఠ్బంధన్కు ఘోర ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. కూటమికి సారథ్యం వహిస్తున్న ఆర్ జెడి మూడు దశాబ్దాలకుపైగా తాను గెలవని స్థానాలను కాంగ్రెస్కు కేటాయించిందన్నారు. పాయింట్ బ్లాంక్లో గన్ పెట్టి సీఎం పదవిని లాలు పార్టీ తస్కరించిందని ప్రధాని ఆరోపించారు. బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఔరంగాబాద్ సభలో పాల్గొన్న ప్రధాని మోదీ, కాంగ్రెస్, ఆర్జేడీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. %జవీ% నీతీశ్కుమార్ ప్రభుత్వం పనిచేయకుండా గత ఖూూ సర్కార్ అడ్డుకుందని విమర్శించారు. నరేంద్ర- నీతీశ్ ట్రాక్ రికార్డ్పై బిహార్ ప్రజలకు నమ్మకం ఉందనే విషయం తొలి దశ ఎన్నికల్లో రికార్డ్ స్థాయిలో ఓటింగ్తో అర్థమవుతుందని అభిప్రాయపడ్డారు. సీఎం నీతీశ్ కుమార్ నేతృత్వంలోనే బిహార్లో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ధీమా వ్యక్తం చేశారు."మోదీ- నీతీశ్ ట్రాక్ రికార్డులపై బిహార్ ప్రజలకు నమ్మకం ఉంది. నేను హామీ ఇచ్చిన పనులన్నీ పూర్తి చేస్తాను. 500 ఏళ్లుగా అన్యాయానికి గురవుతున్న అయోధ్యలో ఈరోజు రామమందిరం నిర్మాణం పూర్తి అయ్యింది. ఆర్టికల్ 370ను రద్దు చేశాం. బిహార్ గడ్డపై నిలబడి పహల్గాం ఉగ్రదాడి కారకులను శిక్షిస్తామని చెప్పాను. ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్తో ఏం జరిగిందో మీ అందరికీ తెలుసు. ఆర్జేడీ అసత్య వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోంది. ఆ పార్టీ హామీలపై కాంగ్రెస్కే నమ్మకం లేదు. అందువల్ల ఆర్జేడీ ఎన్నికల ప్రణాళిక గురించి కాంగ్రెస్ మాట్లాడమే లేదు. మీకు తెలుసా? ఈ 11 ఏళ్లలో సైనిక కుటుంబాలకు ఎన్ని డబ్బులు అందాయో అంచనా వేయగలరా? వన్ ర్యాంక్ వన్ పింఛన్ ద్వారా లక్ష కోట్లు ఇచ్చాం. ఆర్జేడీ నేతలకు ఒకటి తర్వాత ఎన్ని సున్నాలు ఉంటాయో కూడా అర్థంకాదు. కానీ కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు రూ.500 కోట్లు మాత్రమే ఇచ్చామని అసత్యాలు చెబుతున్నారు." అని ప్రధానమంత్రి ఎనరేంద్ర మోదీ అన్నారు.

**'గత 35-40 ఏళ్లలో గెలవని స్థానాలను కాంగ్రెస్కు కేటాయించింది'**

"బిహార్ కాంగ్రెస్ అధ్యక్షుడిని ఆర్జేడీ అవమానించింది. గత 35-40 ఏళ్లలో గెలవని స్థానాలను కాంగ్రెస్కు కేటాయించింది. పాయింట్ బ్లాంక్లో గన్ పెట్టి సీఎం పదవిని లాలు పార్టీ తస్కరించింది. ఇప్పుడు కూడా అనేక స్థానాల్లో కాంగ్రెస్, ఆర్జేడీ పార్టీ పోటీ పడుతున్నాయి. వారి సహచరులు వారే వెన్నుపోటు పొడుస్తున్నారు. అలాంటి వారు మీకు మంచి చేస్తారా? కాంగ్రెస్, ఆర్జేడీ కేవలం అవమానం, వేధింపులతోనే రాజకీయం చేస్తుంది. కాంగ్రెస్ రాజ కుటుంబం ఛాతి మైయా పూజను డ్రామా అన్నారు. మహా కుంభమేళాను అనవసరమని చెప్పారు. మనం చేసే ప్రతీ పండగలతో వారు ఇబ్బందులకు గురవుతారు. మన విశ్వాసాలను ఈ రాజకుంటుంబీకులు అవమానిస్తూనే ఉంటారు. ఇలాంటి వారికి నవంబర్ 11న జరిగే పోలింగ్లో మీ ఓటుతో గట్టి బదులు చెప్పాలి. ఇప్పటికే కాంగ్రెస్ ఓటమికి కారణాల కోసం వెతుకులాడుతోంది. అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

## మా అణ్వాయుధాలతో ప్రపంచాన్ని 150సార్లు పేల్చేయవచ్చు

అయినా అణు నిరాయుధీకరణపై పుతిన్, జిన్ పింగ్‌తో చర్చించా : ట్రంప్



న్యూఢిల్లీ : మా వద్ద ఉన్న అణ్వాయుధాలతో ఈ ప్రపంచం మొత్తాన్ని 150 సార్లు పేల్చేయవచ్చుని..అయితే ఆ అవసరం లేదు అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అణు నిరాయుధీకరణ అనేది గొప్ప విషయమని, ప్రతిఒక్కరూ డబ్బును అణ్వాయుధాలపై కాకుండా ప్రజలకు ప్రయోజనం కలిగించే వాటిపై ఖర్చు చేయాలని హితవు పలికారు. ఈ అంశంపై రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధినేత జిన్పింగ్తో చర్చించినట్లు వెల్లడించారు. ఫ్లోరిడాలోని మయామిలో జరిగిన అమెరికన్ బిజినెస్ ఫోరమ్లో ఈ మేరకు ట్రంప్ మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి ఉండాలని నేను కోరుకుంటున్నానని. దానిని సాధించడానికి మనం చాలా దగ్గరగా ఉన్నాం అన్నారు. ప్రజలకు తెలియని ఎన్నో యుద్ధాలు జరిగాయని..ప్రస్తుతం అవి లేవు అని ట్రంప్ చెప్పుకొచ్చారు. ఓ వైపు అణు పరీక్షలకు ఏర్పాట్లు..ఇంకోవైపు అణు నిరాయుధీకరణ మాటలు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అణ్వాయుధాలు..అణు నిరాయుధీకరణ అంశాలపై తనదైన శైలీలో విభిన్నంగా గందరగోళంగా స్పందించారు. తాజాగామూడు దశాబ్దాల విరామం తర్వాత అణ్వాయుధ పరీక్షలకు అమెరికా ఏర్పాట్లు చేస్తుందంటూ ట్రంప్ వెల్లడించారు. అణ్వస్త్ర పరీక్షల నిర్ణయాన్ని ఆయన సమర్థించుకున్నారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నాయన్నారు. ఈ జాబితాలో పాకిస్థాన్ కూడా ఉందని పేర్కొన్నారు. రష్యా, చైనా వద్ద చాలా అణ్వాయుధాలు ఉండి ఉంటాయని..మా దగ్గర అంతకంటే ఎక్కువే ఉన్నాయన్నారు. మావద్ద ఉన్న అణ్వాయుధాలతో ఈ ప్రపంచం మొత్తాన్ని 150 సార్లు పేల్చేయొచ్చు అన్నారు. అయితే అణ్వస్త్రాల నిరాయుధీకరణ గురించి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్తో చర్చించానంటూ ట్రంప్ తాజాగా పేర్కొన్నారు. అణునిరాయుధీకరణకు అంతా సహకరించాలంటూ మాట్లాడారు.

# అణు పరీక్షలు ఆరంభించండి

- సైన్యాధికారులకు రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆదేశాలు
- ట్రంప్ వ్యాఖ్యల ఫలితమే రష్యాఅణు పరీక్షకు సిద్ధమైందన్న పరిశీలకులు



మాస్కో అణ్వాయుధ పరీక్షలను తాము తిరిగి ప్రారంభిస్తామని ఇటీవలే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన వేళ రష్యా అధ్యక్షుడు పుతిన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అణు పరీక్షలను తిరిగి ప్రారంభించడానికి ప్రతిపాదనలు సమర్పించాలని పుతిన్ తమ అధికారులను బుధవారం ఆదేశించారు. భద్రతా మండలితో జరిగిన సమావేశంలో పుతిన్ ఈ నిర్ణయం తీసుకున్నారు.

**అణు పరీక్షకు సిద్ధమైన రష్యా :** అమెరికా ముందుగా అణు పరీక్షలను తిరిగి ప్రారంభిస్తే, మాస్కో కూడా న్యూక్లియర్ టెస్టులను తిరిగి ప్రారంభిస్తుందని పుతిన్ తన మునుపటి ప్రకటనను పునరుద్ఘాటించారు. ఈ క్రమంలోనే వాషింగ్టన్ ఉద్దేశాలను విశ్లేషించి, అణు పరీక్షలను తిరిగి ప్రారంభించడానికి ప్రతిపాదనలను రూపొందించాలని రక్షణ, విదేశాంగ మంత్రిత్వ శాఖ, ఇతర ప్రభుత్వ సంస్థలను ఆదేశించారు.

**ట్రంప్ వ్యాఖ్యల తర్వాత పుతిన్ నిర్ణయం :** 30 ఏళ్ల విరామం తర్వాత అణ్వాయుధ పరీక్షలను తాము తిరిగి ప్రారంభిస్తున్నామని అక్టోబరు 30న ట్రంప్ ప్రకటించారు. అణ్వాయుధాల విషయంలో అమెరికా, రష్యా, చైనా ఐదేళ్లలోపు సమాన స్థాయికి చేరుకునే అవకాశముందని వెల్లడించారు. అయితే అమెరికా ఇంధన కార్యదర్శి క్రిస్ రైట్ ఆదివారం ఈ వ్యాఖ్యలను తోసిపుచ్చారు. ట్రంప్ ఆదేశించిన అమెరికా అణు ఆయుధ వ్యవస్థ కొత్త పరీక్షలలో అణు విస్ఫోటనాలు ఉండవని అన్నారు.

30 ఏళ్ల క్రితం అణు పరీక్షలను ఆపేసిన అమెరికా– మళ్లీ స్టార్ట్

కాగా, అమెరికా సైన్యం గతంలో క్రమం తప్పకుండా అణ్వాయుధాలను పరీక్షించేది. కానీ 1992 నుంచి అణు పరీక్షలను ఆపేసింది. ఒక్క ఉత్తర కొరియా మాత్రమే ప్రస్తుతం అణు పరీక్షలు నిర్వహిస్తోంది. అయితే మళ్లీ 30 ఏళ్ల తర్వాత అమెరికా అణు పరీక్షలకు సిద్ధమవుతోంది. కాగా, 2023లో పుతిన్ ప్రపంచ అణు పరీక్ష నిషేధాన్ని రష్యా ఆమోదించడాన్ని రద్దు చేసే బిల్లుపై సంతకం చేశారు. ఈ క్రమంలో మళ్లీ అణు పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు.

రక్షణ మంత్రి ఆండ్రీ కీలక వ్యాఖ్యలు

మరోవైపు బుధవారం జరిగిన భద్రతా మండలి సమావేశంలో రష్యా రక్షణ మంత్రి ఆండ్రీ బెలౌసోవ్ తమ అణు ఆయుధశాలలను ఆధునీకరించడానికి అమెరికా చేస్తున్న ప్రయత్నాల గురించి పుతిన్కు నివేదించారు. వాషింగ్టన్ అణు పరీక్షలను తిరిగి ప్రారంభిస్తే, అవి రష్యాకు సైనిక ముప్పుల స్థాయిని గణనీయంగా పెంచుతాయని తెలిపారు. ఆర్కిటిక్ నోవాయా జెమ్లియా ద్వీపసమూహంపై మాస్కో వెంటనే అణు పరీక్షలకు సన్నాహాలు ప్రారంభించాలని సూచించారు. 1990లో సోవియట్ యూనియన్ చివరిసారిగా అణ్వాయుధాన్ని పరీక్షించిన ప్రదేశం ఇదేనని, మళ్లీ అక్కడే అణు పరీక్షలు జరపాలన్నారు.

'అణు పరీక్షలకు రష్యా సిద్ధం కావాలి' : మరోవైపు, రష్యా మిలిటరీ జనరల్ స్టాఫ్ చీఫ్ జనరల్ వాలెరీ గెరాసిమోవ్ కూడా అణు పరీక్షలను త్వరగా జరపడానికి సన్నాహాలు ప్రారంభించాలని సూచించారు. "మనం ఇప్పుడు తగిన చర్యలు తీసుకోకపోతే, అమెరికా చర్యలకు వెంటనే స్పందించే సమయం, అవకాశాన్ని కోల్పోతాం. ఎందుకంటే అణు పరీక్షలకు సిద్ధం కావడానికి కొన్ని నెలల నుంచి సంవత్సరాల కాలం పడుతుంది" అని గెరాసిమోవ్ అన్నారు.

**తోసిపుచ్చిన క్రెమ్లిన్ ప్రతినిధి :** మరోవైపు, అణు పరీక్షలకు సన్నాహాలు ప్రారంభించాలని పుతిన్ ఆదేశించలేదని, ప్రస్తుతానికి అలాంటి పనిని ప్రారంభించడం అవసరమా అని విశ్లేషించమని మాత్రమే అధికారులకు చెప్పారని క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ తెలిపారు. తదుపరి నిర్ణయాలు తీసుకునే ముందు అమెరికా ఉద్దేశాలను మాస్కో పూర్తిగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.పుతిన్ అధ్యక్షతన జరిగిన భద్రతా మండలి సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ హెడ్ డిమిత్రి మెద్వెదేవ్ అమెరికాపై కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను రష్యన్లు తీవ్రంగా పరిగణించడం తప్ప వేరే మార్గం లేదని అన్నారు. 'ట్రంప్ అణు పరీక్షల గురించి ఏమి చెబుతున్నారో ఎవరికీ తెలియదు (బహుశా ఆయనకు అది తెలియకపోవచ్చు)' అని మెద్వెదేవ్ ఎక్స్ లో పోస్ట్ చేశారు. కానీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. పూర్తి వల్ల రష్యా స్వయంగా అంచనా వేయాల్సి ఉందన్నారు.

## ఢిల్లీ ఎయిర్ పోర్టులో సాంకేతిక సమస్య

100కి పైగా విమానాలు ఆలస్యం




న్యూఢిల్లీ :ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వ్యవస్థలో సాంకేతిక లోపం కారణంగా దిల్లీ ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానాలు ఆలస్యం నడుస్తున్నాయి. పీటీఐ నివేదిక ప్రకారం.. నవంబర్ 6వ సాయంత్రం ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వ్యవస్థలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో విమానాల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. సాంకేతిక సమస్య కారణంగా 100కి పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయని దిల్లీ ఎయిర్ పోర్టు అధికారులు తెలిపారు. సాంకేతిక సమస్యను పరిష్కరించేందుకు నిపుణులు పనిచేస్తున్నారని ఎయిర్ పోర్టు అధికారులు ఎక్స్ వేదికగా ప్రకటించారు.

**విమానాల ఆలస్యానికి కారణం :** ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ కు డేటాను అందించే ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టమ్ సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో ఆటోమేటెడ్ ప్రక్రియకు అంతరాయం కలిగింది. ఎయిర్ కంట్రోలర్లు అందుబాటులో ఉన్న సమాచారంతో విమానాల వివరాలను మాన్యువల్గా నమోదు చేస్తున్నారు. దీంతో విమానాల రాకపోకలకు ఆలస్యం ఏర్పడుతుంది. దిల్లీ విమానాశ్రయంలో సగటున 50 నిమిషాలకు పైగా రాకపోకలు ఆలస్యం అవుతుందని ఫ్లైట్ ట్రాకర్ వెబ్ సైట్ పేర్కొంది. విమానాల ఆలస్యంతో పలు విమాన సంస్థలు అడ్వైజరీ జారీ చేశాయి.

**ఎయిర్ ఇండియా అడ్వైజరీ జారీ :** "దిల్లీ ఎయిర్ పోర్టులో సాంకేతిక సమస్య కారణంగా అన్ని విమాన సంస్థల కార్యకలాపాలు ప్రభావితం అయ్యాయి. దీంతో విమానాలలో ఆన్ బోర్డింగ్ ఆలస్యం అవుతుంది. ప్రయాణికులు ఎక్కువ సమయం వేచి ఉండాల్సి వస్తుంది. ఈ అంతరాయం వల్ల కలిగిన అసౌకర్యానికి మేము చింతిస్తున్నాము. విమానాశ్రయంలోని మా క్యాబిన్ సిబ్బంది, ఆన్-గ్రౌండ్ సిబ్బంది ప్రయాణికుల అసౌకర్యాన్ని తగ్గించడానికి తక్షణ సహాయం అందిస్తున్నారు.

**ఇండిగో అడ్వైజరీ :** ఇండిగో సంస్థ కూడా ప్రయాణికులకు అడ్వైజరీ జారీ చేసింది. "ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వ్యవస్థలో సాంకేతిక సమస్య కారణంగా దిల్లీ విమానాశ్రయంలో ఇండిగో విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఫలితంగా దిల్లీ, ఉత్తర భారతదేశంలోని పలు ప్రాంతాలలో ఇండిగో విమాన కార్యకలాపాలు ప్రభావితమయ్యాయి" అని ఎక్స్ లో పోస్ట్ పెట్టింది. సాంకేతిక సమస్యను పరిష్కరించేందుకు సిబ్బంది ప్రయత్నిస్తున్నారని దిల్లీ ఎయిర్ పోర్టు అధికారులు తెలిపారు.ఈ అంతరాయం వల్ల కలిగిన అసౌకర్యానికి మేము చింతిస్తున్నాము. విమానాశ్రయంలోని మా క్యాబిన్ సిబ్బంది, ఆన్-గ్రౌండ్ సిబ్బంది ప్రయాణికుల అసౌకర్యాన్ని తగ్గించడానికి తక్షణ సహాయం అందిస్తున్నారు. ఈ సమస్య పరిష్కారానికి కొన్ని గంటల సమయం పట్టొచ్చని వెల్లడించారు. ఈ సమస్య కారణంగా లఖ్నవూ, జైపూర్, చండీగఢ్, అమృత్సర్ ఎయిర్పోర్టుల్లోను విమానాల రాకపోకలు ఆలస్యం అవుతున్నాయి.

## భారీ యుద్ధ నౌకను ప్రారంభించిన చైనా!



నావికా దళంలో అమెరికాతో పోటీ పడేందుకు చైనా తన ఆయుధ సంపత్తిని విస్తరిస్తోంది. అందులోభాగంగా అత్యంత సామర్థ్యం కలిగిన 'ఫుజియాన్' (టైప్-003) యుద్ధ నౌకను తాజాగా ప్రారంభించింది. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో చేసిన ఈ విమాన వాహన నౌకను చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్ ప్రారంభించినట్లు తెలుస్తోంది.బుధవారం హైనాన్ ద్వీపంలోని సైనిక నౌకాశ్రయంలో దీనికి సంబంధించిన వేడుకలు జరిగినట్లు స్థానిక అధికార మీడియా పేర్కొంది. ఈ సందర్భంగా జిన్పింగ్ యుద్ధ నౌకను పరిశీలించినట్లు తెలిపింది. ఫుజియాన్ చైనాకు చెందిన మూడో అత్యంత అధునాతన యుద్ధ నౌక. విద్యుదయస్కాంత ఆధారిత వ్యవస్థ అయిన ఇమాల్స్ ను ఇందులో వినియోగించారు. 316 మీటర్ల పొడవు, 80వేల టన్నుల బరువు ఉన్న ఈ ఫుజియాన్కు దాదాపు 50 విమానాలను మోసే సామర్థ్యం ఉంది.

**ప్రపంచాన్ని 150 సార్లు పేల్చేయగలం:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ : ఈ ఎమాల్స్ వ్యవస్థను అమెరికా కు చెందిన 'గెరాల్డ్ ఆర్ ఫోర్డ్' శ్రేణి విమాన వాహన నౌక మాత్రమే వాడుతున్నాయి. ఇటీవల ఈ ఫుజియాన్ గురించి జిన్పింగ్ మాట్లాడుతూ.. ఇది సాయుధ దళాల ఆధునికీకరణలో కీలకమైన మైలురాయి అని అభివర్ణించారు. బీజింగ్కు ఈ నౌక వ్యూహాత్మక సాధనం అవుతుందని, తమ దేశ గౌరవాన్ని పెంచుతుందన్నారు. ఇదిలాఉండగా.. మరో విమాన వాహక నౌకను నిర్మించేందుకు చైనా సన్నాహాలు మొదలుపెట్టింది. టైప్-004గా ఇది రానుంది. ఇందులో ఎమాల్స్ సాంకేతికతతో పాటు అణు సామర్థ్యంతో దీన్ని నిర్మించాలని బీజింగ్ ప్లాన్ .

# డయాబెటిస్, ఒబెసిటీ ఉంటే.. అమెరికా వీసా కష్టమే..!




అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వలసదారులపై కఠిన నిబంధనలు అమలు చేస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కొత్త రూల్ తీసుకొచ్చారు. డయాబెటిస్ , ఒబెసిటీ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి వీసాల ను తిరస్కరించాలనే కొత్త నిబంధనలను రూపొందించారు. ఈ మేరకు అమెరికా ఎంబసీలు, కాన్సులర్ కార్యాలయాలకు అగ్రరాజ్య విదేశాంగ శాఖ తాజాగా మార్గదర్శకాలు జారీ చేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.సాధారణంగా అమెరికా వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారి ఆరోగ్య స్థితిని ఇమిగ్రేషన్ అధికారులు పరిశీలిస్తారు. టీబీ వంటి అంటు వ్యాధులు ఉన్నాయో లేదో స్క్రీనింగ్ చేస్తారు. ఈ నిబంధనలను తాజాగా సవరించారు. మరిన్ని వ్యాధులను ఈ జాబితాలో చేరుస్తూ మార్గదర్శకాలు రూపొందించారు. అంటే.. ఇకపై వీసా కోసం దరఖాస్తు చేసుకున్న వలసదారుల మెడికల్ హిస్టరీపై అధికారులు మరింత దృష్టి సారించనున్నారు. వారు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారా? వారిని అమెరికాలోకి అనుమతిస్తే ప్రభుత్వ ఖజానాపై అదనపు భారం పడనుందా? అనే అంశాలను పరిగణనలోకి తీసుకుని వీసా జారీపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ వనరులపై అదనపు భారం పడే అవకాశమున్న దరఖాస్తుదారులను అమెరికాలోకి రానివ్వకుండా వీసాను తిరస్కరించేలా నిబంధనలను కఠినతరం చేసినట్లు సమాచారం.

**వలసలపై ట్రంప్ ఉక్కుపాదం.. 80వేల వీసాల రద్దు!**

"దరఖాస్తుదారుల ఆరోగ్యాన్ని కచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంట్నుంది. హృద్రోగ సమస్యలు, శ్వాస సంబంధిత వ్యాధులు, క్యాన్సర్, డయాబెటిస్, జీవక్రియ, నాడీ సంబంధిత వ్యాధులు, మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడేవారిని సంరక్షించాలంటే లక్షల డాలర్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఇక, ఒబెసిటీ కారణంగా ఆస్తమా, స్లీప్ అప్నియా, హై బీపీ వంటి సమస్యలు ఎదురవుతాయి. ఇలాంటి వ్యాధిగ్రస్తులకు సుదీర్ఘ వైద్య సంరక్షణ అవసరం. ఆర్థిక భారం కూడా ఎక్కువే. అందుకే వలసదారుల ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసి వారు ప్రభుత్వ వనరులపై ఆధారపడుతారో లేదో గుర్తించాలి. ఒకవేళ అలాంటి వారైతే అమెరికాలోకి ప్రవేశాన్ని తిరస్కరించాలి" అని ఆ మార్గదర్శకాల్లో వెల్లడించారు.అంతేకాదు.. ఒకవేళ వలసదారులు అమెరికా ప్రభుత్వ సాయం లేకుండా వైద్య చికిత్సలను సొంతంగా భరించగలరా లేదా? అన్నది కూడా నిర్ధరించుకోవాలని వీసా అధికారులను ఆదేశించారు. ఇక, కుటుంబసభ్యుల ఆరోగ్యాన్ని కూడా పరిశీలించాలని స్పష్టం చేశారు. అయితే, ఈ వార్తలపై అమెరికా విదేశాంగ శాఖ స్పందించలేదు.సాధారణంగా అమెరికా వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారి ఆరోగ్య స్థితిని ఇమిగ్రేషన్ అధికారులు పరిశీలిస్తారు. టీబీ వంటి అంటు వ్యాధులు ఉన్నాయో లేదో స్క్రీనింగ్ చేస్తారు. ఈ నిబంధనలను తాజాగా సవరించారు. మరిన్ని వ్యాధులను ఈ జాబితాలో చేరుస్తూ మార్గదర్శకాలు రూపొందించారు. అంటే.. ఇకపై వీసా కోసం దరఖాస్తు చేసుకున్న వలసదారుల మెడికల్ హిస్టరీపై అధికారులు మరింత దృష్టి సారించనున్నారు. దీంతో ఈ రూల్స్ అమల్లోకి వచ్చాయా లేదా అన్న దానిపై స్పష్టత లేదు.ఇప్పటికే వలసదారులకు సంబంధించి అమెరికా యంత్రాంగం కఠిన విధానాలను అమలు చేస్తోన్న సంగతి తెలిసిందే.ఇక, ఒబెసిటీ కారణంగా ఆస్తమా, స్లీప్ అప్నియా, హై బీపీ వంటి సమస్యలు ఎదురవుతాయి. విదేశీ విద్యార్థులు, ఎక్స్ఛేంజీ విజిటర్ల 'డ్యురేషన్ ఆఫ్ స్టే'పై పరిమితి విధించడం, హెచ్-1బీ వీసాపై వార్షిక రుసుమును లక్ష డాలర్లకు పెంచుతూ తీసుకున్న నిర్ణయాలు వలసదారులను ఆందోళనకు గురిచేశాయి.



" ఒక పని గురించి ఎక్కువ సమయం ఆలోచిస్తూ ఉంటే... దానిని ఎప్పటికీ పూర్తి చేయలేవు."
- భగత్ సింగ్



"నీ జీవితమే నీకు టీచర్. నీ జీవనగమనంలో అది నిరంతరం పాఠాలు నేర్పుతూనే ఉంటుంది"
- సావిత్రీబాయి పూలే



"న్యాయం కోసం ఎప్పుడూ నిలబడాలి."
- బి.ఆర్. అంబేద్కర్

# అమరావతిలో ప్రతిష్టాత్మకమైన క్వాంటం వ్యాలీ ఏర్పాటు?



● చక చకా కొనసాగుతున్న పనులు ● రూ 25 కోట్లతో విద్యాకర్ ప్లాట్ ఫామ్‌ను నిర్మిస్తున్న క్వాంట్రో లాక్స్ సంస్థ
● 50 వేల మంది విద్యార్థులకు శిక్షణ ● క్వాంటం వ్యాలీ నిర్వహణపై సర్వత్ర ఆసక్తి
● క్వాంటం టాలెంటెడ్ హబ్ ను ఏర్పాటు చేస్తున్న అమెరికా విసెర్ సమస్త
● జనవరి 1న క్వాంటం వ్యాలి ప్రారంభం ● 1977 వర్సిటీలో శిక్షణ పొందిన 1056 మంది ఫ్యాకల్టీలు సిద్ధం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర రాజధాని అమరావతిలో తొలిసారిగా ప్రతిష్టాత్మకమైన క్వాంటం కంప్యూటర్ ను ఏర్పాటు చేసేందుకు కూటమి ప్రభుత్వం సకల సన్నాహాలు చేస్తోంది. ప్రభుత్వం ఇప్పటి నుంచే పనులు మొదలుపెట్టింది. 2026 జనవరి 1న క్వాంటం ర్యాలీని ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వం ఎప్పటికే ప్రకటించింది. అంతర్జాతీయ స్థాయిలో తొలి ఐదు క్వాంటం కంప్యూటర్ హబ్ లలో అమరావతినీ తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. దీనిపై ఇప్పటికే కీలకమైన అధికారులతో చర్చించి దిశా నిర్దేశం చేశారు. దీంతో రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ ఎకో సిస్టం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు కాబోతుంది.

అమరావతి క్వాంటం వ్యాలీ నిర్మాణంపై సర్వత్రా ఆసక్తి పెరుగుతోంది. పరస్పర సహకారం, గ్లోబల్ భాగస్వామ్యం ప్రాతిపదికన పలు అంతర్జాతీయ సాంకేతిక సంస్థలు జాతీయస్థాయిలో తొలి క్వాంటమ్ కంప్యూటింగ్ ఎకోసిస్టమ్ అభివృద్ధి చేసేలా కార్యాచరణ అమలు చేస్తున్నట్లు ప్రభుత్వవర్గాలు వెల్లడిస్తున్నాయి.అంతర్జాతీయ స్థాయిలో అమరావతి క్వాంటం కంప్యూటింగ్ ఏకో సిస్టమ్ ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దీనిద్వారా రాష్ట్రం సంపూర్ణంగా క్వాంటం సేవలను అందించే కేంద్రంగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. సెమీ కండక్టర్ల తయారీ, వినియోగం, కృత్రిమ మేధ ఆధారిత సేవలు, భవిష్యత్ తరాలకు ఏఐ/ఎంఎల్, సైబర్ సెక్యూరిటీ, ఆర్ఎఫ్ ఇంజనీరింగ్, క్వాంటమ్ మెటీరియల్సులో రాష్ట్ర విద్యార్థులను నిపుణులుగా తీర్చిదిద్దడమే క్వాంటం వ్యాలీ ఉద్దేశంగా చెబుతున్నారు.

అమరావతిలో క్వాంటం ట్యాలెంట్ హబ్ ను అమెరికాకు చెందిన విసెర్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. దీనిద్వారా 50 వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. 100 మంది అత్యున్నత స్థాయి పరిశోధకుల ను తయారుచేస్తుంది. ఎన్వీఐడీఐఏ సంస్థ ఏఐ, క్వాంటం సిమ్యులేషన్ ప్లాట్ఫాం సమీకృతం చేస్తుంది. రాజధానిలో హైబ్రిడ్ సూపర్ కంప్యూటింగ్ స్టోరేజ్ నిర్మిస్తుంది. అదేవిధంగా ఏడబ్ల్యూఎస్ సంస్థ అమరావతి ఏడబ్ల్యూఎస్ యాక్సిలరేటర్‌ను ప్రారంభిస్తుంది. 50వేల మంది యువత, మహిళలకు ఏడబ్ల్యూఎస్ బ్రాకెట్ ద్వారా సర్టిఫికెట్లు జారీచేస్తుంది. క్వాంట్రోలాక్స్ సంస్థ రూ.25 కోట్లతో 'విద్యాకర్' ప్లాట్‌ఫాంను నిర్మిస్తుంది. ఇది ఓపెన్-ఆర్కిటెక్చర్ బెంచ్‌మార్క్ సిస్టమ్. ఇక పీక్యూ స్టేషన్ సంస్థ టెస్ట్‌బెడ్, డెమోల్యాబ్‌లతో కూడిన పోస్ట్-క్వాంటమ్ క్రిప్టోగ్రఫీ హబ్‌ను నెలకొల్పుతోంది. ఈ సంస్థల సహకారంతో 50 వేల మందికి పైగా విద్యార్థులకు మౌలిక క్వాంటం నైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వడం, వీరిలో 3 వేల మందికి అత్యున్నత శిక్షణ, గ్లోబల్ పరిశోధన, అభివృద్ధికి 100 మంది ఉన్నత పరిశోధకులను సన్నద్ధం చేస్తారని అంటున్నారు. జాతీయ క్వాంటం మిషన్, రాష్ట్ర క్వాంటం వ్యాలీకి ఉపకరించేలా శాశ్వత క్వాంటమ్ ట్యాలెంట్ హబ్ ఏర్పాటు లక్ష్యమని వెల్లడించాయి. 108 టీచింగు ల్యాబ్ల ఏర్పాటుకు 108 సంస్థల నుంచి 134 ప్రతిపాదనలు వచ్చాయి. అల్గోరిథమ్ పరిశోధనకు 55 సంస్థల నుంచి 84 ప్రతిపాదనలు అందాయి. 197 వర్సిటీల్లో శిక్షణ పొందిన 1056 మంది ఫ్యాకల్టీ సభ్యులు సిద్ధంగా ఉన్నారు. 137 కాలేజీల నుంచి 1127 హ్యాకథాన్ ఆలోచనలు తీసుకున్నారు. ఇందులో 3 వేల మందికి పైగా విద్యార్థులు పంచుకుంటారు. దిమిరా (ఐఐటీ-బోంబే), ఇండ్ రోబో, రియలిస్టిక్, క్వాంటోల్ స్పియర్, క్యూరియం వంటి స్టార్టప్స్ భారత క్వాంటం సప్లయ్-చైన్ జిల్లా కోసం కంట్రోల్ ఎలక్ట్రానిక్స్, వైరింగ్ వ్యవస్థలు, యాంప్లిఫయర్లను అభివృద్ధి చేస్తున్నాయి.

ఇలా ఒక్క ఏడాదిలోనే భావన నుంచి అమలు స్థాయికి విజన్ నుంచి విలువైన భాగస్వామ్యాల వరకు ఏపీ ఎదిగింది. వ్యవస్థల స్థాపన, పరికరాలు తయారీ, విద్యార్థులకు శిక్షణ, టెక్నాలజీ ఎగుమతులు తదుపరి అధ్యాయం, డీఆర్డీవోతో భాగస్వామ్యం నుంచి క్వాంటమ్ ఫ్యాబ్ ప్రతిపాదన వరకు ఫిజిత్సుతో జాయింట్ వెంచర్, పాస్కల్ సభ అభివృద్ధి నుంచి వైజర్ ప్రారంభం దాకా ప్రతి కార్యాచరణా భారత క్వాంటమ్ ఫౌండేషన్ కు ఒక్కో ఇటుకరాయివంటిది. 2030 నాటికి అమరావతి కేవలం క్వాంటమ్ కంప్యూటర్లకే గాక యావత్ పరిశ్రమకే కేంద్రం అయ్యే పరిస్థితులు ఉన్నాయని అంటున్నారు. భారత్ ప్రపంచం కోసం భవిష్యత్ ను నిర్మించే క్రమంలో ఏపీ నిర్మాణ కేంద్రంగా మారుతుందని ప్రభుత్వ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. జనవరి 1న తలపెట్టి ఈ భారీ ప్రాజెక్టు కోసం ప్రత్యేక టీం ను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ముఖ్యంగా ఈ విభాగంలో విద్యార్థులను భాగస్వాములు చేస్తారు. సుమారు 125 మంది ఉన్నత శిక్షకులను రప్పించేందుకు ఏర్పాటు సాగుతున్నాయి.

## పల్లవిలో ద్వాదశ వార్షిక దినోత్సవ సంబరాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బోడుప్పల్ లోని పల్లవి మోడల్ స్కూల్ లో శుక్రవారము రోజున, నవంబర్ 7 వ తేదీన సువిశాలమైన పాఠశాల మైదానంలో, చల్లని సాయంత్రాన "ప్రవాహ్" అనే పేరుతో పాఠశాల 12వ వార్షిక దినోత్సవాలు అతి పెద్ద వేదిక పైన గగనవీధులనంటునట్లుగా ఘనంగా జరిగాయి. దీనికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ బాల లత , పాఠశాల డైరెక్టర్ సుశీల్ కుమార్ , పాఠశాల ప్రిన్సిపల్ తనూజ , ఇతర శాఖల ప్రిన్సిపల్స్ హాజరైనారు.ఈ కార్యక్రమమును ముందుగా దీప ప్రజ్వలనంతో ప్రారంభించి తదనంతరం అతిథులను సత్కరిస్తూ స్వాగతం పలికారు. తరువాత తరగతుల వారిగా చిన్నారులు నృత్యాల ద్వారా, పాటల ద్వారా గంగ అవతరణ, విస్తరణ, ప్రాముఖ్యత అనే అంశాన్ని ప్రధాన అంశముగా తీసుకొని సమాజ పౌరులుగా మనం నీటిని ఎలా సంరక్షించుకోవాలి? నదుల ప్రాముఖ్యతను తెలియజేసేలా పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాలలో చిన్నారులు ప్రదర్శించిన యోగ, కాశీక్షేత్ర గంగా హారతి ఘట్టాలు, పంచభూతాల ప్రాముఖ్యత, సముద్రజీవులు వాటి గమనం మున్నగు విషయాలు వ్యక్తపరిచేలా ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను మంత్ర ముగ్దులను చేశాయి. ఈ సందర్భముగా ప్రత్యేక ప్రతిభ కనబరిచి ఉన్నత స్థానాలలో నిలిచిన చిన్నారులను, ఉపాధ్యాయులను వేదిక పైన సత్కరించారు. చిన్నారులు కూడా వివిధ దేశాల వేష భాషలను, సాంప్రదాయాలను, నదుల విశిష్టతను కళ్ళకు కట్టినట్టుగా చూపించుటకు చక్కటి నృత్యాలను చేసి చూపరులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భముగా ముఖ్య అతిథి ఎం.బాలలత గారు మాట్లాడుతూ జీవితంలో మనకు ఎదురయ్యే ఆటంకాలను ఎదుర్కోగలిగితే మనము ఉన్నత స్థానంలో ఉంటామని తన జీవిత అనుభవాలను తెలియజేశారు. పాఠశాలతో పాటు తల్లిదండ్రులు కూడా బాధ్యతగా పిల్లలను పెంచగలిగితే వికసిత భారత్ మనము తయారు చేయగలుగుతామని తెలిపారు. తల్లిదండ్రులకు ఉత్సాహం వలన విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు. విద్యార్థులు నిజాయితీగా ఉండటం వల్ల అందరి మన్ననలు పొందుతారని తెలిపారు. విద్యార్థులు టెక్నాలజీని దుర్వినియోగం చేసుకోరాదని తెలిపారు.

## పాలనలో నూతన ప్రమాణాలు సెట్ చేసిన ఏపిఎస్‌డిపిఎస్

● స్వర్ణాంధ్ర లక్ష్యాల దిశగా ముందడుగు ● ఉద్యోగుల శిక్షణ నుంచి స్వర్ణాంధ్ర విజన్ వరకు - ఒక నిశ్శబ్ద విప్లవం

ANDHRA PRADESH STATE DEVELOPMENT PLANNING SOCIETY
APSDPS
PLANNING FOR PROGRESS

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రభుత్వ వ్యవస్థ మెరుగుపడాలంటే, ముందు ఆ వ్యవస్థను నడిపేవారి ఆలోచనలు, నైపుణ్యాలు మెరుగుపడాలి" అనే సిద్ధాంతంతో ఏపిఎస్‌డిపిఎస్ (ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ) వేసిన అడుగులు, పాలనలో కొత్త దిశ చూపుతోంది. ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్ అవసరాలకు సిద్ధం చేసే దిశగా ఏపీ ఎస్ డీ పీ ఎస్ చేపట్టిన చర్యలు రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నాయి. ఉద్యోగుల నైపుణ్య వృద్ధి నుంచి అభివృద్ధి ప్రణాళికల వరకు పలు వినూత్న కార్యక్రమాలతో పాలనలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. గతంలో ప్రభుత్వ శిక్షణ అంటే కొన్ని తరగతులు, పేపర్లు, సర్టిఫికేట్‌తో ముగిసిపోయేది. కానీ నేతృత్వంలో ఐగాట్ కర్మయోగి అమలు శిక్షణను ఒక ఆటోమేటెడ్, నిరంతర, వ్యక్తిగత వృద్ధి ప్రయాణంగా మార్చింది. ఏపిఎస్‌డిపిఎస్ ఆధ్వర్యాన ఉద్యోగుల శిక్షణ కార్యక్రమంలో మన రాష్ట్రం రికార్డులు సృష్టించింది. 8 నెలల్లో ఐ గాట్ ప్లాట్‌ఫార్మ్‌లో కోర్సు పూర్తి చేసిన వారి సంఖ్య 2.98 లక్షల నుంచి 58 లక్షలకు చేరడం విశేషం. కేవలం 24 గంటల్లో 8 లక్షల మంది ఉద్యోగులను ప్లాట్‌ఫార్మ్‌లోకి తీసుకురావడం మరో మైలురాయి. ఈ విజయంతో దేశానికి ఆదర్శంగా ఏపీ నిలిచింది. గోవా ప్రతినిధులు ప్రత్యేకంగాని సందర్శించి అమలు విధానాలను అధ్యయనం చేశారు.

ప్రతి నియోజకవర్గానికి భవిష్యత్ బ్లూప్రింట్ స్వర్ణాంధ్రఏ2047 విజన్‌ను కార్యరూపంలోకి తీసుకువెళ్లేందుకు రాష్ట్రంలో తొలిసారిగా ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేక విజన్, యాక్షన్ ప్లాన్ రూపొందించింది. 175 నియోజకవర్గ యూనిట్లు, 26 జిల్లా యూనిట్లు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయి మానిటరింగ్ వ్యవస్థను ప్రారంభించారు. దాంతో అభివృద్ధి అనేది ఇక పేపర్ మీద ప్రణాళిక కాదు.. క్షేత్రస్థాయిలో ఫలితాలు కనిపించే విధానంగా మారుతోంది.

టీటీడీ శ్రీవారి సేవకు ఆధునిక శిక్షణ

భక్తులకు మెరుగైన సేవ అందేలా ఏపిఎస్‌డిపిఎస్ టిటిడి, ఐఐఎం-అహ్మదాబాద్ కలిసి శ్రీవారి సేవకు నూతన శిక్షణ మోడల్‌ను రూపొందించాయి. ఫీల్డ్ స్టడీ, మాన్యువల్స్ రూపకల్పన, శిక్షణ కార్యక్రమాలతో మొదటి విడతలో 130 మందికి మాస్టర్ ట్రైనింగ్ అందించారు. త్వరలో 1,700o సేవకులు శిక్షణ పొందనున్నారు. భక్తులకు మెరుగైన సేవ అందించడమే ఈ శిక్షణ యొక్క ప్రధాన లక్ష్యం.

ప్రజా పాలనలోకి యువశక్తి

ప్రతి నియోజకవర్గానికి ఒక యంగ్ ప్రొఫెషనల్స్ లను నియమించి, 6 రోజుల బూట్ క్యాంప్ శిక్షణతో వారిని ప్రజల ప్రభుత్వం మధ్య విజన్‌ను తయారు చేసింది. క్షేత్రస్థాయిలో డేటా ఆధారిత ప్లానింగ్‌కు ఈ మైపిఎస్ కీలక మద్దతు అందిస్తున్నారు.ప్రభుత్వ ఉద్యోగుల పని తీరుకు

ఉద్యోగుల పనితీరు అంచనాకు ఎపిఎస్‌డిపిఎస్ రూపొందించిన జీఈపిఎస్ సిస్టమ్‌తో పనితీరు ఉన్నవారికి గుర్తింపు ఇస్తుంది. ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి వారి పనితీరును బట్టి స్కోర్ కార్డ్ లను ఇస్తుంది. ఉద్యోగులు అలసత్వాన్ని, నిర్లక్ష్యానికి చెక్ పెట్టడంతో పాటు సేవా నాణ్యతకు ప్రమాణాలు అనే మూడు దిశల్లో స్పష్టమైన ఫలితాలు కనిపిస్తున్నాయి.

గుడ్ గవర్నెన్స్‌కు గ్లోబల్ హబ్‌గా ఏపీ అడుగులు

భవిష్యత్‌లో ఆంధ్రప్రదేశ్‌ను మంచి పాలన ఆలోచనలకు, పరిశోధనలకు, శిక్షణకు కేంద్రంగా తీర్చిదిద్దాలన్న ఆలోచనతో గ్లోబల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్ ప్రతిపాదన పుట్టింది. భారతీయ, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు, థింక్ ట్యాంక్‌లతో భాగస్వామ్యాలపై చర్చలు జరుగుతున్నాయి. ప్రజలకు మెరుగైన సేవలు అందించి గుడ్ గవర్నెన్స్ లోనే గ్లోబల్ హబ్‌గా ఏపీని నిలిపేందుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. రాష్ట్ర మంత్రిత్వ శాఖలలో వ్యూహాత్మక పనులకు 24 ప్రొఫెషనల్స్ నియామకం జరగగా, ప్రతిభావంతులను ప్రభుత్వ పాలనలోకి తీసుకురావడానికి స్వర్ణాంధ్ర ఫెలోషిప్ ప్రవేశపెట్టడం మరో ముందడుగు. డిజిటల్ మార్పు వల్ల ఉద్యోగ నియామకాలు, హ్రశీఫ్ బ్యూత్ శ్రీశ్రీస్ పనితీరు అన్నీ ఒక క్లిక్ దూరంలో అయ్యాయి.

# ఘనంగా ప్రతిభ, పరంపర పరివర్తనల కార్యక్రమం

పనాష్ 2025ను ప్రారంభించిన కేంద్ర రక్షణ మంత్రి శాస్త్రీయ సలహాదారు డాక్టర్ జి. సతీష్ రెడ్డి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : "భారతదేశ తొలి యాంటీ శాటిలైట్ మిషన్ టెస్ట్ అయిన 'మిషన్ శక్తి'కి జాతీయ భద్రత సలహా మండలి సభ్యుడు , రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ డాక్టర్ జి. సతీష్ రెడ్డి నాయకత్వం వహించిన విషయం తెలిసిందే. అత్యున్నత సాంకేతికత సహా అత్యంత కచ్చితత్వం ఉన్న మిషన్ శక్తి రాకతో ప్రపంచంలో ఈ సాంకేతికత కలిగిన నాలుగు దేశాల జాబితాలో భారత్ చేరింది. అలాంటి 'మిస్సైల్ మ్యాన్' అయిన డాక్టర్ జీ.సతీష్ రెడ్డి శుక్రవారం నాడు హైదరాబాద్ లో ముఖ్య మైన కార్యక్రమానికి హాజరయ్యారు. సౌందర్యానికి సృజనాత్మకత కు అద్భుతమైన ప్రతిభా ప్రదర్శనగా సాధన ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ పాఠశాల తన అత్యంత ప్రతిష్టాత్మక వార్షికోత్సవ వేడుక పనాష్ 2025ను కేంబ్రిడ్జ్ విభాగం సమర్పణలో నవంబర్ 7న ఘనంగా నిర్వహించింది. సంస్కృతి, జ్ఞానం మరియు భావోద్వేగాల మేళవింపుగా గతం, వర్తమానం ,భవిష్యత్తును ఏక బంధం చేసే శాశ్వత బంధాన్ని జరుపుకునే అంశంతో నిండిపోయింది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా డాక్టర్ జి. సతీష్ రెడ్డి తో పాటు సాధన ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ పాఠశాల చైర్మన్ సునంద్ సురపనేని, డైరెక్టర్ పద్మప్రియ సురపనేని ,ఎండీ సాధన సురపనేని పాల్గొన్నారు. భారతదేశ సాంకేతిక పురోగతికి ఆయన చేసిన విశేష కృషి దేశానికి గర్వకారణమైందని వక్తలు పేర్కొన్నారు. ప్రిన్సిపల్ సరితా కుమార్ మేనేజింగ్ డైరెక్టర్ సాధనాదేవి సురపనేని అందుకున్న యంగ్ ఎడ్యుప్రెన్యూర్ అవార్డు పాఠశాలకు గౌరవ కారణమని తెలిపారు. అచీవర్స్ విభాగంలో విద్యార్థులు విద్యా , క్రీడా సహ పాఠ్య కార్యకలాపాల్లో సాధించిన విశేష విజయాలకు సత్కారం చేశారు. 6వ తరగతి విద్యార్థిని ఆద్యా ఎస్. దర్శన్ ప్రతిభావంతమైన స్కేటర్ పాఠశాలకు గర్వకారణమైందన్నారు. సాంస్కృతిక కార్యక్రమం "జర్నీ థ్రూ జెనెసిస్" నిర్వహించారు. ఉప ప్రధానాచార్యులు మాధవి లత మాట్లాడుతూ పనాష్ 2025 విద్య, సృజనాత్మకత, మరియు సమైక్యతా భావాల మహోత్సవంగా నిలిచిందన్నారు.

# ప్రచారం చివరి అంకానికి జూబ్లీహిల్స్‌లో హీటెక్కిన ప్రచారం

● గెలుపు, ఓటమిలపై తెలుగు రాష్ట్రాల ప్రజల ఉత్కంఠ ● ప్రధాన పార్టీల ముమ్మర ప్రచారం
● అభ్యర్థులు, పార్టీల ముఖ్యనాయకులు, వారి అనుచరులు నియోజకవర్గంలోని ఓటర్లను కలుసుకుస్తున్న వైనం




తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: తెలుగు రాష్ట్రాల ప్రజలు తీవ్ర ఉత్కంఠగా ఎదురుచూస్తున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక చివరి అంకానికి చేరింది. మరో రెండు రోజుల్లో ప్రచారం ముగియనున్న నేపథ్యంలో ప్రధాన పార్టీలు ముమ్మరంగా ప్రచారం చేస్తు న్నాయి. ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అభ్యర్థులు, పార్టీల ముఖ్యనాయకులు, వారి అనుచరులు నియోజకవర్గంలోని ఓటర్లను కలుసుకుంటున్నారు. కాలనీలు, బస్తీల నుంచే మెజారిటీ ఓట్లు సాధించేలా ప్రచారం ముమ్మరం చేశారు. రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గాల నుంచి తరలి వచ్చిన ఆయా పార్టీల నాయకులకు జూబ్లీహిల్స్ సెగ్మెంట్లోని బస్తీలు, బూత్ల వారీగా కొద్ది రోజుల క్రితమే బాధ్యతలు అప్పగించారు. ప్రతీ 10వేల ఓట్లకు ఒక ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ నేతకు ఇన్చార్జిగా నియమించి ప్రచారం చేయిస్తున్నారు. వారంతా తమ తమ నియోజక వర్గంలోని మండలాల్లో ముఖ్యనాయకులుగా ఉన్నవారిని నగరానికి రప్పించి తిప్పుతున్నారు. ఇదే సమయంలో వారికి 100-1200 ఓట్లు బాధ్యతను కల్గా బెట్టారు. మెజార్టీ బార్గెటీసు కూడా విధించారు. ప్రత్యర్థి పార్టీ కంటే మునకే ఎక్కువ ఓట్లు రావాలని, మెజార్జి సాదించి సత్తాచాటాలని సూచించారు. దీంతో సదరు నాయకులు తమ సొంత మండలంలో పనిచేసిన మాదిరిగా జూబ్లీహిల్స్‌లోని బస్తీలు, గల్లీల్లో కాలుకు బలపం కట్టుకున్నట్లుగా తిరుగుతుండం ఆసక్తికరంగా మారింది. గల్లీలు, బస్తీలు, కాలనీల్లో ప్రచారం చేస్తున్న సందర్భంగా కొంతమంది నాయకులు ఓటర్ల సామాజిక వర్గాన్ని తెలుసుకుని ఆకట్టుకోవడం చర్చనీయాంశంగా మారింది. మైనార్టీ, యాదవ్, గౌడ, కమ్మ తదితర సామాజిక వర్గాలున్న కటుంబాల అడ్రస్‌ను ప్రచార సమయంలో స్థానిక కార్యకర్తల ద్వారా తెలుసుకుంటున్న నాయకులు.. తమది కూడా మీ సామాజిక వర్గమేనని వారితో మాటలు కలిపి సరదాగా ముచ్చటిస్తున్నారు. తమ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇళ్లలో ఉండేవారితో పాటు దుకాణదారులు, నీ వ్యాపారులు, ఉద్యోగులందరిని కూడా ఇప్యాయంగా పలకరిస్తూ ఓటు బ్యాంకను పెంచుకుంటున్నారు జూబ్లీహిల్స్ ఎన్నిక అభ్యర్థుల కంటే ఇ?ఛార్జిలుగా భాధ్యతలు నిర్వర్తిస్తున్న ముఖ్య నాయకులకు ద్వితీయ శ్రేణి నాయకులకు సవాల్ గా మారిందని చెప్పవచ్చు. ఆయా ప్రాంతాల్లో ఓట్ల మెజ రిటీని బట్టి వారికి పార్టీలో ప్రాముఖ్యత దక్కనుందని భావిస్తున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికను ఇటు అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు అటు ప్రధాన ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గెలుపు అవకాశాలను మెరుగు పరుచుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో బాగంగా ప్రధాన పార్టీల నేతలు ప్రచారంలో కాలు దువ్వుతున్నారు. ఫలానా పార్టీతో ఏమి లాభం లేదని, మమ్మల్ని గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని ఒకరు చెబుతుండగా, తాము నమ్మకానికి అమ్మలాంటి వారమని, ఎన్నికల్లో ఆశీర్వదించాలని మరో పార్టీ నేతలు పేర్కొంటున్నారు. పలు సందర్భాల్లో ఒకరిపై మరొకరు మాటల తూటాలు పేల్చుతుండడం ఆసక్తిక రంగా మారింది. ఇలా, ఉదయం నుంచి రాత్రి వరకు తమదైన శైలిలో ప్రచారం చేస్తూ మూడు ప్రధాన పార్టీల నాయకులు ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

# ఘనంగా జాతీయ కేన్సర్ చైతన్య దినం

● ముఖ్య అతిథిగా పాల్గొన్న విజిలెన్స్ డీజీ శిఖా గోయెల్ ● కేన్సర్ సంరక్షణపై "చెక్ ఓ లేట్" నిర్వహణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జాతీయ కేన్సర్ చైతన్య దినాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ లోని అపోలో కెన్సర్ సెంటర్స్ వారు సైతం దీనిని నిర్వహించారు. ముఖ్యంగా కేన్సర్ సంరక్షణలో స్క్రీనింగ్, త్వరగా గుర్తించడం అనేవాటి ప్రాధాన్యతని శిఖా గోయెల్, ఐపిఎస్, డైరెక్టర్ జనరల్, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ వివరించారు. . ఇందుకోసం "చెక్ ఓ లేట్" ప్రత్యేక చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. డా. కె. శిల్ప రెడ్డి, కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ పరిచయవాక్యాలతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది, అనంతరం డా. పి. విజయ్ ఆనంద్ రెడ్డి, డైరెక్టర్, అపోలో కేన్సర్ సెంటర్స్, వారి స్వాగతోపన్యాసం చేసారు. హాజరైన ప్రముఖులలో మాజీ ఛైర్పర్సన్, సిఐఐ తెలంగాణ?? డా. వనితా దాట్ల ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అనుభవాలని, దృష్టికోణాలని పంచుకున్నారు. అపోలో కెన్సర్ ప్రముఖ వైద్యుల్లో డా. సాయి లక్ష్మి దాయన (సీనియర్ కన్సల్టెంట్ – గైనీ ఆంకాలజీ), డా. రేఖా బన్సాల్ (కన్సల్టెంట్ – మెడికల్ ఆంకాలజీ), డా. రష్మి సుధీర్ (కన్సల్టెంట్ – బ్రెస్ట్ రేడియాలజీ)కూడా వున్నారు. విజయవంతమైన కేన్సర్ చికిత్సలో క్రమంతప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోవడం, సరైన సమయంలో చికిత్స అనేవాటి పాత్ర చాలా కీలకమన్నది నొక్కిచెబుతూ, ఈ సెషన్లో రోగుల అనుభవాలని వివరించేరు. ముఖ్య అతిథి శ్రీ శిఖా గోయెల్, "చెక్ ఓ లేట్" బాక్స్ ని ఆవిష్కరించడం ఈ కార్యమానికి విశేషమైన అంశం. దీని తరవాత ఈవెంట్ బాడ్జ్ మీద వున్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడంతో అది చైతన్యపూరితమైన వీడియోకి తీసుకెళ్ళింది. ఈ కార్యక్రమానికి డార్క్ చాకొలేట్ ని ఒక ఉపమానంగా వాడుకోడంలో ముఖ్యఉద్దేశాన్ని డా. శిల్ప రెడ్డి వివరించేరు. గౌరవ అతిథి, డా. వనిత దాట్ల, వేదికమీద వున్న వైద్యులకి లాంఛనప్రాయమైన బాక్స్ లని బహుకరించి, త్వరగా గుర్తించిన సందర్భాల్లో తనకి తెలిసిన వ్యక్తుల అనుభవాలని పంచుకున్నారు. ఈ సందర్భాన్ని గుర్తుచేసుకోవడం కోసం కొన్ని గ్రూప్ ఫోటోలు తీసుకున్నారు. ముఖ్య అతిథి శిఖా గోయెల్, ఆహూతులని ఉద్దేశించి ప్రసంగించారు, కేన్సర్ ని త్వరగా గుర్తించడంలో చైతన్యాన్ని వ్యాప్తిచేయడం కోసం అపోలో కేన్సర్ సెంటర్స్ వారు చేపట్టిన సృజనాత్మక వైఖరిని అభినందించారు. డా. నిఖిల్ ఘద్యల్పాటిల్, సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్, వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. ప్రివెంటివ్ ఆంకాలజీ, రోగి కేంద్రంగా చొరవలు తీసుకోడానికి అపోలో కట్టుబడివుందని ఆయన పునరుద్ఘాటించేరు.

# మరో బస్సు ప్రమాదం

● కారును ఓవర్ టేక్ చేయడంతో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టిన బస్సు
● సురక్షితంగా బయటపడిన ప్రయాణికులు

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః తెలుగు రాష్ట్రాల్లో వరుసగా బస్సులు ప్రమాదాలకు గురవుతుండటం ప్రయాణికులలో ఆందోళన కలిగిస్తోంది. తాజాగా వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఒక బస్సు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని అవతలి వైపుకు దూసుకెళ్లింది. కారును ఓవర్ టేక్ చేసే క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటన హైదరాబాద్ సమీపంలోని ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔశాపూర్ వద్ద చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సు 38 మంది ప్రయాణికులతో జనగామ నుంచి ఉప్పల్ వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఔశాపూర్ వద్ద ముందున్న కారును డ్రైవర్ ఓవర్‌టేక్ చేసే ప్రయత్నంలో బస్సు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని అవతలి వైపు రోడ్డులోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ప్రయాణికులందరూ సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌పై సీపీ సజ్జనార్ ఆగ్రహం

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్‌ధావన్‌పై హైదరాబాద్ పోలీసు కమిషనర్ సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అభిమానాన్ని సొమ్ము చేసుకునే వీళ్లు ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారని ప్రశ్నించారు. "బెట్టింగ్ మహమ్మారికి ఎందరో యువకులు బలవుతున్నారు. వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. వేల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. సమాజాన్ని ఛిద్రం చేస్తోన్న బెట్టింగ్ భూతాన్ని ప్రచారం చేసిన వీరు వీటన్నింటికీ బాధ్యులు కారా..? సమాజ మేలు కోసం, యువత ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి నాలుగు మంచి మాటలు చెప్పండి. అంతే కానీ మిమ్మల్ని అభిమానించే వాళ్లను తప్పుదోవ పట్టించి.. వారి ప్రాణాలను తీయకండి" అని ఎక్స్‌లో సజ్జనార్ పోస్టు పెట్టారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ కలకలం

బీఆర్ఎస్ నేతల ఇళ్లలో ఫ్లయింగ్ స్క్వాడ్ సోదాలు

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించడానికి ప్రధాన పార్టీలు తమ సర్వశక్తులను ఒడ్డుతున్నాయి. ఓ వైపు ముఖ్యమంత్రి, మంత్రులు.. మరోవైపు విపక్షంలోని బీఆర్ఎస్, బీజేపీ ముఖ్య నేతలు నియోజకవర్గ పరిధిలో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ప్రచార పర్వం నేపథ్యంలో ఓటర్లను తాయిలాలతో మభ్యపెట్టేందుకు ప్రధాన పార్టీలు సన్నద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది. దీంతో ఎన్నికల సంఘం అప్రమత్తమై కీలక నేతల కదలికలపై నిరంతరం దృష్టి సారించింది. ఈ క్రమంలోనే ఓటర్లకు డబ్బు పంచేందుకు భారీ ఎత్తున నిల్వ చేశారనే సమాచారం మేరకు ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు స్థానిక పోలీసులతో కలిసి బీఆర్ఎస్ కీలక నేతల ఇళ్లలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. శుక్రవారం ఉదయం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మోతీనగర్‌లోని ఆయన ఇంట్లో ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు సోదాలు నిర్వహించారు. ఇంట్లో ప్రతి అంగుళాన్ని క్షుణ్ణంగా గాలిస్తున్నారు. అదేవిధంగా కూకట్‌పల్లిలోని బీఎస్పీ కాలనీలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ రవీందర్‌రావు ఇంట్లోనూ పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ రవీందర్‌రావు తన ఇంట్లో సోదాలు జరుగుతున్న తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్ అమలులో లేని ప్రాంతంలోకి పోలీసులు, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ఎలా వస్తారని ఆయన మండిపడ్డారు.

కళాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా

## 'కళా స్పందన ఆర్ట్ ఫెయిర్'



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కళాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా బంజారాహిల్స్ లోని కళింగ కల్చరల్ సెంటర్లో 'కళా స్పందన ఆర్ట్ ఫెయిర్' ప్రారంభమైంది. నవంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కొనసాగనున్న ఈ ఆర్ట్ ఫెయిర్ ను దక్షిణాది నటి బ్రిందా రాజేశ్వరి, సంస్థ ఫౌండర్ అండ్ ఆర్గనైజర్ సుదీప్ చక్రవర్తి ముఖ్య అతుథులుగా హాజరై శుక్రవారం నాడు లాంఛనంగా ప్రారంభించారు. ప్రవేశం పూర్తిగా ఉచితం. వాలెట్ పార్కింగ్ అందుబాటులో ఉంది. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన కళాకారులు అందమైన, అరుదైన, తెలియని సమకాలీన కళా సృష్టులను ఈ వేదికలో ప్రదర్శించడాన్ని దక్షిణాది నటి బ్రిందా రాజేశ్వరి సందర్శించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కళా రంగంలో ఉన్న వారు తక్కువ వ్యయంతో తమ కళను ప్రదర్శించుకునే అవకాశం కల్పించడం, కమీషన్ లేకుండా కళాకారుల నుంచి నేరుగా కళా సేకరణ చేసుకునే అవకాశం ఇవ్వడం దీని లక్ష్యం అన్నారు. ఇది 2015 నుంచి ముంబై, పూణేలో విజయవంతంగా నిర్వహిస్తున్నారని, ఇప్పుడు హైదరాబాద్, ఢిల్లీలో కూడా.. ఈ ఆర్ట్ ఫెయిర్‌లో వేలాది కళాకృతులు ప్రదర్శనలో ఉన్నాయన్నారు. ఫిగరేటివ్ నుంచి అబ్స్ట్రాక్ట్ పెయింటింగ్స్, అల్కహాల్ ఇంక్ ఆర్ట్, ఆయిల్, వాటర్, అక్రిలిక్, మిక్స్ మీడియం పెయింటింగ్స్, రెసిన్ ఆర్ట్, గ్లాస్ ఆర్ట్, మధుబని ఆర్ట్, మండల ఆర్ట్, గోల్డ్ ఆర్ట్, శిల్పకళ, సిరామిక్ ఆర్ట్, డెకరేటివ్ ఆర్ట్స్, పారంపరిక కళలు, హోమ్ డెకోర్, ఆర్టిఫాక్ట్స్ వంటి అనేక కళారూపాలు అందుబాటులో ఉంటాయన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అగ్రకళాకారులు నుంచి ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న కళాకారుల వరకూ అనేక మంది తమ కళను ప్రదర్శించనున్నారని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే వంద మందికి పైగా కళాకారులు సుమారు 2000 కళాకృతులు ప్రదర్శించారని దక్షిణాది నటి బ్రిందా రాజేశ్వరి తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రముఖ కళాకారుడు జీవై గిరి, సెలబ్రిటీ ఆర్టిస్ట్ రామ్‌జీ శర్మ పాల్గొన్నారు.

## "నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఫర్ ఎలక్ట్రికల్ సేఫ్టీ"

● తెలంగాణ చాప్టర్ ప్రెసిడెంట్‌గా పూజారి నరసింగరావు
● సెక్రటరీగా వంగరి స్వర్ణ లత ఎంపిక




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఫర్ ఎలక్ట్రికల్ సేఫ్టీ (ఎన్ఎఫ్ఈ ) అనేది ఉన్నత నైపుణ్యం కలిగిన ఇంజనీర్ల సమూహం. భారతదేశంలోని అన్ని ప్రాంతాలలో విద్యుత్ భద్రత, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సీఈఏ) నిబంధనలు, భారతీయ ప్రమాణాల బ్యూరో (బీఐఎస్) మరియు అంతర్జాతీయ ఎలక్ట్రోటెక్నికల్ కమిషన్ (ఐఈసీ) ప్రమాణాలపై గాఢమైన అవగాహనను కల్పించడానికి కట్టుబడి ఉండి, భారత దేశాన్ని విద్యుత్ భద్రతాయుతంగా మరియు ప్రమాదరహితంగా మలచడమే దీని ప్రధాన లక్ష్యం. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రాయదుర్గంలోని లెమన్ ట్రీ హోటల్లో బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకూ, ఎర్తింగ్ సిస్టం పైన ఎలక్ట్రికల్ టెక్నికల్ సెమినార్ను నిర్వహించినారు. దీనికి ముఖ్యఅతిథిగా ప్రధాన విద్యుత్ తనిఖీ అధికారి కే. నందకుమార్ గారు పాల్గొని, తెలంగాణ వ్యాప్తంగా ఎర్తింగ్ సిస్టాన్ని ఇంప్లిమెంట్స్ చేసినప్పుడు విద్యుత్ ప్రమాదాలకు ఆస్కారం ఉండదని సభను ఉద్దేశించి అన్నారు. అదేవిధంగా ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ వై.లింగారెడ్డి గారు మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదములు అరికట్టాలంటే నాసికమైన కేబుల్ అరికట్టాలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రములో ఈ అవగాహన కార్యక్రమాన్ని విస్తరించి, రాష్ట్రాన్ని విద్యుత్ భద్రతాయుతంగా మరియు ప్రమాదరహితంగా తీర్చిదిద్దేందుకు, ఎన్ఎఫ్ఈ హైదరాబాద్ నగరంలో హైదరాబాద్ చాప్టర్‌ను ఘనంగా జరిగింది. ఎర్థింగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ పై జరిగిన అవగాహనా కార్యక్రమములో ఈ చాప్టర్ కు అధ్యక్షుడిగా పూజారి నరసింగరావు ను, సెక్రటరీ గా వంగరి స్వర్ణ లత ని, నియమించినట్లు ఎన్ఎఫ్ఈ జాతీయ అధ్యక్షులు కె. గోపకుమార్, ఫౌండర్ మెంబర్ డి. కృష్ణకుమార్ ఆర్గనైజర్ డోమినిక్ తెలిపారు. ఈ కార్యక్రమములో సెక్రటరీ లైసెన్సింగ్ బోర్డు టి. కాంతారావు, ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్స్ పి.మధు, టి.చంద్ర శేఖర్, ఏ .రాజు, రాజేష్ కుమార్, జి.దయమాని, ఉదయశ్రీ, సునీతారెడ్డి, టి. క్రిష్ణ, సక్రునాయక్ సునీత తదితరులు పాల్గొన్నారు.




## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై

# కాయ్ రాజా కాయ్

**ఎటు వైపుచూసినా బెట్టింగ్ రాయుళ్లే**
**కోట్లలో పందేలు కాసేందుకు ప్రణాళిక**
**500కోట్ల మేర బెట్టింగ్ జరిగినట్టు అంచనా**
**ఫలితాల నాటికి రూ.1200 కోట్లకు పెరిగే చాన్స్**

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు రాష్ట్రంలో సంచలనంగా మారాయి. మాగంటి గోపినాథ్ అకాల మృతితో వచ్చిన ఈ ఉప ఎన్నిక రాష్ట్రంలో చర్చనీయంశంగా మారింది. కేవలం ఒక స్థానానికి జరుగుతున్న ఈ ఎన్నికలో గెలిచినా, ఓడినా అధికార, ప్రతిపక్ష పార్టీలకు వచ్చేది ఏమీ లేదు. కానీ, ఈ ఎన్నికను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో రసవత్తరంగా మారాయి. ఈ ఎన్నికలు కాంగ్రెస్ రెండేండ్ల పాలనకు నిదర్శనంగా నిలవనుండటంతో ఎలాగైన గెలవాలని అధికార పార్టీ ప్రయత్నిస్తోంది. అయితే ప్రభుత్వ వ్యతిరేకతను సొంతం చేసుకోవాలని ప్రతిపక్షాలు పోరాడుతున్నాయి. ఇదిలా ఉంటే ఈ ఎన్నిక బెట్టింగ్ రాయుళ్లకు కూడా కలిచివచ్చింది. దీంతో జూబ్లీహిల్స్ గెలుపోటములపై జోరుగా బెట్టింగ్స్ సాగుతున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా బెట్టింగ్లు కాస్తున్నారు. క్రికెట్ బెట్టింగ్ల స్థాయిలో ఈ బెట్టింగ్లు సాగుతున్నాయి. గెలుపు, ఓటములతోపాటు అభ్యర్థి సాధించే మెజార్టీపైనా, సెకండ్ ప్లేస్ పై కూడా పందెం రాయులు బెట్టింగులు కాస్తున్నారు. మరిన్ని వివరాలలోకి వెళితే..**

ఒకవైపు సీటును నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ కసరత్తు చేస్తుంటే, మరోవైపు అధికార కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా గెలవాలనే సంకల్పంతో రంగంలోకి దిగింది. అదే సమయంలో బీజేపీ కూడా ఈ పోటీలో తన ఉనికిని చాటుకునేందుకు ఆసక్తిగా ఉంది. సాధారణ ఉపఎన్నిక కన్నా ఇది రాజకీయ ప్రతిష్ఠ పోరుగా మారింది. అయితే ఈ రాజకీయ రగడ మధ్యలో పందేలు, బెట్టింగ్ రాయుళ్ల చర్చ కూడా జోరుగా సాగుతోంది.

నాలుగు లక్షల మంది ఓటర్లున్నా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎవరు గెలుస్తారు? అనే విషయం నుంచి ఏ పార్టీకి ఎన్ని ఓట్లు వస్తాయి? ఓటర్లు ఏ అభ్యర్థి వైపు సానుకూలంగా ఉన్నారు? ఎన్నికల్లో ఏ పార్టీ ఎంత ఖర్చు చేస్తోంది? తదితర అంశాలపై ఈ బెట్టింగ్లు సాగుతున్నాయి. ఇప్పటికే సుమారుగా రూ.500కోట్ల మేర పందేలు కాసినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో ఏ పార్టీకి ఆ పార్టీ సర్వేలు చేయించుకుంటోంది. విజయం తమదేనని ప్రచారం చేసుకుంటోంది. దీంతో మరో వైపు సర్వే సంస్థల పంట పండుతోంది.కాగా నాలుగు లక్షల ఓట్లు ఉన్న ఇక్కడ 2009లో 52.76% 2014లో 50.18%, 2018లో 45.59 %, 2023లో 47.49% ఓట్లు పోలయ్యాయి. అంటే మొత్తం ఓట్లలో 30 శాతం ఓట్లు తెచ్చుకున్న అభ్యర్థికి గెలిచే అవకాశం ఉంది. దీనిపై ప్రధానంగా కూకట్ పల్లి కేంద్రంగా ఈ బెట్టింగులు సాగుతున్నట్టు తెలుస్తోంది.

ఇక్కడ ముఖ్యంగా మూడు అంశాలపైనే ప్రధానంగా బెట్టింగ్ సాగుతోంది. ఒకటి గెలుపు ఓటములపైన అయితే , రెండోది విజేత పది వేల కన్నా ఎక్కువ మెజార్టీ సాధిస్తాడా..? తక్కువ మెజార్టీ సాధిస్తాడా..? అన్నదానిపై మూడోది రెండో ప్లేస్ ఎవరికి వస్తుందనే దానిపైనే బెట్టింగులు సాగుతున్నాయి. ఇప్పటికే రూ.500 కోట్లకుపైనే బెట్టింగ్ జరిగినట్టు సమాచారం ఉండగా ..ఫలితాల వెలువడే నాటికి రూ.1000 కోట్లకు చేరవచ్చని అంటున్నారు. హైదరాబాద్లోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మాదాపూర్, కొండాపూర్, మణికొండతోపాటు ఖమ్మం, సూర్యాపేట జిల్లాలకు చెందినవారితో పాటు, ఏపీలోని విజయవాడ, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన వారు బెట్టింగ్లో పాల్గొంటున్నట్లు తెలిసింది. దీనికోసం కొందరూ ప్రైవేటు ఏజెన్సీలతో సర్వేలు కూడా చేయిస్తున్నారు. దాని ఆధారంగా బెట్టింగ్లు కాయడానికి సిద్ధమవుతున్నారు.

కాయ్ రాజా కాయ్కు జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక ప్రధాన వనరుగా మారింది. ఆన్లైన్, ఆఫ్లైన్ వేదికలుగా బెట్టింగ్ ముఠాలు పెద్ద సంఖ్యలో ఫలితాలపై బెట్టింగ్ వేస్తున్నాయని సమాచారం. హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ సీటు రాష్ట్ర రాజకీయాల్లో ప్రతిష్ఠాత్మకంగా ఉంటుంది. పట్టణ ఓటర్లు, మధ్య తరగతి, వ్యాపారవేత్తలు, మైనార్టీలతో కూడిన ఈ నియోజకవర్గం ప్రతిసారి వేర్వేరు రాజకీయ సంకేతాలను ఇస్తుంది. ఎన్నిక ప్రచారం ఉత్సాహంగా సాగుతున్నప్పటికీ, రాజకీయ వర్గాల కంటే బెట్టింగ్ రాయుళ్లు ఎక్కువ ఉత్సాహం చూపిస్తున్నారు. జూబ్లీహిల్స్ ఫలితంపై పందేలు వేస్తూ, గెలుపు ఎవరిదో అంచనా వేయడానికి ముందు వరుసలో ఉంటున్నారు. హైదరాబాద్లో ఉన్న సర్కిల్లు, సోషల్ మీడియా గ్రూపుల్లో ఈ విషయం ప్రధాన చర్చగా మారింది.

జూబ్లీహిల్స్ బైపోల్ పార్టీల భవిష్యత్ మార్చబోతుందా? ఈ పోరు రణరంగాన్ని తలపిస్తోందా? పార్టీల నేతలు వ్యూహ–ప్రతివ్యూహాల్లో నిమగ్న మయ్యారా? పలు పార్టీలకు అంతర్గత కుమ్ములాటలు దెబ్బ తీస్తున్నాయా? ఇలాంటి నేపథ్యంలో ఉప ఎన్నిక ఎలా ఉండబోతోంది?



ఐపీఎల్ మాదిరిగా ఉపఎన్నిక మారిందా? కొన్ని సంస్థల అంచనాలు, సర్వేల ఆధారంగా పందెం రాయుళ్లు రంగంలోకి దిగేశారా? కాయ్ రాజా కాయ్ అంటున్నారా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.

**బెట్టింగ్ వేస్తున్నాం - ఎవరు గెలుస్తారు? :** తెలంగాణలో మాత్రమే కాకుండా, ఆంధ్రప్రదేశ్లోనూ ఈ ఎన్నికపై ఆసక్తి పెరిగింది. ముఖ్యంగా విజయవాడ, గుంటూరు ప్రాంతాలకు చెందిన కొందరు బెట్టింగ్ రాయళ్లు హైదరాబాద్లో ఉన్న తమ పరిచయస్తులను సంప్రదించి, అక్కడ గాలి ఎటు వీస్తోందో తెలుసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. "బెట్టింగ్ వేస్తున్నాం- కచ్చితంగా ఎవరు గెలుస్తారో చెప్పు" అంటూ మీడియా, రాజకీయ వర్గాల మిత్రులను అడుగుతున్నట్టు సమాచారం.

**: ఒక్కో సర్వే - ఒక్కో విధంగా :** సర్వే సంస్థల అంచనాలు కూడా ఈ ఉత్కంఠను మరింత పెంచుతున్నాయి. ఒక్కో సంస్థ ఒక్కో విధంగా ఫలితాన్ని అంచనా వేస్తుండటంతో గెలుపు ఎవరిదో చెప్పడం కష్టంగా మారింది. బీఆర్ఎస్ గెలుస్తుందని కొన్ని సర్వేలు చెబుతుంటే, కాంగ్రెస్ పార్టీ తీరా ముందంజలో ఉందని మరికొన్ని సర్వేలు వెల్లడిస్తున్నాయి. బీజేపీ ఓటు శాతం పెరుగుతోందని మరికొన్ని సర్వేలు సూచిస్తున్నాయి.

**ఊపందుకున్న ప్రచారం :** ప్రచారం చివరి దశలోకి ప్రవేశించడంతో మూడు పార్టీలూ తమ బలగాలను రంగంలోకి దింపాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, స్టార్ క్యాంపెయినర్లు జూబ్లీహిల్స్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. సోషల్ మీడియా ప్లాట్ఫారమ్లలో కూడా భారీ ప్రచారం కొనసాగుతోంది. అభ్యర్థుల వ్యక్తిత్వం, స్థానిక అభివృద్ధి వాగ్దాను, ప్రభుత్వ పథకాల ప్రభావం అన్నీ కలిసి ఫలితాన్ని నిర్ణయిస్తాయి.

**పరిశీలకులు ఏమంటున్నారంటే? :** అయితే ఎన్నికల వాతావరణంలో పందేలు అనే కొత్త అంశం ప్రజాస్వామ్య వ్యవస్థకు సవాలుగా మారిందని పరిశీలకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ఫలితాలను లాభనష్టాల లెక్కలుగాచూడటం సరైంది కాదని నిపుణులంటున్నారు. ప్రజల ఓటు ఒకనిర్ణయం, ఒక నమ్మకం, ఒక ఆశ అని వారు గుర్తు చేస్తున్నారు.

**మానసిక ఆధిక్యం లభించడం ఖాయం :** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం కేవలం ఒక నియోజకవర్గానికి పరిమితం కాదని విశ్లేషకులు భావిస్తున్నారు. హైదరాబాద్ పట్టణ ఓటర్ల ధోరణి, మధ్య తరగతి ప్రతిస్పందన, మహిళా ఓటు శాతం వంటి అంశాలను ఇది ప్రతిబింబిస్తుందని, ఈ ఎన్నికలో గెలిచిన పార్టీకి మానసిక ఆధిక్యం లభించడం ఖాయమని అంటున్నారు. మొత్తానికి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తెలంగాణ రాజకీయాల్లో మరొక ఉత్కంఠభరిత పోటీగా నిలుస్తోందని అంటున్నారు. ఈ నెల 14 న ఫలితం ఎవరిని చిరునవ్వులు చిందింపజేస్తుందో చూడాలని చెప్పుకొస్తున్నారు. కానీ ఇప్పటికి మాత్రం ప్రచారం, సర్వేలు, పందేలు మూడు దిశల్లోనూ వేడి కొనసాగుతోందని చెప్పవచ్చని అంటున్నారు.

**ముందుగా అడ్వాన్సులు :** బెట్టింగుల కోసం ముందుగా అడ్వాన్సులు తీసుకుంటున్నారు పందెం రాయుళ్లు. పొలాలు, ఆస్తులు, ప్లాట్లు కూడా రాయించుకుంటున్నట్లు తెలు స్తోంది. వాట్సాప్, టెలిగ్రామ్ ఛానెళ్ల ద్వారా కాయ్ రాజా కాయ్ అంటున్నారు. మరికొందరు ప్రత్యేక యాప్ ద్వారా బెట్టింగుల్లో నిమ గ్నమయ్యారు. ఒక్కమాటలో చెప్పాలంటే గెలుపు ఓటములపై భారీగా బెట్టింగులు కొనసాగుతున్నాయి. మినిమమ్ 10వేల మెజార్టీ కంటే ఎక్కువ లేదాతక్కువ అనేదానిపై పందెం రాయళ్లు దృష్టి పెట్టినట్టు తెలు స్తోంది. సెకండ్ ప్లేస్లో బీజేపీ వస్తుందని కొందరు, ఆ పార్టీకి డిపాజిట్లు రావని మరికొందరు ఇలా బెట్టింగులు కాస్తున్నారు. రానున్న ఐదు రోజుల్లో బెట్టింగులు కాసేవారి సంఖ్య పెరగవచ్చని అంటున్నారు. అలాగే ఈ ఐదురోజులు పీపుల్ మూడ్ మారవచ్చని అంటున్నారు నేతలు.

**స్థానిక బంధువులకు ఏపీ వాసుల ఫోన్లు :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఎవరు గెలుస్తారు? అన్నది వందల కోట్ల రూపాయల ప్రశ్నగా మారింది. ఇటు తెలంగాణతోపాటు అటు ఏపీలోనూ ఈ అంశంపై జోరుగా బెట్టింగ్ సాగుతోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఎవరు గెలుస్తారు? ఏ పార్టీకి ఎన్ని ఓట్లు పడతాయి? ఓటర్లు ఏ అభ్యర్థి వైపు సానుకూలంగా ఉన్నారు? సర్వేలు ఎవరికి అనుకూలంగా ఉన్నాయి? ఏ పార్టీ ఎంత ఖర్చు చేస్తోంది? ఇలా అనేక రకాలుగా లెక్కలు వేసుకుంటూ బెట్టింగ్లు కాస్తున్నారు. ఇందుకోసం కొందరు సొంతంగా సర్వేలు చేయించుకుంటున్నారు. ఇప్పటికే సుమారుగా రూ.500కోట్ల మేర పందేలు కాసినట్టు తెలుస్తోంది. మరో వారంలో ఈ మొత్తం మరింత పెరిగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. వాస్తవానికి ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచే బెట్టింగ్ మొదలైంది. అభ్యర్థుల ఖరారు పూర్తి కాకముందే సుమారు రూ.50 కోట్ల మేరకు బెట్టింగ్ జరిగినట్లు సమాచారం. అభ్యర్థుల ప్రకటన తర్వాత అధికార పార్టీ అభ్యర్థికి భారీ మెజారిటీ వస్తుందన్న అంచనాతో పందేలు కాశారు. నామినేషన్లు పూర్తయ్యాక మెజారిటీ కన్నా ఎవరు విజయం సాధిస్తారనే దానిపై బెట్టింగ్ నడు స్తోంది. ఇప్పటికే రూ.500 కోట్లకుపైనే బెట్టింగ్ జరిగినట్టు తెలుస్తుండగా.. పోలింగ్ తేదీ నాటికి ఇది రెండింతలు అవుతుందని, ఫలితాల వెలువడే నాటికి రూ.1200 కోట్లకు చేరినా ఆశ్చర్యపోనవవసరం లేదని ఓ బెట్టింగ్ రాయుడు చెప్పుకొచ్చారు.



హైదరాబాద్లోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మాదాపూర్, కొండాపూర్, మణికొండతోపాటు ఖమ్మం, సూర్యాపేట జిల్లాల ప్రజలు, ఏపీలోని విజయవాడ, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన వారు బెట్టింగ్లో పాల్గొంటున్నట్లు తెలిసింది. ఏపీకి చెందిన వారు ఎప్పటికప్పుడు హైదరాబాద్లో ఉంటున్న బంధువులకు ఫోన్లు చేసి, పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్నారు. దానికి తగ్గట్టుగా పందేలు కాస్తున్నారు. నోటిఫికేషన్ విడుదలైన తొలినాళ్లలో ఓ పార్టీ తరఫున రూ.10కడితే రూ.100 ఇస్తామంటూ బెట్టింగ్ నిర్వాహకులు ప్రచారం చేశారు. నామినేషన్లు వేసిన తర్వాత ఓ పార్టీపై రూ.10కి రూ.60, మరో పార్టీపై రూ.10కి రూ.30చొప్పున బెట్టింగ్ నడుస్తున్నట్లు చెబుతున్నారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ కు సమయం దగ్గర పడుతున్నకొద్దీ.. అందరి దృష్టి ఫలితాలపై ఆసక్తి నెలకొన్నది. ఇదే సమయంలో బెట్టింగ్ రాయుళ్లు రంగంలోకి దిగుతున్నారు. తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల ప్రజలు కూడా ఆసక్తి పెరిగింది. ఈ ఉప ఎన్నికపై బెట్టింగ్ కాసేందుకు సంప్రదింపులు జరుపుతున్నట్టు సమాచారం. హైదరాబాద్ లోని కొందరు బెట్టింగ్ రాయుళ్లకు ఫోన్లు చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పేనే పెద్దమొత్తంలో బెట్టింగ్ పెడుతున్నట్లు తెలుస్తున్నది.

## గెలుపు-మెజార్టీ-సెకండ్ ప్లేస్ పై ఫోకస్



గెలుపు తమదేనని మూడు పార్టీల నేతలు ధీమా చెబుతున్నారు. ఇంతకీ గ్రౌండ్లో ఏం జరుగుతోంది? దిగువ-మధ్య-ఎగువ స్థాయి ప్రజలు ఏమంటున్నారు? గడిచిన మూడు ఎన్నికల్లో బీఆర్ఎస్కు ఛాన్స్ ఇచ్చామని అంటున్నారు ఓటర్లు. ఆ పార్టీ రెండుసార్లు అధికారంలోకి ఉందని, కానీ ఎక్కడ వేసిన గొంగలి అక్కడ అన్నచందంగా ఉందని అంటున్నారు. అధికారంలో ఉన్న పార్టీని గెలుపిస్తే నియోజకవర్గానికి సంబంధించిన పనులు జరుగుతాయని అంటున్నారు. తాగునీరు, వరదలు, రోడ్లు, డ్రైనేజీ పద్ధతి బాగుంటుందని ఆశిస్తున్నట్లు చెప్పుకొ స్తున్నారు. ఇప్పటికే వివిధ పార్టీలు చేపట్టిన సర్వేలు, వివిధ సంస్థల నివేదికలతో పందెం రాయుళ్లు రంగంలోకి దిగేశారు. కూకట్పల్లి కేంద్రంగా ఉప ఎన్నికపై బెట్టింగులు జోరందుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని కొందరు, బీఆర్ఎస్ గెలుస్తుందని మరికొందరు బెట్టింగులు మొదలుపెట్టారు. గెలుపు-ఓటములతోపాటు మెజార్టీ, సెకండ్ ప్లేస్ వంటి వాటిపై జోరుగా సాగుతున్నాయి.

**కాంగ్రెస్ రెండేండ్ల పాలనకు రిఫరెండం :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోరు రసవత్తరంగా సాగుతోంది. పోటీ ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య హోరాహోరీగా ఉన్నట్లు అంచనాలు తెలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో రెండు పార్టీల కీలక నేతలంతా జూబ్లీహిల్స్ పైనే ఫోకస్ చేశారు. ఈ పరిస్థితుల్లోనే బెట్టింగ్ అంశం తెరపైకి వచ్చింది. 2023 తర్వాత.. తెలంగాణలో జరుగుతున్న కీలక ఉప ఎన్నిక కావడంతోపాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనకు రిఫరెండంగా కూడా ఈ ఉప పోరు మారడంతో బెట్టింగులకు అవకాశం ఏర్పడిందన్న చర్చ సాగుతోంది. ఏపీలోని పలు ప్రాంతాలు సహా బెంగళూరు నుంచి హైదరాబాద్ లోని బెట్టింగ్ రాయుళ్లకు ఫోన్లు చేస్తున్నట్టు తెలుస్తోంది. ప్రముఖ జాతీయ మీడియాలోనూ జూబ్లీహిల్స్పై బెట్టింగులు జరుగుతున్నటుల కథనాలు రావడం గమనార్హం.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై బెట్టింగులకు ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయన్న చర్చ జరుగుతోంది. సహజంగానే ఏపీ, తెలంగాణ రాజకీయాల్లో ఎప్పుడూ వేడి కొనసాగుతుంది. దీంతో సహజంగానే ఏపీలోని ఉభయ గోదావరి జిల్లాలు సహా.. అనంతపురం, కడపలోని రియల్ ఎస్టేట్ వ్యాపారులు బెట్టింగులకు దిగుతున్నారు. మరోవైపు బెంగళూరుకు చెందిన వ్యాపారులు కూడా ఇదే బాట పట్టారు. కొన్ని కీలక పార్టీలు చాలా వ్యూహాత్మకంగా తమ గ్రాఫ్ను పెంచుకునేందుకు కూడా బెట్టింగులను ప్రోత్సహించిన పరిస్థితి గత ఎన్నికల్లో కనిపించింది. అంటే.. తమ పార్టీ గెలుస్తుందని ఎక్కువ మంది బెట్టింగ్ కట్టినట్టుగా పరోక్షంగా ప్రచారం చేసుకుంటారు. తద్వారా ఓటరు ఆలోచనను ప్రభావితం చేస్తారు. ఇది తమకు లాభిస్తుందన్న ఆశతో చివరి నిముషంలో ఫలితాలను తమకు అనుకూలంగా ఇస్తుందన్న ఆశతో ఉంటారన్నది మరో కారణం.

**విద్యా వెంకట్ – తెలంగాణ బ్యూరో**



## జూబ్లీహిల్స్ బైపోల్.. దిగేసిన పందెం రాయుళ్లు



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం ముగియడానికి కేవలం ఐదు రోజులు మాత్రమే ఉంది. ఇప్పటివరకు ప్రచారం ఒకెత్తు.. ఇకపై మరో ఎత్తు. వివిధ పార్టీలు ఓ వైపు ప్రచారం చేస్తూనే.. మరోవైపు సర్వేలు చేయిస్తున్నాయి. ఓటర్ల నాడి ఎలా వుందో తెలుసుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని మూడు పార్టీల నేతలు మూడు వైపులా చుట్టేస్తున్నారు. ఉదయం ఆరు గంటల నుంచి మొదలైన ప్రచారం రాత్రి 10 గంటల వరకు సాగుతుందంటే పరిస్థితి ఏ రేంజ్లో ఉందో చెప్పుకోవచ్చు. ఒక విధంగా చెప్పాలంటే ఐపీఎల్ మాదిరిగా ఉత్కంఠ మొదలైంది. జూబ్లీ కోటలో జెండా ఎగురు వేయాలని అధికార కాంగ్రెస్-విపక్ష బీఆర్ఎస్- బీజేపీలు తహతహలాడుతున్నాయి. ఫలితంగా ఒకరిపై మరొకరు విమర్శలు గుప్పించుకుంటున్నారు.

# టీమ్ ఇండియాకు శుభారంభం..



హాంగ్ కాంగ్ సిక్స్ 2025 టోర్నమెంట్లో భారత్, పాకిస్తాన్ మధ్య జరిగిన మ్యాచ్తో టోర్నీ ప్రారంభమైంది. మాంగ్ కాక్లో జరిగిన ఈ మ్యాచ్లో టాస్ గెలిచి భారత్ ముందుగా బ్యాటింగ్ చేసింది. భారత జట్టును రాబిన్ ఉతప్ప, భరత్ చిప్లి ఓపెనింగ్ చేశారు. వీరు కేవలం మొదటి 2 ఓవర్లలోనే 34 పరుగులు చేసి ధనాధన్ ఆరంభం అందించారు.

## పాక్‌ను మరోసారి చిత్తు చేసిన భారత్

రాబిన్ ఉతప్ప కేవలం 11 బంతుల్లో 28 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ ఆడి మూడో ఓవర్లో అవుట్ అయ్యాడు. అతని తర్వాత వచ్చిన స్టూవర్ట్ బిన్నీ మొదటి బంతికే ఫోర్ కొట్టి, రెండో బంతికి అవుట్ అయ్యాడు. దినేష్ కార్తీక్ 6 బంతుల్లో 17 పరుగులు జోడించడంతో, భారత్ నిర్ణీత 6 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 86 పరుగుల భారీ స్కోరు సాధించింది. 87 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన పాకిస్తాన్ ఓపెనర్లు కూడా మంచి ఆరంభాన్ని ఇచ్చారు. పాకిస్తాన్ మొదటి ఓవర్లోనే 18 పరుగులు చేసింది. స్టూవర్ట్ బిన్నీ బౌలింగ్ చేసిన రెండో ఓవర్లో కేవలం 7 పరుగులు మాత్రమే ఇచ్చి కట్టడి చేయగలిగారు. మూడో ఓవర్లో షాబాజ్ నదీమ్ 16 పరుగులు ఇచ్చాడు. పాకిస్తాన్ 3 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 41 పరుగులు చేసింది. సరిగ్గా అదే సమయంలో వర్షం రావడంతో మ్యాచ్కి అంతరాయం ఏర్పడింది%వర్షం తగ్గకపోవడంతో మ్యాచ్ ఫలితాన్ని డక్వర్త్ లూయిస్ పద్ధతి ద్వారా నిర్ణయించారు. ఈ పద్ధతి ద్వారా భారత్ జట్టు 2 పరుగుల తేడాతో విజేతగా నిలిచింది. ఈ టోర్నమెంట్లో భారత్కు ఇది తొలి విజయం. హాంగ్ కాంగ్ సిక్స్ 2025 టోర్నమెంట్లో మొత్తం 12 జట్లు పాల్గొంటున్నాయి. వీటిని ఒక్కొక్క గ్రూప్లో మూడు జట్ల చొప్పున నాలుగు గ్రూప్లుగా విభజించారు. భారత్, పాకిస్తాన్, కువైట్ గ్రూప్-సిలో ఉన్నాయి.
ప్రస్తుతం పాకిస్తాన్ రెండు మ్యాచ్లలో ఒక విజయం సాధించి పాయింట్స్ టేబుల్లో మొదటి స్థానంలో ఉంది. భారత్ ఒక విజయంతో రెండో స్థానంలో ఉంది. ప్రతి గ్రూప్ నుంచి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు క్వార్టర్ ఫైనల్స్కు చేరుకుంటాయి.

# టీ20 వరల్డ్ కప్‌కు భారత్ ఆతిథ్యం

## ఫైనల్ మ్యాచ్ ఎక్కడంటే? - భారత్, శ్రీలంక సంయుక్త వేదికలుగా టీ20



2026 టీ20 వరల్డ్కప్ టోర్నమెంట్కు భారత్ ఆతిథ్యమివ్వనుంది. మొత్తం ఐదు నగరాల్లో పోట్టి మ్యాచ్లు జరగనున్నాయి. . భారత్తోపాటు ఈ టోర్నీకి శ్రీలంక కూడా సహఆతిథిగా వ్యవహరిస్తుంది. భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పాక్ తమ మ్యాచ్లన్నీ శ్రీలంకలోనే ఆడనుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 7న ప్రారంభమై మార్చి 8న ఫైనల్తో ఈ టోర్నీకి ఎండ్ కార్డ్ పడనుంది. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన రానుంది.

**భారత్లో ఆ నగరాల్లోనే** బీ మహిళల వన్డే వరల్డ్కప్ పూర్తవగానే ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ నిర్వహనకు కసరత్తులు ప్రారంభించింది. భారత్ ఆతిథ్యమివ్వనున్న డ్రాఫ్ట్ షెడ్యూల్ సమర్పించాల్సిందిగా బీసీసీఐని కోరింది. ఈ మేరకు బీసీసీఐ అహ్మదాబాద్, ఢిల్లీ, ముంబయి, కోల్కతా, చెన్నై స్టేడియాలను షార్ట్ లిస్ట్ చేసింది. ఫైనల్ మ్యాచ్ అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో నిర్వహించనున్నట్లు పేర్కొంది. కోల్కతా ఈడెన్ గార్డెన్స్, ముంబయి వాంఖడే స్టేడియాల్లో సెమీఫైనల్ మ్యాచ్లు జరిగే అవకాశం ఉంది. త్వరలోనే ఈ డ్రాఫ్ట్ను ఐసీసీకి సమర్పించనుంది. ఇక ఈ డ్రాఫ్ట్ షెడ్యూల్పై ఐసీసీ సభ్య దేశాల నుంచి అభ్యంతరాలను స్వీకరించి, అవసరమైతే ఐసీసీ మార్పులు చేస్తుంది. అటు శ్రీలంకలో కొలంబో, పల్లెకెలె, గాలే వేదికగా మ్యాచ్లు జరిగే ఛాన్స్ ఉంది. ఒకవేళ పాకిస్థాన్ ఫైనల్ చేరితే ఆ మ్యాచ్ శ్రీలంకలో ఉంటుంది. లేదంటే దాదాపు అహ్మదాబాద్లోనే జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇక వచ్చే వారం ఐసీసీ టీ 20 ప్రపంచకప్ పూర్తి షెడ్యూల్ విడుదల చేసే ఛాన్స్ ఉంది.

**తెలుగు రాష్ట్రాల్లో మ్యాచ్లు లేవ్!** : కాగా, ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీకి తెలుగు రాష్ట్రాల్లో మ్యాచ్లేవ్! హైదరాబాద్లో రాజీవ్ గాంధీ, విశాఖపట్టణంలో %ూజాూ- ఎణజాూ% ఇంటర్నేషనల్ స్టేడియాలు ఉన్నాయి. అయితే ఈ రెండింట్లో కనీసం ఒక్కదాంట్లో అయినా మ్యాచ్ల నిర్వహిస్తారని తెలుగు రాష్ట్రాల్లో ఉన్న క్రికెట్ అభిమానులు అనుకున్నారు. కానీ ఈ మైదానాలు ఎంపిక కాలేదు. దీంతో ఇక్కడి ఫ్యాన్స్ నిరాశ చెందుతున్నారు.

ఈ టోర్నీలో ఈసారి మొత్తం 20 జట్లు బరిలోకి దిగుతున్నాయి. వీటిని నాలుగు గ్రూపులుగా విభజిస్తారు. ఒక్కో గ్రూపులో 5 జట్లు ఉంటాయి. రౌండ్ రాబిన్ పద్దతిలో గ్రూప్ మ్యాచ్లు ఉంటాయి. ఒక్కో గ్రూప్లోని ఒక్కో జట్టు మిగిలిన అన్ని టీమ్లో ఆడతాయి. నాలుగు గ్రూపుల్లోని టాప్ 2 రెండు సూపర్ 8కు అర్హత సాధిస్తాయి. సూపర్ 8లో జట్లను రెండు గ్రూప్లుగా విభజిస్తారు. ఇందులో టాప్ 2 లో నిలిచిన జట్ల మధ్య సెమీస్ మ్యాచ్లు ఉంటాయి. సెమీస్లో నెగ్గిన టీమ్స్ టైటిల్ ఫైట్లో ఆడాల్సి ఉంటుంది.

**డిఫెండింగ్ ఛాంపియన్స్గా భారత్ బీ** కాగా, ఈ టోర్నీలో టీమ్ఇండియా డిఫెండింగ్ ఛాంపియన్గా బరిలో దిగనుంది. గతేడాది బర్బాడోస్ వేదికగా జరిగిన ఫైనల్లో సౌతాఫ్రికాపై నెగ్గిన రోహిత్ సేన విశ్వ విజేతగా నిలిచింది. ఉత్కంఠగా సాగిన ఈ ఫైనల్లో భారత్ 7 పరుగుల తేడాతో నెగ్గి కప్పును ముద్దాడింది. ఇక ఈసారి కూడా అదే జోరును కొనసాగిస్తూ వరుసగా రెండోసారి ఛాంపియన్గా నిలవాలని అభిమానులు ఆశిస్తున్నారు.

# మహిళల ప్రీమియర్ లీగ్‌కు రిటెన్షన్ లిస్ట్

## ఫైనల్ మ్యాచ్ ఎక్కడంటే? - భారత్, శ్రీలంక సంయుక్త వేదికలుగా టీ20



2026 మహిళల ప్రీమియర్ లీగ్కు బీసీసీఐ అంతా సిద్ధం చేస్తోంది. ఈనెల ఢిల్లీ వేదికగా 27న వేలం జరగనుంది. ఈ క్రమంలో అన్ని ఫ్రాంచైజీలు తాము రిటైన్ చేసుకున్న ప్లేయర్ల లిస్ట్ను ప్రకటించాయి. నిబంధనల ప్రకారం రిటెన్షన్లో గరిష్ఠంగా ఐదుగురు ప్లేయర్లు ఉండవచ్చు. ఇందులో ముగ్గురు భారత్, ఇద్దరు ఫారిన్ ప్లేయర్లు ఉండాలి. ఐదు జట్లు కలిపి మొత్తం 17 మంది ప్లేయర్లను రిటైన్ చేసుకున్నాయి. ఇందులో ఏడుగురు ఫారిన్ ప్లేయర్లు ఉన్నారు. ఈ క్రమంలో ఏయే జట్లు ఎవరెవరిని రిటైన్ చేసుకున్నాయి? అసలు ఫ్రాంచైజీల పర్స్ వ్యాల్యూ ఎంత? అనేది చూద్దాం!

**ఒక్కో ప్లేయర్కు ఎంత?** డబ్ల్యూపీఎల్లో జట్టును నిర్మించుకునేందుకు ఒక్కో జట్టుకు రూ.15 కోట్ల పర్స్ వ్యాల్యూ ఉంది. ఈ లిమిట్లోనే ప్లేయర్లను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇక తాజా రిటెన్షన్స్లో ముంబయి ఇండియన్స్, దిల్లీ క్యాపిటల్స్ మొత్తం ఐదు స్లాట్లు వాడుకున్నాయి. అంటే ఒక్కో ఫ్రాంచైజీ ఐదుగురు ప్లేయర్లను రిటైన్ చేసుకున్నాయి. తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నలుగురు, గుజరాత్ జెయింట్స్ ఇద్దర్ని, యూపీ వారియర్స్ ఒక ప్లేయర్ను అట్టిపెట్టుకున్నాయి. ఇందులో ఫ్రాంచైజీలు రిటైన్ చేసుకున్న లిస్ట్లో తొలి ప్లేయర్కు అత్యధికంగా రూ.3.5 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. ఆ తర్వాత వరుసగా రూ.2.5 కోట్లు, రూ.1.75 కోట్లు, రూ.1 కోటి, రూ.50 లక్షలు ఇవ్వాల్సి ఉంది.

**రిటెన్షన్ లిస్ట్ :**

ముంబయి ఇండియన్స్ : నాట్ సీవర్ (రూ.3.5), హర్మన్ప్రీత్ కౌర్ (రూ.2.5 కోట్లు), హేలీ మాథ్యూస్ (రూ.1.75 కోట్లు) , అమంజోత్ కౌర్ (కోటి), జి కమలిని (రూ.50 లక్షలు)
మిగిలిన పర్స్ వ్యాల్యూ - 5.75 కోట్లు
దిల్లీ క్యాపిటల్స్ : జెమీమా రోడ్రిగ్స్ (రూ.2.2 కోట్లు), మారిజానే కాప్ (రూ.2.2 కోట్లు), షెఫాలీ వర్మ (రూ. 2.2 కోట్లు), అనబెల్ సదర్లాండ్ (రూ.2.2 కోట్లు), నికీ ప్రసాద్ (రూ.50 లక్షలు)
మిగిలిన పర్స్ వ్యాల్యూ - 5.70 కోట్లు
రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు : స్మృతి మంధాన (రూ.3.5 కోట్లు), రిచా ఘోష్ (రూ.2.75 కోట్లు), ఎల్లిస్ పెర్రీ (రూ.2 కోట్లు), శ్రేయాంకా పాటిల్ (రూ.60 లక్షలు)
మిగిలిన పర్స్ వ్యాల్యూ - 6.50 కోట్లు
గుజరాత్ జెయింట్స్ : అష్లీ గార్డ్నర్ (రూ.3.5 కోట్లు), బెత్ మూనీ (రూ.2.5 కోట్లు)
మిగిలిన పర్స్ వాల్యూ- రూ.9 కోట్లుయూపీ వారియర్స్ : శ్వేత సెహ్రావత్(రూ.50 లక్షలు)
మిగిలిన పర్స్ వాల్యూ - రూ.14.5 కోట్లు

# భారత్ లో 100ఏళ్ల హాకీ పండగ

## 550 జిల్లాల్లో 1400పైగా పోటీలు - 8 ఒలింపిక్ గోల్డ్ మెడల్స్ చరిత్రను గుర్తుచేసుకుంటూ వేడుకలు

ఒకప్పుడు హాకీ అంటే మన జాతీయ గర్వానికి ప్రతీక. ఆ హాకీ స్టిక్తో మన ప్లేయర్లు ప్రపంచాన్ని శాసించారు. వరుస ఒలింపిక్ గోల్డ్ మెడల్స్తో మన జెండాను రెపరెపలాడించారు. ఆ స్వర్ణయుగం నుంచి, మధ్యలో కాస్త ఒడుదొడుకులు ఎదుర్కొన్నా, మళ్లీ ఫామ్లోకి వచ్చి టోక్యోలో 41 ఏళ్ల కలను నిజం చేసుకున్నారు. నేటితో భారత్లో హాకీ ప్రయాణానికి సరిగ్గా 100 ఏళ్లు నిండాయి. ఈ చరిత్రాత్మక రోజును (నవంబర్ 7) పురస్కరించుకుని, దేశం మొత్తం సంబరాలు జరగనున్నాయి. ఇంతకీ ఆ వేడుకలు ఏంటి? ఎలా జరగనున్నాయి?

**దిల్లీలో మెయిన్ ఈవెంట్- 550 జిల్లాల్లో పండగ!** ఇండియన్ హాకీ ఫెడరేషన్ ఏర్పడి 100 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ఈ వేడుకలను హాకీ ఇండియా (%ఎ×%) దేశవ్యాప్తంగా గ్రాండ్ లెవెల్లో ప్లాన్ చేసింది. దిల్లీలోని మేజర్ ధ్యాన్ చంద్ నేషనల్ స్టేడియంలో ఉదయం 8:30 గంటల నుంచే ప్రధాన కార్యక్రమం మొదలైంది. ఇది దిల్లీకే పరిమితం కాదు, దేశంలోని 550కి పైగా జిల్లాల్లో ఏకకాలంలో ఈ వేడుకలు జరుగుతున్నాయి. ఈ ఒక్కరోజే 1400లకు పైగా హాకీ మ్యాచ్లు నిర్వహించడం, అందులో 36,000 మందికి పైగా ప్లేయర్లు పాల్గొనడం ఒక రికార్డు.



**మంత్రితో స్పెషల్ మ్యాచ్- అమ్మాయిలతో కలిసి!** దిల్లీలో జరిగే మెయిన్ ఈవెంట్లో ఒక సూపర్ స్పెషల్ మ్యాచ్ను ప్లాన్ చేశారు. అదే, 'కేంద్ర మంత్రి %శ×%' వర్సెస్ 'హాకీ ఇండియా మిక్స్ '. ఈ మిక్స్ టీమ్లో మన జాతీయ జట్లకు చెందిన స్టార్ మెన్ అండ్ వుమెన్ ప్లేయర్లు కలిసి ఆడటం ఈ వేడుకకే హైలైట్. జెండర్ ఈక్వాలిటీని, టీమ్వర్క్ను ప్రమోట్ చేయడానికి ఈ మ్యాచ్ ఏర్పాటు చేశారు. దీని తర్వాత, దేశానికి గర్వకారణంగా నిలిచిన హాకీ లెజెండ్స్ను సన్మానిస్తారు. అలాగే, "100 ఇయర్స్ ఆఫ్ ఇండియన్ హాకీ" అనే ప్రత్యేక పుస్తకాన్ని కూడా ఆవిష్కరించనున్నారు.

**ఆ 'గోల్డెన్ ఎరా' గుర్తుందా?**

1925లో ఇండియన్ హాకీ ఫెడరేషన్ ఏర్పడిన మూడేళ్లకే, అంటే 1928 ఆమ్స్టర్డామ్ ఒలింపిక్స్లో మన టీమ్ తొలిసారి అడుగుపెట్టి, ఏకంగా గోల్డ్ మెడల్ కొట్టింది. అక్కడి నుంచి 1980 వరకు మనది తిరుగులేని స్వర్ణయుగం. ఈ కాలంలో ఇండియా ఏకంగా 13 ఒలింపిక్ పతకాలు సాధించింది. అందులో 8 స్వర్ణాలు (1928, 1932, 1936లలో హ్యాట్రిక్), 1 రజతం, 4 కాంస్యాలు ఉన్నాయి. ధ్యాన్ చంద్, బల్బీర్ సింగ్ వంటి లెజెండ్స్... హాకీని మన జాతీయ గుర్తింపుగా మార్చేశారు. 1980 మాస్కో ఒలింపిక్స్ మన చివరి స్వర్ణం.

**41 ఏళ్ల నిరీక్షణ- టోక్యోతో కొత్త శకం!** 1980ల తర్వాత,




ఆర్టిఫిషియల్ టర్ఫ్ రాకతో మన హాకీ కాస్త వెనకబడింది. 41 ఏళ్ల పాటు ఒలింపిక్ పతకానికి దూరమయ్యాం. కానీ, 2009లో 'హాకీ ఇండియా' ఏర్పడటం, 'హాకీ ఇండియా లీగ్' రాకతో సీన్ మారింది. టోక్యో 2020లో మనకుర్రాళ్లు కాంస్య పతకం గెలిచి, 41 ఏళ్ల కలను నిజం చేశారు. మరోవైపు, మన మహిళల జట్టు కూడా టోక్యోలో 4వ స్థానంలో నిలిచి సత్తా చాటింది. ఈ విజయాలతో ఇండియాలో హాకీ మళ్లీ గాడిలో పడింది.

**ఫ్యూచర్ ప్లాన్-ఇది ఆరంభం మాత్రమే!** ఈ 100 ఏళ్ల వేడుక ఒక ముగింపు కాదు, కొత్త శకానికి ఆరంభం అని హాకీ ఇండియా ప్రెసిడెంట్ దిలీప్ టిర్కీ అన్నారు. ప్రభుత్వం కూడా 'టాప్స్' , 'టాగ్' వంటి స్కీమ్లతో హాకీకి ఫుల్ సపోర్ట్ ఇస్తోంది. మహిళల కోసం 'అస్మిత హాకీ లీగ్' కూడా నడుపుతోంది. ఈ వేడుకలతో పాటే, నవంబర్ 28 నుంచి తమిళనాడులో జరగబోయే FIH జూనియర్ వరల్డ్ కప్ ట్రోఫీ టూర్ను కూడా ఈరోజు నుంచే దేశవ్యాప్తంగా ప్రారంభిస్తున్నారు. రూట్ లెవెల్ నుంచి కొత్త టాలెంట్ను ప్రోత్సహిస్తూ, మళ్లీ వరల్డ్ హాకీలో టాప్ ప్లేస్కు చేరడమే లక్ష్యంగా ఇండియా పక్కా ప్లాన్తో ఉంది.

# 7వ ఐఎస్ఎస్ఓ అథ్లెటిక్స్ నేషనల్ మీట్ 2025

## లో ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ హైదరాబాద్ ఓవరాల్ ఛాంపియన్షిప్

### రన్నరప్గా మరియు ఆదర్శవంతమైన హోస్ట్గా నిలిచిన వైనం



హైదరాబాద్లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన 7వ ఐఎస్ఎస్ఓ అథ్లెటిక్స్ నేషనల్ మీట్ 2025లో హైదరాబాద్లోని ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ అద్భుతమైన ముద్ర వేసింది. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్ భారతదేశం అంతటా 90 పాఠశాలల నుండి 800 మందికి పైగా విద్యార్థి అథ్లెట్లను ఒకచోట చేర్చింది, క్రీడా నైపుణ్యం, జట్టుకృషి మరియు స్థితిస్థాపకతను జరుపుకుంది. అసాధారణ ప్రదర్శనను ప్రదర్శిస్తూ, టీమ్ ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ హైదరాబాద్ మొత్తం ఛాంపియన్షిప్ రన్నరప్గా నిలిచింది, 7 బంగారు, 15 రజత మరియు 19 కాంస్యాలతో 41 పతకాలను సాధించింది. అత్యుత్తమ విజయాల్లో, విహాన్ చౌదవరం తన అద్భుతమైన ప్రదర్శనకు ఉత్తమ అథ్లెట్ (అండర్-14 బాలురు)గా కిరీటాన్ని గెలుచుకున్నాడు, 100 మీ, 200 మీ, మరియు 80 మీ హర్డిల్స్లో మూడు బంగారు పతకాలు మరియు 4%ఇ%100 మీ రిలేలో రజత పతకాన్ని గెలుచుకున్నాడు.

**ఇతర అగ్ర పతక విజేతలు:** షిరియాల్ తన్నీరు - జావెలిన్ త్రోలో స్వర్ణం (యు-17 బాలురు), గోగినేని నిఖిల్ నందా - హామర్ త్రోలో స్వర్ణం (యు-19 బాలురు),్న శ్రీకా రెడ్డి మైలా - 3000 మీటర్ల రేస్ వాక్ (యు-19 బాలికలు)లో స్వర్ణం,్న అభినవ్ నందికొండ - 5000 మీటర్ల రేస్ వాక్ (యు-19 బాలురు)లో స్వర్ణం

విహాన్ చౌదవరం, సుహాస్ వర్మ, పార్థ్ ఎం షిరియాల్ తన్నీరు, తన్వి రెడ్డి లోకిరెడ్డి, గోగినేని నిఖిల్ నందా, అభినవ్ నందికొండ, శ్రీకా రెడ్డి మైలా మరియు ఇతరులతో సహా అనేక మంది సింధు అథ్లెట్లు ఎస్ జిఎఫ్ ఐ నేషనల్స్కు ఎంపికయ్యారు - ఇది సంస్థకు గర్వకారణం. ఈ సందర్భంగా ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ హైదరాబాద్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఫరీదా ఫరాజ్ మాట్లాడుతూ, "మా అథ్లెట్లు అద్భుతమైన పట్టుదల, క్రమశిక్షణ మరియు జట్టు స్ఫూర్తిని ప్రదర్శించారు. జాతీయ స్థాయిలో వారి విజయాలు సింధు యొక్క సమగ్ర విద్య మరియు క్రీడలలో రాణించడానికి నిబద్ధతకు ప్రతిబింబం."ఆతిథ్య సంస్థగా, ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ హైదరాబాద్ దాని అసాధారణమైన నిర్వహణ మరియు హృదయపూర్వక ఆతిథ్యానికి ప్రశంసలు అందుకుంది. టీమ్ ఇండస్ సృష్టించిన సజావుగా సమన్వయం, ఉత్సాహభరితమైన వాలంటీర్లు మరియు ఉత్సాహభరితమైన వాతావరణం జాతీయ సమావేశాన్ని పాల్గొన్న వారందరికీ చిరస్మరణీయ అనుభవంగా మార్చాయి. సందర్శించిన పాఠశాలలు మరియు అధికారులు వృత్తి నైపుణ్యం మరియు అభిరుచితో పెద్ద ఎత్తున క్రీడా కార్యక్రమాలను నిర్వహించడంలో కొత్త బెంచ్మార్క్ను నెలకొల్పినందుకు సింధును ప్రశంసించారు. ఈ సమావేశం అథ్లెటిక్ నైపుణ్యాన్ని జరుపుకోవడమే కాకుండా, పట్టుదల, క్రీడా స్ఫూర్తి మరియు సహకారం అనే సింధు తత్వాన్ని కూడా ప్రతిబింబించింది - యువ అథ్లెట్లు ఉన్నత లక్ష్యాలను సాధించడానికి, పెద్ద కలలు కనడానికి మరియు వ్యక్తిత్వంతో ముందుకు సాగడానికి ప్రేరణనిచ్చింది.

# ఓమాక్స్ బ్రాండ్ అంబాసిడర్ గా హర్మన్ ప్రీత్ కౌర్




హైదరాబాద్ సమాజ అభివృద్ధి, ఆర్థిక అవకాశాలు మరియు దేశ నిర్మాణంలో క్రీడలు మరియు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కీలక పాత్రపై తన నమ్మకాన్ని ప్రతిబింబిస్తూ, ఓమాక్స్ భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్ప్రీత్ కౌర్ను తన బ్రాండ్ అంబాసిడర్గా నియమించింది. ఇది కేవలం సాంప్రదాయ సెలబ్రిటీల ఒప్పందం కాదు, నాయకత్వం, పట్టుదల మరియు ప్రతిభ సరైన వేదికతో సంతృప్తికరమైన కెరీర్ను సాధించగలదనే నమ్మకాన్ని ప్రదర్శిస్తుంది.

హర్మన్ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, "నేను పంజాబ్ నుండి వచ్చాను, కాబట్టి ఇక్కడి ప్రజలతో మరియు ప్రదేశాలతో నాకు ఎల్లప్పుడూ లోతైన సంబంధం ఉంది. పంజాబ్లో ఒమాక్స్ ద్వారా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల అభివృద్ధి నాకు ప్రజలకు, ముఖ్యంగా యువతరానికి ఆశను కలిగిస్తుంది. పంజాబ్కు మించి, ఢిల్లీలోని ఒమాక్స్ ఎస్టేట్ వంటి ప్రాజెక్టులు మెరుగైన మౌలిక సదుపాయాలు క్రీడలను ఎలా ప్రోత్సహిస్తాయో మరియు ప్రతిభ వృద్ధి చెందడానికి వేదికలను ఎలా అందిస్తుందో ప్రదర్శిస్తాయి. ఒమాక్స్ బ్రాండ్ అంబాసిడర్గా ఉన్నందుకు నేను గర్వపడుతున్నాను. నేను ఈ కంపెనీకి మద్దతు ఇస్తున్నాను. యువతకు సాధికారత కల్పించడం, సంఘాలను బలోపేతం చేయడం మరియు యువత కలలు కనే మరియు వారి కలలను సాధించగలిగేలా మౌలిక సదుపాయాలను నిర్మించడంలో నేను నమ్ముతాను."ఓమాక్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మోహిత్ గోయల్ మాట్లాడుతూ, "హర్మన్ప్రీత్ సింగ్ను మేము ఒమాక్స్ కుటుంబానికి స్వాగతిస్తున్నాము. అతని నాయకత్వం, అంకితభావం మరియు స్ఫూర్తిదాయక సామర్థ్యాలు ఒమాక్స్ వృద్ధికి నిబద్ధతతో సరిపోతాయి. ఈ భాగస్వామ్యం క్రీడలను ప్రోత్సహించే వేదికలను నిర్మించడం, క్రీడలలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం మరియు స్థానిక సమాజాలను శక్తివంతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. 140 సంవత్సరాలకు పైగా తర్వాత దేశ రాజధానిలో కొత్త అంతర్జాతీయ-ప్రామాణిక క్రికెట్ స్టేడియంను అందించడం మా దార్శనికతకు అపూర్వమైన ఫలితం, ఇది నగరానికి మరియు భారతీయ క్రీడలకు ఒక ప్రధాన మైలురాయి."

# ఎస్యు టిపిజిఎల్ 2025

## రౌండ్ 4లో చరిత్రాత్మక హోల్-ఇన్-వన్



హైదరాబాద్, నవంబర్ 6, 2025:హైదరాబాద్లో జరిగిన ఎస్యు టిపిజిఎల్ 2025 రౌండ్ 4 ఉత్కంఠభరితంగా సాగింది. ఈ రౌండ్లో కె. సురేంద్రనాథ్ (సురెన్) రెడ్డి 16వ హోల్లో 163 యార్డ్స్ దూరం నుండి 6-ఐరన్తో అద్భుతమైన హోల్-ఇన్-వన్ నమోదు చేసి లీగ్ చరిత్రలో కొత్త రికార్డు సృష్టించారు.

**విజేతలు:** గ్రూప్ ఏ: లండన్ రాయల్స్ - 154 పాయింట్లు
గ్రూప్ %దీ%: శ్రీనిధిన్ థండర్ బోల్ట్ - 170 పాయింట్లు

**ఫోర్సమ్స్ రికార్డులు**

సంకీర్త్ % దీని శ్ కుమార్: 46 పాయింట్లు (కొత్త టిపిజిఎల్ రికార్డు)
మాధవ్ కోట %ఆ% కరణ్బీర్ సింగ్: 44
అక్షత్ గోయెల్ %ఆ% ఎ. చెన్నకేశ్: 43
ఈ రౌండ్ ఎస్యు టిపిజిఎల్ లో ప్రతిభ, పట్టుదల, మరియు జట్టు పునాది విలువలను స్పష్టంగా ప్రతిబింబించింది.

సూర్య
విజయవాడ
శనివారం
8 నవంబర్ 2025

suryachitramagazine@gmail.com
సూర్య సినిమా

# గ్లోబల్ ట్రాటర్ కుంభ ఫస్ట్ లుక్

బాహుబలి ఫ్రాంఛైజీ, ట్రిపుల్ ఆర్‌తో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు హీరోగా తెరకెక్కుతున్న సినిమా గ్లోబల్ ట్రాటర్ ఈవెంట్ అత్యంత ఘనంగా జరగనుంది. ప్రియాంక చోప్రా ఈ సినిమాలో నాయికగా నటిస్తున్నారు. భారతదేశం గర్వించదగ్గ సినిమాగా ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు రాజమౌళి. ఈ సినిమా నుంచి అప్‌డేట్లు ఎప్పుడెప్పుడు వస్తాయా? అని ఎదురు చూసిన ప్రేక్షకులకు శుభవార్త అందింది. పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ని విడుదల చేశారు విజనరీ డైరక్టర్ ఎస్.ఎస్.రాజమౌళి. అప్ కమింగ్ మెగా ప్రాజెక్టులో పృథ్వీరాజ్ ఫస్ట్ లుక్ ఇంటెన్స్, పవర్‌ఫుల్ సినిమాటిక్ థీమ్‌తో అద్భుతంగా ఆకట్టుకుంటోంది. మలయాళం ఇండస్ట్రీ సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమార్‌ని కుంభగా పరిచయం చేశారు రాజమౌళి. వరల్డ్ ఆఫ్ గ్లోబ్ ట్రాటర్ నుంచి ఫస్ట్ ఎసెట్ కింద ఈ ఫస్ట్ లుక్‌ని రివీల్ చేశారు. ఏమాత్రం దయాదాక్షిణ్యం లేని, కరడుగట్టిన, కమాండింగ్ ప్రతినాయకుడి పాత్రలో కుంభగా కనిపిస్తున్నారు పృథ్వీరాజ్ సుకుమారన్. హైటెక్



వీల్ చెయిర్‌లో న్యూ ఏజ్ విలన్‌గా ఫస్ట్ లుక్‌లోనే మెప్పించేశారు పృథ్వీరాజ్ సుకుమారన్. రాజమౌళి, మహేష్ బాబు మోస్ట్ యాంబిషియస్ వరల్డ్ బిల్డింగ్ వెంచర్ గ్లోబ్ ట్రాటర్. ఎన్నో ఏళ్లుగా ప్రేక్షకులు అత్యంత ఆసక్తితో ఎదురుచూసిన వెంచర్ ఇది. తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ని, ఫ్యాన్ బేస్‌ని, మాస్ క్రేజ్‌ని సొంతం చేసుకున్న మహేష్‌ని, గ్లోబల్ లెవల్లో పేరు తెచ్చుకున్న రాజమౌళి డైరక్ట్ చేస్తున్నారనే మాట విన్నప్పటి నుంచీ ఉత్సాహం ఉప్పొంగుతూనే ఉంది ఆడియన్స్ లో. వీరిద్దరూ కలిసి చేస్తున్న ఈ జర్నీ ప్రమోషనల్ చాప్టర్ ఈ ఫస్ట్ లుక్ రివీల్ తో మొదలైంది. ఫస్ట్ లుక్ పోస్టర్ చూసిన ప్రతి ఒక్కరూ ఎస్.ఎస్.రాజమౌళి టచ్ ఉందని ఘంటాపథంగా చెబుతున్నారు. హైప్‌ని నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లడం ఎలాగో ఆయనకు తెలిసినంతగా మరెవ్వరికీ తెలియదని మరోసారి మాట్లాడుకుంటున్నారు. ట్రిపుల్ ఆర్ ఆస్కార్ వేదిక మీద చేసిన సందడి తర్వాత, రాజమౌళి ప్రాజెక్టుల మీద విశ్వవ్యాప్తంగా క్రేజ్ మరో రేంజ్‌లో ఉంది. ఆ స్థాయికి, ఆ ఎదురు చూపులకు తగ్గట్టుగానే ఇప్పుడు ది గ్లోబ్ ట్రాటర్ లాంచ్ ఈవెంట్‌ని ప్లాన్ చేశారు రాజమౌళి. ఇండియన్ సినిమాలోనే ఇంత పెద్ద ఈవెంట్ మునుపెన్నడూ జరగలేదన్నట్టుగా ప్లాన్ చేశారు. ఈ నెల 15న రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ ఈవెంట్ జరగనుంది. ఇప్పటికే ఈ విషయం సినిమా ప్రియుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. ఆ రోజు ఎన్ని విషయాలను రివీల్ చేస్తారో వినడానికి రెడీ అంటున్నారు మూవీ లవర్స్. రాజమౌళి ఫస్ట్ లుక్ పోస్టర్‌ని రివీల్ చేస్తామని ఎక్స్ లో అనౌన్స్ చేసినప్పటి నుంచే ఊహాగానాలు మొదలయ్యాయి. వాటన్నిటినీ మించేలా రివీల్ అయింది పోస్టర్. ఫస్ట్ లుక్‌లో పృథ్వీరాజ్ రగ్డ్ అవతార్‌లో, కమాండింగ్‌గా కనిపిస్తున్నారు. గ్లోబల్ స్కేల్ అడ్వెంచర్‌కి రాజమౌళి సినిమా ప్రతినాయకుడు ఎలా ఉండాలో.. అచ్చం అలాగే వైబ్ క్రియేట్ చేశారు పృథ్వీరాజ్ సకుమారన్.

# రామ్ చరణ్ రాకింగ్ డ్యాన్స్ మూవ్స్ తో 'పెద్ది'



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మోస్ట్ ఎవైటెడ్ మోస్ట్ ఎవైటెడ్ మోస్ట్ రస్టిక్ యాక్షన్ డ్రామా 'పెద్ది' ఫస్ట్ సింగిల్ అయిన చికిరి చికిరి ప్రోమోకు అద్భుతమైన స్పందన వచ్చింది, లిరికల్ వీడియోపై భారీ అంచనాలని పెంచింది. భావోద్వేగాలను అద్భుతంగా చూపించే దర్శకుడు బుచ్చి బాబు సాన, ఈసారి ఆస్కార్ అవార్డు విజేత ఏఆర్ రహ్మాన్‌తో పని చేయడం తన కల నెరవేరినట్టుగా చెప్పారు. రహ్మాన్‌పై ఆయనకున్న అభిమానాన్ని ఈ ప్రమోలోనే చూపించారు. పాట సిట్యుయేషన్ రహ్మాన్ పై ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. ఆయన ఈ పాటని సిట్యుయేషన్ తగ్గట్టుగా అద్భుతంగా మలిచారు. వృద్ధి సినిమాస్ బ్యానర్ పై వెంకట సతీష్ కిలారు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. ఈ రోజు మేకర్స్ ఫస్ట్ సింగిల్ ని రిలీజ్ చేసి ఎక్సయిట్మెంట్ ని మరింత పెంచారు. పర్వత ప్రాంతంలో నివసించే పెద్ది.. ఓ రోజు గ్రామంలో తన చికిరిని చూసిన క్షణం నుంచే ఆమె అందం, అమాయకత్వం అతనిని మంత్ర ముగ్ధుడ్ని చేస్తాయి. ఆమెను చూసి కలిగిన ఆ ఆనందాన్ని ప్రతి క్షణం వేడుక చేసుకుంటాడు. ఈ బ్యూటీఫుల్ ఫీలింగ్స్ ని లిరిసిస్ట్ బాలాజీ తన సాహిత్యంలో ఎంతో అద్భుతంగా మలిచారు. ఏఆర్ రహ్మాన్ సంగీతం అద్భుతంగా వుంది. ఫోక్ ఎనర్జీ, మోడర్న్ బీట్‌లతో కంపోజ్ చేసిన చికిరి అదిరిపోయింది. గాయకుడు మోహిత్ చౌహాన్ తన ఎనర్జిటిక్ వోకల్స్ తో పాటకు జీవం పోశారు. జాని మాస్టర్ కొరియోగ్రఫీతో పాట విజువల్స్ మరింత బ్యూటీఫుల్ గా మారాయి. రామ్ చరణ్ రాకింగ్ డ్యాన్స్ మూవ్స్ తో అదరగొట్టారు. ఆయన ఎక్స్‌ప్రెషన్స్, రిథమ్, హ్యాపీనెస్ ప్రతి ఫ్రేమ్‌లో అద్భుతంగా వున్నాయి. ఆయన హుక్ స్టెప్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సాంగ్ ప్రేమను సెలబ్రేట్ చేస్తున్న అనుభూతి ఇస్తోంది. జాన్వీ కపూర్ ఇంట్రో షాట్ ఈ సాంగ్‌లో హైలైట్‌గా నిలిచింది. ఆమె దీపాన్ని ఎత్తి తన లుక్‌ని రివీల్ చేసే సీన్ మ్యాజిక్ లా ఉంది. ఆమె గ్రేస్, చార్మ్ అద్భుతంగా వుంది. పాట ట్యూన్, లిరిక్స్, విజువల్స్, ఎనర్జీ అన్నీ కలిపి"చికిరి చికిరి"ను నెక్స్ట్ పాన్-ఇండియా వైరల్ సాంగ్‌గా నిలబెట్టాయి. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, డాన్స్ ఛాలెంజ్‌లకు ఇది పర్ఫెక్ట్ సాంగ్. చికిరి 'పెద్ది' మ్యూజికల్ జర్నీకి బ్లాక్‌బస్టర్ స్టార్ట్ ఇచ్చింది. ఈ చిత్రంలో శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



## అరుదైన ఘనత సాధించిన 'భ్రమయుగం'

ఇటీవల ప్రకటించిన 55వ కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డులలో నాలుగు విభాగాల్లో సత్తా చాటిన 'భ్రమయుగం' చిత్రం, మరో అరుదైన ఘనతను సాధించింది. లాస్ ఏంజెల్స్‌లోని 'అకాడమీ మ్యూజియం ఆఫ్ మోషన్ పిక్చర్స్'లో 'భ్రమయుగం' ప్రత్యేక ప్రదర్శనకు సిద్ధమైంది. నైట్ షిఫ్ట్ స్టూడియోస్ మరియు వైనాట్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి రాహుల్ సదాశివన్ రచన, దర్శకత్వం వహించారు. ఈ ప్రదర్శన ఫిబ్రవరి 12, 20 26న అకాడమీ మ్యూజియం యొక్క "వేర్ ది ఫారెస్ట్ మీట్స్ ది సీ: ఫోక్లోర్ ఫ్రమ్ ఎరౌండ్ ది వరల్డ్"(Where the Forest Meets the Sea: Folklore from Around the World) చిత్రోత్సవ శ్రేణిలో భాగంగా జరుగనుంది. ఈ కార్యక్రమం జనవరి 10వ తేదీ నుంచి ఫిబ్రవరి 12వ తేదీ వరకు కొనసాగుతుంది. రాహుల్ సదాశివన్ రచన మరియు దర్శకత్వం వహించిన 'భ్రమయుగం' చిత్రం, కేరళ జానపద కథల చీకటి యుగాల నేపథ్యంలో భయం, శక్తి, మానవ బలహీనతలను ఆవిష్కరించిన గాఢమైన అన్వేషణ. ఈ చిత్రం బ్లాక్ & వైట్ ఫార్మాట్‌లో తెరకెక్కించబడింది. కట్టిపడేసే కథాకథనాలు, అద్భుతమైన సాంకేతికతతో ఈ చిత్రం విశేష ప్రశంసలు అందుకుంది. 'భ్రమయుగం' చిత్రంలో కొడుమోన్ పోట్టి అనే పాత్రలో లెజెండరీ నటుడు మమ్ముట్టి అద్భుతమైన నటన కనబరిచారు.

# రానాతో కలసి 'కాంత' చేయడం చాలా ఆనందంగా వుంది.- హీరో దుల్కర్ సల్మాన్

దుల్కర్ సల్మాన్ మోస్ట్ ఎవైటెడ్ పీరియాడికల్ డ్రామా 'కాంత' నవంబర్ 14న విడుదల కానుంది. టీజర్, పాటలు అద్భుతమైన రెస్పాన్స్ తో మంచి బజ్ క్రియేట్ చేశాయి. ట్రైలర్ రిలీజ్‌తో ఇప్పుడు ఎక్సయిట్మెంట్ మరింత పెరిగింది. రెబెల్ స్టార్ ప్రభాస్ లాంచ్ చేసిన ట్రైలర్ ఇంటెన్స్ ఎమోషనల్ సినిమాటిక్ ఎక్స్పీరియన్స్‌తో అదిరిపోయింది. ఒక రైజింగ్ స్టార్, అతనికి దారి చూపిన గురువు మధ్య ఉన్న ఎమిషన్‌ని ట్రైలర్ ఆసక్తికరంగా ప్రజెంట్ చేసింది. ఈ ఇద్దరి డ్రీం ప్రాజెక్ట్ 'శాంత' దగ్గరకి వచ్చేసరికి ఇగో వార్‌గా మారుతుంది. స్నేహం, ఆశయాల మధ్య నడిచే ఈ సంఘర్షణ 'కాంత' కథపై మరింత ఆసక్తిని పెంచింది. దర్శకుడు సెల్వమణి సెల్వరాజ్ ఈ కథను ఎమోషన్స్ హార్ట్ టచ్చింగ్ డ్రామాటిక్ సన్నివేశాలతో అద్భుతంగా ప్రజెంట్ చేశారు. ప్రతి ఫ్రేమ్‌లోనూ క్రియేటివ్



విజన్ కనిపించింది. దుల్కర్ సల్మాన్ తన అద్భుతమైన నటనతో వెర్సటిలిటీని నిరూపించాడు. గుర్తింపు కోసం ఆత్రుతగా ఉన్న కొత్త నటుడి నుంచి, స్టార్ డమ్ కు చేరిన తర్వాత ఈగోని ప్రదర్శించే స్టార్‌గా అతని ట్రాన్స్ఫర్మేషన్ అదిరిపోయింది. సముద్రఖని సహజమైన నటనతో గురువు పాత్రలో ఆకట్టుకున్నారు. భాగ్యశ్రీ బోర్స్ కథకు ప్రాణం పోసే పాత్రలో కనిపించారు. రానా దగ్గుబాటి పోలీస్ ఆఫీసర్‌గా ఎంట్రీ ఇవ్వడం కథలో కొత్త టెన్షన్, బలాన్ని తెచ్చింది. హీరో దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ.. ట్రైలర్ మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాని కచ్చితంగా థియేటర్స్ లో చూడండి. ఎందుకంటే ఇది గ్రేట్ ఎక్స్పీరియన్స్. తెలుగు ఆడియన్స్ ఇచ్చే ఎనర్జీ నెక్స్ట్ లెవెల్ లో ఉంటుంది. ఇది మాకు చాలా స్పెషల్ సినిమా. నా బెస్ట్ ఫ్రెండ్ రానా తో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. నేను వాళ్ళింట్లో అబ్బాయిలానే ఉంటాను. మేమిద్దరం కలసి సినిమా చేయడం చాలా ఆనం దంగా వుంది. సెల్వ అద్భుతమైన కథతో వచ్చాడు. సముద్రఖని గారితో కలిసి వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్పీరియన్స్. ఇందులో ఆయన మెమొరబుల్ పెర్ఫార్మన్స్ చూస్తారు. కుమారి పాత్రలో భాగ్యశ్రీ గారు చాలా డిఫరెంట్ పెర్ఫార్మన్స్ ఇచ్చారు. ఇందులో అద్భుతమైన మ్యూజిక్ వుంది. ఇది మంచి డ్రామా, థ్రిల్లర్. డెఫినెట్‌గా థియేటర్స్‌లో చూడండి. గ్రేట్ ఎక్స్పీరియన్స్ ఉంటుంది.

# వరల్డ్ వైడ్‌గా అర్జున్-ఐశ్వర్య రాజేష్ "ముఫ్తీ పోలీస్"



యాక్షన్ కింగ్ అర్జున్, ఐశ్వ ర్య రాజేష్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న 'ముఫ్తీ పోలీస్' చిత్రాన్ని నిర్మాత జి. అరుల్ కుమార్ సమర్ప ణలో జి.ఎస్. ఆర్ట్స్ నిర్మి స్తోంది. నూతన దర్శ కుడు దినేష్ లెట్చుమనన్ దర్శకత్వం వహించారు. తాజాగా మేకర్స్ రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. నవంబర్ 21న సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. అర్జున్ ఇం టెన్స్ లుక్‌లో కనిపించిన రిలీజ్ డేట్ పోస్టర్ అదిరి పోయింది. ఇప్పటికే విడు దలైన ఈ సినిమా టీజర్ థ్రిల్లింగ్ సన్నివేశాలతో అం చనాలను పెంచింది. ఈ చిత్రంలో బిగ్ బాస్ ఫేమ్ అభిరామి, రామ్‌కు మార్, జి.కె. రెడ్డి, పి.ఎల్. తేన ప్పన్, లోగు, వేల రామ మూర్తి, తంగదురై, ప్రాంక్ స్టర్ రాహుల్, ఓ.ఎ.కె. సుందర్ తదితరులు నటిం చారు. శరవణన్ అభి మన్యు సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, ఆశివా గన్ సంగీతం అందిస్తు న్నారు. లారెన్స్ కిషోర్ ఎడిటర్. అరుణ్ శంకర్ ఆర్ట్ డైరె క్టర్. ఈ సినిమా తమిళం, తెలుగు, మల యాళం, కన్నడ భాష లలో ఒకేసారి విడుదల కానుంది.

# "రమణి కళ్యాణం" టైటిల్ లాంచ్



దీప్శిక, సూర్య వశిష్ట ప్రధాన పాత్రల్లో విజయ్ ఆదిరెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం "రమణి కళ్యాణం. చిత్రబృం దం అధికారికంగా టైటిల్ లుక్‌ను లాంచ్ చేశారు. కిరణ్ అబ్బవరం, వశిష్ట, విజయ్ ఆంటోని, జి.వి. ప్రకాశ్ కుమార్, సామ్ సి.ఎస్, రంజిత్ జేయకొడి వంటి ప్రముఖులు టైటిల్‌ని లాంచ్ చేశారు. చిత్ర బృందా నికి శు భాకాంక్షలు తెలియజేశారు. జీవితంలోని సవాళ్ల మధ్య ప్రేమ, విలువలు, హృద యాన్ని తాకే ఎమో షన్స్‌తో అందమైన ప్రయా ణంగా ఈ సినిమా ఉండబోతోంది. వినో దం, భావోద్వేగం, విలు వలతో కూడిన కథను నిజాయితీగా చెప్ప బోతోతు న్నారు. ఈ చిత్రానికి సూరజ్ ఎస్ కురుప్ మ్యూజిక్ అందిస్తున్నారు. అరవింద్ తిరుకో వెల డీవోపీ, రవితేజ గిరిజాల ఎడిటర్. యువరాజ్ తేజ కాంద్ర కోట, రామ్ జగదీష్, విజయ్ ఆదిరెడ్డి స్క్రీన్ ప్లేని అందిస్తున్నారు. కోర్ట్ సినిమా తో బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకున్న డైరెక్టర్ రామ్ జగదీష్ ఈ చిత్రానికి డైలాగ్స్, స్క్రీన్ ప్లే అందించ డం విశేషం. "రమణి కళ్యా ణం" తన అందమైన ప్రయా ణాన్ని ఈరోజు ప్రారంభిం చింది. త్వరలోనే ఫస్ట్ లుక్ పోస్టర్లు, టీజర్, ట్రైలర్ లాంటి ఆసక్తికర అప్‌డేట్స్ రానున్నాయి.

## కమల్ హాసన్, అన్బరివ్, రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ KHAA అనౌన్స్‌మెంట్

యూనివర్సల్ హీరో కమల్ హాసన్ మరో ఎక్సయిటింగ్ వెంచర్‌ను అనౌన్స్ చేశారు. ఈ ప్రాజెక్ట్‌తో పాపులర్ స్టంట్ కొరియోగ్రాఫర్లు అన్బరివ్ (అన్బు మణి, అరివు మణి) దర్శకులుగా అరంగేట్రం చేస్తున్నారు. రాజ్ కమ



ల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ (RKFI)పై కమల్ హాసన్, ఆర్. మహేంద్రన్ నిర్మించిన ఈ ప్రాజెక్ట్ #KHAA, కమల్ హాసన్ పుట్టినరోజు సందర్భంగా అఫీషియల్‌గా "హంట్ మోడ్ ఆన్" అనే పవర్ ఫుల్ ట్యాగ్‌లైన్‌తో అనౌన్స్ చేశారు. ఈ సినిమా కమల్ హాసన్ ఐకానిక్ స్థాయికి సరిపోయే భారీ యాక్షన్ స్పెక్టకిల్‌గా రూపుదిద్దుకోబోతోంది. కమల్‌తో కలసి విక్రమ్ సినిమాలో తమ అద్భుతమైన స్టంట్ కొరియోగ్రఫీతో ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేసిన అన్‌బరీవ్.. ఇప్పుడు దర్శకులుగా కొత్త ప్రయాణం మొదలుపెడుతున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. అందించనున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.